# నేటి సాక్షి

తెలుగు దిన పత్రిక | TGTEL/25/A1737 | వాస్తవాలే వార్తలుగా..

17.01.2026
శనివారం Saturday

సంపుటి (volume): 1
సంచిక (Issue): 192

పేజీలు : 8
Pages : 8

వెల రూ.2.00

Published from : Hyderabad
Circulated to : Telangana



## రిపోర్టర్లు కావలెను



జర్నలిజంలో ఆసక్తి ఉన్నవారికి
నేటి సాక్షి ఆహ్వానం పలుకుతుంది.

తెలుగు రాష్ట్రాలలో జిల్లా, నియోజకవర్గ, మండల స్థాయిల్లో రిపోర్టర్లుగా పని చేయుటకు ఆసక్తి, అనుభవం ఉన్నవారు ఈ క్రింది నంబర్లకు కాల్ చేసి సంప్రదించగలరు.

9119949944
7897222788 - 7897222789




# రాష్ట్ర అభివృద్ధి కోసమే నా ఆరాటం

## ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాకు యూనివర్సిటీ మంజూరు



- బాసర ఐఐటీలో క్యాంపస్ ఏర్పాటు చేస్తాం
- నిర్మల్ జిల్లాకు అడ్వాన్స్‌డ్ టెక్నాలజీ సెంటర్ మంజూరు
- ఆదిలాబాద్ విమానాశ్రాయానికి ప్రధానితో శంకుస్థాపన
- పనుల కోసమే ప్రధాని మోడీతో భేటీ అవుతూనే ఉంటా
- తుమ్మడిహట్టి వద్ద ప్రాజెక్ట్ కట్టి తీరుతాం
- కేసీఆర్ అప్పులతో తెలంగాణ కుప్పయ్యింది
- అభివృద్ధి కోసం ఆశీర్వదించండి..మున్సిపల్ ఎన్నికల్లోనూ ఆదరించండి
- నిర్మల్ సభలో సీఎం రేవంత్

**ఆదిలాబాద్/నిర్మల్, జనవరి 1:** పాలమూరు జిల్లాతో సమానాంగా ఆదిలాబాద్ జిల్లాకు నిధులు మంజూరు చేస్తామని సీఎం రేవంత్‌రెడ్డి హామీ ఇచ్చారు. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాల అనంతరం నిర్మల్‌లో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో సీఎం ప్రసంగించారు. నిర్మల్ ప్రజలు ఇచ్చిన భరోసా, మద్దతు వల్లే సీఎం అయ్యాను. ఆదిలాబాద్ జిల్లా పోరాటానికి, పౌరుషానికి గడ్డ అంటూ..

మిగతా 2 లో

### పదేళ్లలో అప్పులు తప్ప అభివృద్ధి లేదు

ఫామ్‌హౌస్‌లో ఉంటూ రాజకీయాలతో తెలంగాణకు నష్టం
అభివృద్ధికి అడ్డుపడుతున్నారు: సీఎం



# ఇదే లాస్ట్‌చాన్స్!

## లేకుంటే మేమే నిర్ణయం తీసుకుంటాం

### అసెంబ్లీ స్పీకర్‌కు సుప్రీం కోర్టు కీలక ఆదేశాలు

ఎమ్మెల్యేల ఫిరాయింపు అంశంపై తెలంగాణ శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్‌కు సుప్రీంకోర్టు కీలక ఆదేశాలు ఇచ్చింది. ఫిరాయింపు ఆరోపణలు ఎదుర్కొంటున్న ఎమ్మెల్యేలపై 2 వారాల్లో నిర్ణయం తీసుకోవాలని ఆదేశించింది.

2

## మళ్లీ తిరిగి ఇందూరుగా మార్చి తీరుతాం



నిజామాబాద్‌లో కాషాయ జెండా ఎగరేస్తాం
రాముడికి బీజేపీ సభ్యత్వం ఉందంటూ
ఎంపీ ధర్మపురి అరవింద్ వ్యాఖ్య

3

## మెట్రో రెండోదశకు కేంద్రం సుముఖం

ఎల్అండ్‌టీ నుంచి టేకోవర్ లావాదేవీలు పూర్తి చేయండి
రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాల నుంచి ఇద్దరేసి సభ్యులతో కమిటీ
సీఎం రేవంత్‌కు కేంద్రమంత్రి కిషన్ రెడ్డి లేఖ



హైదరాబాద్ మెట్రో రెండో దశ కోసం కేంద్ర పట్టణాభివృద్ధి శాఖ మంత్రి మనోహర్‌లాల్ ఖట్టర్‌ని కలిసి చర్చించానని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి వివరించారు. ముందుగా మెట్రో మొదటి దశను ఎల్అండ్‌టీ నుంచి రాష్ట్ర ప్రభుత్వం టేకోవర్ చేసుకోవాలని, అందుకు అన్ని ఒప్పందాలు, నిర్ణయాలు, లావాదేవీలు పూర్తి చేయాలని సూచించారు.

.. వివరాలు 3లో




## హాట్‌ఎయిర్ బెలూన్ ఫెస్ట్

మంత్రి జూపల్లి గగన విహారం
తెలంగాణలో తొలిసారిగా నిర్వహణ

3



## నోట్ల కట్టల కేసులో జస్టిస్‌కు చుక్కెదురు

దర్యాప్తు చట్టబద్ధతపై సవాల్‌ను తిరస్కరించిన సుప్రీం

.. వివరాలు 2లో

## ధరణి, భూభారతి కుంభకోణంలో 15మంది అరెస్ట్

- నిందితుల నుంచి రూ.63.19లక్షల నగదు స్వాధీనం
- మరో 9 మంది పరారీలో ఉన్నట్టు పోలీసుల వెల్లడి

2



## రైతుల పంటలకు గిట్టుబాటు ధర

వానకాలం సీజన్‌లో కందుల కొనుగోళ్లు
లాభదాయక ధర కల్పించడమే తమ లక్ష్యం
వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు

3



## తల్లి అంత్యక్రియల్లో పాల్గొననున్న ఇన్నయ్య

తాత్కాలిక బెయిల్ మంజూరు చేసిన కోర్టు

## లక్ష్యం మేరకు ఉద్యోగాల కల్పన

- ఇప్పటికే 70వేల ప్రభుత్వ ఉద్యోగాల భర్తీ
- గ్రూప్- 3కి ఎంపికైన 1,370 మందికి నియామక పత్రాలు

.. వివరాలు 3లో



# ‘స్టార్టప్ ఇండియా’ విప్లవం

రాబోయే పదేళ్లలో అగ్రగామిగా భారత్
కంఫర్ట్ జోన్‌లో జీవించే ఆలోచన యువతకు లేదు
‘నేషనల్ స్టార్టప్ డే’ కార్యక్రమంలో ప్రధాని మోదీ

రాబోయే పదేళ్లలో స్టార్టప్స్, టెక్ విభా గాల్లో ప్రపంచ అగ్రగామిగా భారత్‌ను నిలపడమే లక్ష్యమని ప్రధాని మోదీ వెల్లడించారు. ఈ లక్ష్యం దిశగా భారతీయ స్టార్టప్‌లు వైవిధ్యంతో, సాహసోపేతంగా పురోగమిస్తాయనే పూర్తి విశ్వాసం తనకు ఉ ందన్నారు. ప్రస్తుత తరుణంలో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) టెక్నాలజీపై భవిష్యత్ వ్యూహాన్ని కలిగిన దేశాలకే ఎక్కువ ప్రయోజనాలు లభిస్తా యని ఆయన పేర్కొన్నారు.





## బీజేపీ అధ్యక్ష ఎన్నికకు రంగం సిద్ధం

19న నామినేషన్..
20 ఎన్నికల ప్రక్రియ

4

# వాకీటాకీల విక్రయం

- అమెజాన్, ఫ్లిప్‌కార్ట్, మీషో సహా పలు సంస్థలకు షాక్
- ఆన్‌లైన్ ప్లాట్‌ఫామ్‌లపై రూ.44లక్షల వరకు జరిమానా

చట్టవిరుద్ధంగా వాకీ టాకీలను విక్రయిస్తున్న పలు ఈ-కామర్స్ సంస్థలపై కేంద్ర వినియోగదారుల రక్షణ ప్రాధికార సంస్థ సుమోటోగా చర్యలు చేపట్టింది. అమెజాన్, ఫ్లిప్‌కార్ట్, మీషో సహా పలు ఆన్‌లైన్ ప్లాట్‌ఫామ్‌లపై మొత్తంగా రూ.44లక్షల వరకు జరిమానా విధించింది.



4



# కన్యాకుమారిలో రోడ్డు ప్రమాదం

## లక్షెట్టిపేటకు చెందిన దంపుతల దుర్మరణం

**మంచిర్యాల, జనవరి 16:** తమిళనాడులోని కన్యాకుమారి సమీపంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో తెలంగాణకు చెందిన దంపతులు మరణించారు. అయ్యప్ప మాల ధరించిన వారు.. శబరిమలకు వెళ్లొస్తుండగా ఈ దారుణం జరిగింది. వివరాల్లోకి వెళ్తే.. మంచిర్యాల జిల్లా లక్షెట్టిపేటకు చెందిన పాలకుర్తి సత్యనారాయణ (63), రమాదేవి (59) జనరల్ స్టోర్ నిర్వహిస్తున్నారు. ఇటీవల అయ్యప్ప మాల ధరించిన ఈ దంపతులు జనవరి 8వ తేదీన ఓ ప్రైవేటు సర్వీస్‌లో శబరిమల దర్శనానికి వెళ్లారు. జనవరి 15వ తేదీన మకర సంక్రాంతి రోజున అయ్యప్ప స్వామి దర్శనం చేసుకుని తిరిగి బయల్దేరారు. ఈ క్రమంలో కన్యాకుమారి సమీపంలో బైపాస్ రోడ్డులో బస్సును ఆపారు. అక్కడ సముద్ర స్నానం చేసుకుని దేవాలయాలు సందర్శించుకుని బస్సు దగ్గరకు వస్తుండగా వారికి ఓ వాహనం ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో దంపతులిద్దరూ అక్కడికక్కడే దుర్మరణం చెందారు. మృతదేహాలను కన్యాకుమారి ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. ఈ ఘటనపై కన్యాకుమారి పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు.

# ఎన్నిసార్లయినా విచారణకు పిలుస్తాం

## పైలట్ల నోటీసులపై ఏఏఐబీ అధికారుల స్పష్టీకరణ

**న్యూఢిల్లీ, జనవరి 16:** అహ్మదాబాద్ విమాన ప్రమాదం కేసులో పైలట్ మేనల్లుడికి 'విమాన ప్రమాదాల దర్యాప్తు బ్యూరో' సమన్లు జారీ చేయడాన్ని ఖండిస్తూ పైలట్ల సమాఖ్య ఏఏఐబీకి లీగల్ నోటీసులు ఇచ్చింది. ఈ వ్యవహారంపై ఏఏఐబీ అధికారులు స్పందించారు. విమాన ప్రమాదంపై దర్యాప్తు విషయంలో తాము చట్టప్రకారంగానే వ్యవహరించామన్నారు. ప్రమాదంపై క్షుణ్ణంగా దర్యాప్తు చేస్తున్న సమయంలో వాస్తవాలను తెలుసుకోవడానికి అన్ని విషయాలపైనా దృష్టిపెట్టాల్సి ఉంటుందన్నారు. అందుకు ఎవరినైనా విచారించే అధికారం తమకు ఉందన్నారు. దర్యాప్తునకు ఉపయోగపడతారని అనిపిస్తే ఎవరినైనా, ఎన్నిసార్లు అయినా పిలుస్తామని వెల్లడించారు. ఇవి వేధింపుల కిందకు రావని స్పష్టం చేశారు. గత ఏడాది జూన్ 12న జరిగిన అహ్మదాబాద్ ఎయిరిండియా విమాన ప్రమాదంలో మృతి చెందిన వారిలో కెప్టెన్ సుమిత్ సభర్వాల్, కో–పైలట్ క్లైవ్ కుందర్ కూడా ఉన్నారు. ఈ కేసు దర్యాప్తులో భాగంగా సుమిత్ మేనల్లుడు కెప్టెన్ వరుణ్ ఆనంద్‌కు ఏఏఐబీ ఇటీవల సమన్లు జారీ చేసింది. జనవరి 15న విచారణకు హాజరుకావాలని ఆదేశించింది. ఎయిరిండియాలో పైలట్‌గా పనిచేస్తున్న వరుణ్ ఆనంద్.. 'భారత పైలట్ల సమాఖ్య' లో సభ్యుడిగా ఉన్నారు. ఏఏఐబీ నోటీసులను పూర్తి అనవసరమైన చర్యగా ఎఫ్ఐపీ పేర్కొంది. ప్రమాదంతో ఎలాంటి సంబంధం లేని కెప్టెన్ వరుణ్ ఆనంద్‌ను పిలిపించడం అనవసరమని ఇది వేధింపులకు పాల్పడటం, మానసిక క్షోభకు గురిచేయడమే అవుతుందని పైలట్ల సమాఖ్య ఏఏఐబీకి పంపిన నోటీసులో పేర్కొంది.

# నోట్ల కట్టల కేసులో జస్టిస్ యశ్వంత్‌వర్మకు చుక్కెదురు

## దర్యాప్తు చట్టబద్ధతపై సవాల్‌ను తిరస్కరించిన సుప్రీం

**న్యూఢిల్లీ, జనవరి 16:** నోట్ల కట్టల కేసులో న్యాయమూర్తి జస్టిస్ యశ్వంత్‌వర్మకు మరోసారి ఎదురుదెబ్బ తగిలింది. తనను తొలగించాలని కోరుతూ వచ్చిన తీర్మానాన్ని లోక్‌సభ స్పీకర్ ఆమోదించడంతోపాటు తనపై దర్యాప్తు కోసం ఏర్పాటుచేసిన పార్లమెంటరీ ప్యానల్ చట్టబద్ధతను సవాల్ చేస్తూ వేసిన పిటిషన్‌ను సుప్రీంకోర్టు కొట్టివేసింది. ఈ కేసుకు సంబంధించిన తీర్పును జనవరి 8న రిజర్వ్ చేసిన జస్టిస్ దీపాంకర్ దత్తా, జస్టిస్ ఎస్‌సీ శర్మలతో కూడిన ధర్మాసనం నేడు వెలువరించింది. గతేడాది జస్టిస్ యశ్వంత్‌వర్మ ఢిల్లీ హైకోర్టులో సేవలందిస్తున్నప్పుడు తన అధికారిక నివాసంలో పెద్దఎత్తున నోట్లకట్టలు లభ్యమయ్యాయి. దానిపై అంతర్గత త్రిసభ్య సంఘం విచారణ జరిపింది. అది ఇచ్చిన నివేదిక నేపథ్యంలో పదవి నుంచి వైదొలగాల్సిందిగా సుప్రీంకోర్టు సూచించింది. ఆయన దానికి అంగీకరించకపోవడంతో పార్లమెంటులో అభిశంసనకు ప్రయత్నాలు జరిగాయి. ఈ క్రమంలో స్పీకర్ తీసుకున్న నిర్ణయాన్ని సవాలు చేస్తూ సుప్రీంకోర్టుకు వెళ్లిన జస్టిస్ వర్మకు అక్కడ మళ్లీ చుక్కెదురైంది.

# ధరణి, భూభారతి కుంభకోణంలో 15మంది అరెస్ట్

## నిందితుల నుంచి రూ.63.19లక్షల నగదు స్వాధీనం

## మరో 9 మంది పరారీలో ఉన్నట్టు పోలీసుల వెల్లడి

**వరంగల్, జనవరి 16:** తెలంగాణలో సంచలనం సృష్టించిన ధరణి, భూ భారతి కుంభకోణంలో 15 మందిని అరెస్టు చేసినట్టు వరంగల్ కమిషనర్ సన్ ప్రీత్‌సింగ్ తెలిపారు. మరో 9 మంది పరారీలో ఉన్నట్టు చెప్పారు. ప్రధాన నిందితులుగా బసవరాజు, జెల్లా పాండుగా గుర్తించాం. జనగామ, యాదాద్రి జిల్లాల్లో గతంలో అక్రమ రిజిస్ట్రేషన్లు జరిగాయి. యాదగిరిగుట్టలోని ఆన్‌లైన్ సర్వీస్ సెంటర్ల ద్వారా మోసాలు జరిగాయన్నారు. రూ.3.90 కోట్ల ప్రభుత్వ ఆదాయానికి గండి పడింది. వెబ్‌సైట్‌లో సాంకేతిక లోపాల ఆధారంగా లూటీ చేశారు. నిందితుల నుంచి రూ.63.19లక్షల నగదు స్వాధీనం చేసుకున్నాం. నిందితుల బ్యాంక్ ఖాతాల్లోని రూ.లక్ష సీజ్ చేశాం. రూ.కోటి విలువైన ఆస్తి పత్రాలు, కారు, ల్యాప్ టాప్‌లు, డెస్క్ టాప్‌లు, సెల్ ఫోన్లు స్వాధీనం చేసుకున్నాం. పరారీలో ఉన్న నిందితుల కోసం ప్రత్యేక బృందాలు గాలిస్తున్నాయి. ధరణి– భూ భారతి కేసులో మరిన్ని అరెస్టులు జరిగే అవకాశముందని సీపీ తెలిపారు. మొత్తం మూడు కోట్ల 72 లక్షల రూపాయల కుంభకోణం జరిగినట్టు పోలీసులు వెల్లడించారు. జనగామ, యాదాద్రి జిల్లాల్లో సంచలనం సృష్టించిన ధరణి, భూ భారతి కుంభకోణం కేసులో కీలక ఆధారాలు సేకరించారు పోలీసులు.

# రాష్ట్ర అభివృద్ధి కోసమే నా ఆరాటం

మొదటి పేజీ తరువాయి

జల్, జంగల్, జమీన్ అంటూ కుమురం భీం కొట్లాడారని అన్నారు. ఈ జిల్లాలో జరగాల్సినంత అభివృద్ధి జరగలేదు. బాసర ట్రిపుల్ ఐటీలోనే యూనివర్సిటీ ఏర్పాటు చేస్తాం. జిల్లాలోని ప్రజాప్రతినిధులంతా ఇందుకు సహకరించాలి. పారిశ్రామికంగానూ ఆదిలాబాద్‌ను అభివృద్ధి చేస్తాం. జిల్లాకు ఎయిర్ బస్ తీసుకొస్తాం. ఎయిర్‌పోర్టు కోసం 10వేల ఎకరాల భూమిని సేకరించాల్సి ఉందన్నారు. విమానాశ్రయం ప్రారంభోత్సవానికి ప్రధాని మోదీని ఆహ్వానిద్దాం. తుమ్మిడిహట్టి వద్ద ప్రాజెక్టు కట్టాల్సిందే.. ఆదిలాబాద్ జిల్లాకు నీరు ఇవ్వాల్సిందే. ప్రతి 3 నెలలకు ఒకసారి ప్రధాని వద్దకు వెళ్తున్నాం. ఆయనకు ఇవ్వాల్సిన గౌరవం ఇచ్చి.. అడగాల్సిన ప్రాజెక్టులు అడుగుతున్నాం. మోదీని పదే పదే కలుస్తున్నానని కొంత మంది విమర్శిస్తున్నారు. రాష్ట్రానికి నిధులు, ప్రాజెక్టులు ఎవరు ఇస్తారు.. ప్రధాని కాదా? ప్రధానిని కలవకపోతే నిధులు, ప్రాజెక్టులు ఎలా వస్తాయి. పదేళ్ల పాటు కేంద్ర ప్రభుత్వాన్ని గత ప్రభుత్వం అడగలేదు. అడగకపోతే రాష్ట్రానికి ఏం కావాలో కేంద్రానికి ఎలా తెలుస్తుంది. పైరవీలు చేయను.. పర్సనల్ ఎంజెడా లేదు.. రాష్ట్ర అభివృద్ధి కోసం, నిధుల కోసం.. ప్రధాని మోదీ, అమిత్ షా సహా ఎవరినైనా కలుస్తానని అన్నారు. ఎన్నికలు వచ్చినప్పుడే రాజకీయాలు.. ఆ తర్వాత అభివృద్ధే అందరి లక్ష్యం. పదేళ్లు అధికారంలో ఉన్న వారు ఈ ఆలోచన చేయకపోవడం వల్లే.. తెలంగాణకు తీరని నష్టం జరిగిందని పరోక్షంగా కెసిఆర్ తీరుపై మండిపడ్డారు.. రాష్ట్ర భాజపా నేతలు కూడా ప్రధాని మోదీని కలిసి రాష్ట్రానికి ప్రాజెక్టులు, నిధులు తేవాలి. నిర్మల్ జిల్లాకు అడ్వాన్స్‌డ్ టెక్నాలజీ సెంటర్ మంజూరు చేస్తున్నాం. నాగోబా జాతరకు రూ.22కోట్లు మంజూరు చేసి అభివృద్ధి చేస్తాం. సమ్మక్క–సారలమ్మ జాతరకు రూ.300 కోట్లు కేటాయించి పునర్నిర్మాణం చేశాం. ప్రపంచ పెట్టుబడులకు హైదరాబాద్ స్వర్గధామంగా మారిందన్నారు. పెట్టుబడుల కోసం మేం ప్రయత్నిస్తుంటే.. స్థిరాస్తి వ్యాపారం చేస్తున్నామని తప్పుడు ప్రచారం చేస్తున్నారు. పదేళ్లు అధికారాన్ని అనుభవించి రూ.8లక్షల కోట్లు అప్పు చేశారు.. రూ. వేల



కోట్లు దోపిడీ చేశారని కెసిఆర్‌పై సీఎం రేవంత్ రెడ్డి విమర్శలు గుప్పించారు. భూసేకరణ కు నిధులు మంజూరు చేసి ప్రాజెక్టులు పూర్తి చేసుకున్నామని తెలిపారు. ఉమ్మడి జిల్లాకు వర్సిటీ లేదని.. ఈ ప్రాంతానికి వర్సిటీ మంజూరు చేయాలని నిర్ణయం తీసుకున్నట్లు వెల్లడించారు. త్వరలో వర్సిటీ మంజూరు అవుతుందన్నారు. బాసర వర్సిటీ ఏర్పాటు చేసుకుంటున్నామని.. దానికి ఏర్పాట్లు చేయాలన్నారు. ఆదిలాబాద్ వర్సిటీ బాసరలో ఏర్పాటు చేస్తున్నామని.. ఉమ్మడి జిల్లా కు కావాల్సిన నిధులను బ్జడెట్ లో ప్రవేశ పెట్టుతామన్నారు.. తుమ్మడి హెట్టీ వద్ద ప్రాణహిత చేవెళ్ల పై నివేదిక తయారు చేస్తున్నామని.. తుమ్మడి హెట్టీ వద్ద ప్రాజెక్టు కట్టి తీరుతామని స్పష్టం చేశారు. ప్రతి నీటి చుక్కని ఓడి పట్టుతామన్నారు.. ఆదిలాబాద్‌కు ఎయిర్ పోర్ట్ తీసుకొచ్చే బాధ్యత తనదని హామీ ఇచ్చారు. మోడీ చేతుల మీదుగా ఆదిలాబాద్ ఎయిర్ పోర్టు శిలాఫలకం వేయిస్తామని స్పష్టం చేశారు. ఎన్నికలు వచ్చాక రాజకీయం.. ఎన్నికల తర్వాత అభివృద్ధికి కలిసి నడుద్దామన్నారు. ప్రతి మూడు నెలలకు సారి కేంద్రాన్ని కలుస్తాం.. మీరు సైతం నా దగ్గరకు రండి.. సాధ్యం అయినంత పనులు చేస్తామని ప్రతిపక్ష నేతలకు సీఎం తెలిపారు. మోడీ నాకు చుట్టం కాదు దేశానికి ప్రధాని కాబట్టి మన ప్రాంతం అభివృద్ధి కావాలి కాబట్టి మోడీని కలుస్తున్నానని చెప్పారు. ప్రాంత అభివృద్ధి కోసం ఎవ్వైర్నినా కలుస్తా. పైరవీలు లేవు, పర్సనల్ పనులు నాకు లేవని సీఎం స్పష్టం చేశారు. కేంద్రం వరంగల్ ఎయిర్ పోర్టు వచ్చింది. ఆదిలాబాద్ ఎయిర్ పోర్ట్ ఇస్తాం అని చెప్పినట్లు సీఎం రేవంత్‌రెడ్డి తెలిపారు. 'ఇవ్వన్నీ అడిగనిదే ఇవ్వరు. గత పాలకులు అడగకపోవడంతో ఈ పరిస్థితి వచ్చింది. వాళ్ల తప్పులకు ఇప్పుడు అప్పులు మిగిలాయి. ఆ ప్రభుత్వంలో ఇచ్చిన బియ్యం ఎవ్వరైనా తిన్నారా..? కాని మేము ఇచ్చే సన్న బియ్యం తింటున్నారు. నాడు పావలా వడ్డీ లేదు సున్నా వడ్డీ లేదు.. గుండు సున్నా మిగిల్చారు. వెయ్యికోట్ల భూమి మహిళలకు కేటాయించాం..రాష్ట్ర ప్రభుత్వ ఆర్థిక స్థితి వల్ల క్రమక్రమంగా అభివృద్ధి చేసుకుందాం.. రాష్ట్ర ప్రజలు అండగా నిలవండి, దేశంలోనే నంబర్ వన్ రాష్ట్రాన్ని తీర్చిదిద్దుతా.. త్వరలో మున్సిపల్ ఎన్నికలు రాబోతున్నాయి? ప్రజా ప్రభుత్వంతో కలిసి పని చేసే వారిని గెలిపించండి.. కేవలం ఎన్నికల అప్పుడే రాజకీయాలు, అభివృద్ధికి అందరం ఒకటే..' అని సీఎం రేవంత్‌రెడ్డి స్పష్టం చేశారు.

# పదేళ్ల పాలనలో అప్పులు తప్ప అభివృద్ధి లేదు

**నిర్మల్, జనవరి 16:** ఆదిలాబాద్ జిల్లా అంటే తనకు ప్రత్యేకమైన అభిమానం ఉందని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి వ్యాఖ్యానించారు. అత్యంత వెనుకబడిన ఈ జిల్లాకు ఆశించిన న్యాయం జరగలేదని పేర్కొన్నారు. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో శక్రవారం పర్యటించిన సిఎం రూ.386.46 కోట్లతో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. హాతిఘాట్‌లో చనాకా – కొరాట బ్యారేజ్ పంప్‌హౌస్ ప్రారంభించారు. సదర్మట్ బ్యారేజ్‌ను జాతికి అంకితం చేశారు. యాసంగి పంటకు నీరు విడుదల చేశారు. పొన్కల్ దగ్గర గోదావరి నదిపై సదర్మట్ బ్యారేజ్ నిర్మాణాన్ని ప్రారంభించారు. రూ.676 కోట్లతో ప్రభుత్వం సదర్మట్ బ్యారేజ్ నిర్మాణం చేపట్టిందని సీఎం ప్రసంగించారు. ఈ బ్యారేజ్ ద్వారా 18 వేల ఎకరాలకు సాగునీరును ప్రభుత్వం అందించనుందన్నారు. కేసీఆర్ హయాంలో చిత్తశుద్ధిగా పనిచేసి ఉంటే చనాక – కొరాట ప్రాజెక్టు ఎప్పుడో పూర్తయ్యేదని తెలిపారు. చనాక – కొరాట, సదర్మట్ బ్యారేజీలు గత పదేళ్లలో పూర్తికాలేదని ఈ సందర్భంగా సీఎం చెప్పుకొచ్చారు. కాంగ్రెస్ అధికారంలోకి రాగానే అవసరమైన నిధులు మంజూరు చేసి పనులు పూర్తి చేశామని వెల్లడించారు. కాళేశ్వరానికి రూ.లక్షా 10 వేల కోట్లు ఖర్చుచేసినా.. చుక్కనీరు రాలేదని విమర్శించారు. రైతులకు నీరు రావాలంటే తుమ్మిడిహెట్టి దగ్గర ప్రాజెక్టు కట్టాల్సిందేనని స్పష్టం చేశారు. ఈ ప్రాజెక్టు నిర్మాణానికి అవసరమైన పక్రియ ప్రారంభమైందని పేర్కొన్నారు. ఒక్కొక్కటిగా సమస్యలు పరిష్కరించుకుంటూ ముందుకెళ్తున్నామని తెలిపారు. తెలంగాణ అభివృద్ధి విషయంలో రాజకీయాలు చేయొద్దని హితవు పలికారు. నాటి పాలకులు చేసిన అప్పులే ఇప్పుడు ఉరి తాడు అయ్యాయి. మేం ఫ్యూచర్ సిటీ అంటే మమ్మల్ని రియల్ ఎస్టేట్ బ్రోకర్స్ అంటున్నారు' అని ప్రతిపక్షాలనుద్దేశించి అన్నారు ముఖ్యమంత్రి.'పదేళ్ల పాలనలో ఏమిచేయని వ్యక్తి ప్రజాపాలనను భరించలేక పోతున్నారు. 40 ఏళ్ల రాజకీయ జీవితంలో ఉన్న వ్యక్తి ఇలాగేనా మాట్లాడేది. చేతనైతే మమ్మల్ని ఆశీర్వదించండి.. లేకుంటే ఫామ్‌హౌస్‌లోనే ఉండండి. మారీచుడు, సుగ్రీవుడు తరహాలో రాక్షసుల్లా.. అభివృద్ధికి అడ్డుపడుతున్నారు. శుక్రాచార్యుడిలా ఫామ్‌హౌస్‌లో ఉన్న వ్యక్తి ప్రోత్సహిస్తున్నారు. పదేళ్లు అధికారంలో ఉండి రూ.8 లక్షల కోట్ల అప్పులు చేశారు. బీఆర్ఎస్ నేతలకు అభివృద్ధి అంటే ఇష్టం లేకపోతే ఫామ్‌హౌస్‌లో విశ్రాంతి తీసుకోవచ్చు. బావాబామ్మర్దులు అభివృద్ధిని అడ్డుకుంటున్నారు. మొన్న పంచాయతీ ఎన్నికల్లో 66శాతం కాంగ్రెస్ సర్పంచ్‌లను గెలిపించారు ప్రజలు. వారి నమ్మకాన్ని వమ్ము చేయం. రాబోయే మున్సిపల్ ఎన్నికల్లోనూ మంచి వాళ్లను



ఎన్నుకోండి. సమస్యలను పరిష్కరించే వాళ్లను, ప్రజా ప్రభుత్వంతో కలిసి పనిచేసిన వాళ్లనే గెలిపించుకోండి. నేను ఓడిపోయిన వాళ్ల గురించి మాట్లాడను. మేం పాలకులం కాదు.. సేవకులం. మీ మనసు గెలుస్తాం.. రాబోయే ఎన్నికల్లో విజయం సాధిస్తాం. 2038వరకు అధికారంలో ఉంటాం' అని సీఎం రేవంత్‌రెడ్డి ధీమా వ్యక్తం చేశారు.



# ఫిరాయింపు ఎమ్మెల్యేల వ్యవహారం

- స్పీకర్‌కు మరో రెండు వారాల గడువు
- విచారణ సందర్భంగా సుప్రీం వెల్లడి

**న్యూఢిల్లీ, జనవరి 16:** బీఆర్ఎస్ ఫిరాయింపు ఎమ్మెల్యేల కేసుపై సుప్రీం కోర్టులో విచారణ వాయిదా పడింది. రెండు వారాల తరువాత ముగ్గురు ఎమ్మెల్యేల అనర్హతపై అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ చేపట్టిన పక్రియపై అఫిడవిట్ దాఖలు చేయాలని ధర్మాసనం ఆదేశించింది. అయితే 4వారాల సమయం కావాలని స్పీకర్ తరఫు న్యాయవాది అభిషేక్ మను సింఘ్వీ న్యాయస్థానాన్ని కోరారు. ఈ కేసులో పురోగతిని పరిశీలించి అవసరమైతే మరో రెండు వారాల గడువు పెంచుతామని ధర్మాసనం స్పష్టం చేసింది. శుక్రవారం ఫిరాయింపు ఎమ్మెల్యేల కేసుపై సుప్రీం కోర్టులో విచారణ జరిగింది. జస్టిస్ సంజయ్ కరోల్, జస్టిస్ అగస్టిన్ జార్జ్‌ల ధర్మాసనం ముందు ఈ కేసు విచారణకు వచ్చింది. బీఆర్ఎస్ నుంచి ఫిరాయించిన 10మంది ఎమ్మెల్యేలలో ఇప్పటికే ఏడుగురు ఎమ్మెల్యేల అనర్హతపై తెలంగాణ స్పీకర్ నిర్ణయం తీసుకున్నారని.. మిగతా ముగ్గురు ఎమ్మెల్యేలపై నిర్ణయానికి కొంత సమయం కావాలని స్పీకర్ తరఫు న్యాయవాది కోరారు. స్పీకర్‌కు కంటి శస్త్ర చికిత్స జరగడంతో ఆస్పత్రిలో ఉ



న్నారని, కొత్త అసెంబ్లీ సెక్రటరీ జనరల్ వచ్చినందున పక్రియ ఆలస్యమైందని న్యాయవాది అభిషేక్ మనుసింఘ్వీ కోర్టుకు నివేదించారు. ఇప్పటివరకు స్పీకర్ తీసుకున్న నిర్ణయాలను నివేదిక రూపంలో ఆయన కోర్టుకు సమర్పించారు. మిగతా ముగ్గురు సభ్యులపై నిర్ణయం తీసుకునేందుకు నాలుగు వారాల సమయం కావాలని ధర్మాసనానికి స్పీకర్ తరఫు న్యాయవాది విజ్ఞప్తి చేశారు. త ఏడాదిగా ఇదే చెబుతున్నారని బీఆర్ఎస్ తరఫు న్యాయవాది కోర్టుకు తెలిపారు. గతంలో మూడు నెలల్లోనే ఫిరాయింపు ఎమ్మెల్యేలపై నిర్ణయం తీసుకోవాలని సుప్రీంకోర్టు ఆదేశించినా పట్టించుకోలేదని పాడి కౌశిక్ రెడ్డి తరఫు న్యాయవాది శేషాద్రి నాయుడు న్యాయస్థానం దృష్టికి తీసుకొచ్చారు. ఏడుగురు ఎమ్మెల్యేల అనర్హతపై స్పీకర్ నిర్ణయం తీసుకున్నారని, మిగిలిన ముగ్గురిపై నిర్ణయం తీసుకునేందుకు సమయం కావాలని స్పీకర్ తరఫు న్యాయవాది అభిషేక్ మనుసింఘ్వీ కోర్టును కోరారు. అయితే రెండు వారాలు సమయం ఇస్తున్నామని.. రెండు వారాల్లో స్పీకర్ ఎలాంటి నిర్ణయం తీసుకున్నారో కోర్టుకు చెప్పాలని ధర్మాసనం ఆదేశించింది. ఆ తరువాత అవసరం అయితే మరో రెండు వారాలు సమయం ఇస్తామని సుప్రీం కోర్టు ధర్మాసనం చెబుతూ.. తదుపరి విచారణను వాయిదా వేసింది. ఫిరాయింపు ఎమ్మెల్యేలపై విచారణ సందర్భంగా స్పీకర్ గడ్డం ప్రసాద్ తరఫున అభిషేక్ సింఘ్వీ వాదనలు వినిపించారు. ఇప్పటికే ఏడుగురు ఎమ్మెల్యేల అనర్హత పిటిషన్‌లపై స్పీకర్ నిర్ణయం ప్రకటించారని న్యాయస్థానం దృష్టికి తీసుకెళ్లారు. ఎమ్మెల్యేల అనర్హత వ్యవహారంపై సుప్రీంకోర్టులో విచారణ జరిగింది. జస్టిస్ సంజయ్ కరోల్, జస్టిస్ మసీహ్ ధర్మాసనం విచారణ చేపట్టింది. స్పీకర్ తీసుకున్న చర్యలపై ఆయన తరఫు న్యాయవాది అభిషేక్ సింఘ్వీ నివేదిక అందించారు. అనంతరం తదుపరి విచారణను రెండు వారాలకు వాయిదా వేసింది.

TGTEL/25/A1737 | NETI SAKSHI

# మెట్రో రెండోదశకు కేంద్రం సుముఖం



- ఎల్అండ్‌టీ నుంచి టేకోవర్ లావాదేవీలు పూర్తి చేయండి
- రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాల నుంచి ఇద్దరేసి సభ్యులతో కమిటీ
- సీఎం రేవంత్‌కు కేంద్రమంత్రి కిషన్ రెడ్డి లేఖ

**హైదరాబాద్, జనవరి 16:** హైదరాబాద్ మెట్రో రెండో దశ కోసం కేంద్ర పట్టణాభివృద్ధి శాఖ మంత్రి మనోహర్‌లాల్ ఖట్టర్‌ని కలిసి చర్చించానని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి వివరించారు. ముందుగా మెట్రో మొదటి దశను ఎల్అండ్‌టీ నుంచి రాష్ట్ర ప్రభుత్వం టేకోవర్ చేసుకోవాలని, అందుకు అన్ని ఒప్పందాలు, నిర్ణయాలు, లావాదేవీలు పూర్తి చేయాలని సూచించారు. ఈ మేరకు సీఎం రేవంత్‌రెడ్డికి కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి శుక్రవారం లేఖ రాశారు. ఈ లేఖలో హైదరాబాద్ మెట్రో రెండో దశ పనుల పురోగతి గురించి ప్రస్తావించారు. అలాగే హైదరాబాద్ నగరంలో ఎదురవుతున్న ట్రాఫిక్ సమస్యల పరిష్కారానికి, రవాణా సౌకర్యాలను మెరుగుపరచడంలో భాగంగా నగరంలో మెట్రో రెండో దశ పనులు చేపట్టాలని రాష్ట్ర ప్రభుత్వ నిర్ణయంలో భాగంగా కేంద్ర ప్రభుత్వ అనుమతి కోరిందని గుర్తుచేశారు. ఇప్పటికే అమలు జరుగుతున్న మొదటి దశ మెట్రోను ఎల్ అండ్ టీ నుంచి రాష్ట్ర ప్రభుత్వం స్వాధీనం చేసుకుని, తామే నిర్వహిస్తామని ప్రకటించిందని ప్రస్తావించారు. లావాదేవీలు పూర్తయిన తర్వాత రెండో దశ నిర్మాణంపై కేంద్ర ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం ఇప్పటికే హైదరాబాద్ మెట్రో రెండో దశ నిర్మాణానికి అంగీకరించిందని కూడా కేంద్రమంత్రి మనోహర్‌లాల్ ఖట్టర్ గుర్తు చేశారని అన్నారు. మెట్రో మొదటి దశను రాష్ట్ర ప్రభుత్వం ఎల్ అండ్ టీ నుంచి తీసుకోవడం, రెండో దశకు సన్నాహాల కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కలిసి సంయుక్తంగా కమిటీ ఏర్పాటు చేయడంపై సీఎం రేవంత్‌రెడ్డిని కలిసి నిర్ణయించారని కూడా కేంద్రమంత్రి మనోహర్‌లాల్ ఖట్టర్ తనకు తెలిపారని పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం తరఫున ఇద్దరు, కేంద్ర ప్రభుత్వం తరఫున మరో ఇద్దరు అధికారులతో కమిటీ ఏర్పాటు చేయాలని నిర్ణయించినట్లు వెల్లడించారు. ఇందుకోసం రాష్ట ప్రభుత్వం తరఫున ఇద్దరు అధికారుల పేర్లను పంపాలని కోరినట్లు కూడా వివరించారు. కానీ, ఇంతవరకు రాష్ట్ర ప్రభుత్వం అధికారుల పేర్లను ఎందుకు ప్రతిపాదించలేదని ప్రశ్నించారు. కావున సీఎం రేవంత్‌రెడ్డి వెంటనే ఇద్దరు అధికారుల పేర్లను పంపి సమావేశ నిర్వహణకు ప్రయత్నం చేయాలని సూచించారు. అదేవిధంగా, వేగవంతంగా ఎల్ అండ్ టీ నుంచి మెట్రో నెట్‌వర్క్‌ను రాష్ట్ర ప్రభుత్వం స్వాధీనం చేసుకుని, ఆ తర్వాత మెట్రో రెండో దశ నిర్మాణానికి కావాల్సిన ప్రతిపాదనలు కేంద్ర ప్రభుత్వానికి పంపాలని విజ్ఞప్తి చేశారు. వీలైనంత త్వరగా పనులు పూర్తి చేయాలని కిషన్‌రెడ్డి కోరారు.

# మళ్లీ ఇందూరుగా మార్చి తీరుతాం

- నిజామాబాద్‌లో కాషాయ జెండా ఎగరేస్తాం
- రాముడికి బీజేపీ సభ్యత్వం ఉందంటూ ఎంపీ ధర్మపురి అరవింద్ వ్యాఖ్య

**నిజామాబాద్, జనవరి 16:** నిజామాబాద్‌ని ఇందూర్‌గా పేర్కొన్న ఎంపీ ధర్మపురి అరవింద్ ఆ పేరు ఎలా వచ్చిందో చారిత్రిక ఆధారాలు ఉన్నాయన్నారు. మీడియాలో మాట్లాడిన ఎంపీ ధర్మపురి అరవింద్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. నిజాం ఒక హంతకుడు.. నిజామాబాద్‌కి ఆయన పేరు ఎందుకు పెట్టుకుంటారన్నారు. ఇందూర్‌గా పేరు మార్చి ఆ తీర్మానాన్ని ఏబీవీపీ నుంచి వచ్చిన రేవంత్‌రెడ్డికి పంపిస్తామన్నారు. శ్రీరాముడికి బీజేపీ మెంబర్ షిప్ ఉందని అనుమానం ఉంటే వెళ్లి చూసుకోవాలని టీపీసీసీ చీఫ్ మహేష్ గౌడ్‌కు తెలిపారు. ముస్లిం అంటే కాంగ్రెస్ అంటున్నారు.. మీ పార్టీకి సున్తీ అయిందా పోయి చూసుకోవాలని తీవ్ర వ్యాఖ్యలు చేశారు. పహల్గాంలో హిందువులా? ముస్లింలా? అని చూసి కాల్చి చంపారని గుర్తు చేశారు. శ్రీరాముడికి బీజేపీ మెంబర్ షిప్ ఉందని అన్నారు. కొంత మంది హిందువుల్లో చెడ పుట్టారన్నారు. తెలంగాణ మొత్తం కాషాయమయం కావడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. బీజేపీ ఎక్కడుందో కవితను అడిగితే చెబుతుందన్నారు.. రేపు సిరిసిల్లలో కూడా చూపిస్తామన్నారు. ఇందూర్‌కి దమ్ముంటే రా అని కేటీఆర్‌కి సవాల్ విసిరారు. చెన్నారెడ్డి సీఎంగా రాజీనామా చేసే వరకు రాష్ట్రంలో మత ఘర్షణలు జరిగాయని ఎంపీ అరవింద్ తెలిపారు. గొడవలకు కారణం కాంగ్రెస్.. అప్పట్లో సత్తయ్య ఏసీపీని చంపితే ఆ నిందితులను బయటకు తెచ్చింది మజ్లిస్.. తిన్న తిండి అరగక హిందూ దేవాలయాల మీద పడుతున్నారు.. దీనికి కారణం రేవంత్ రెడ్డి.. ఇచ్చేది దొంగ వాగ్దానాలు.. హిందూ దేవుళ్ళ మీద ఓట్లు.. గులాంలుగా మారి పోయి హిందువులను తాకట్టు పెడుతున్నారు.. నూటికి నూరు శాతం ఇందూర్ కార్పొరేషన్‌పై బీజేపీ జెండా ఎగురవేస్తాం.. నిజామాబాద్ పేరును ఇందూర్‌గా మారుస్తాం? తీర్మానం చేసి రాష్ట్ర ప్రభుత్వానికి పంపిస్తాం.. నిజాంను ఒకే సారి నేను గాడిద అని ఒక్కసారి అంటే దానిపై రాద్ధాంతం చేస్తున్నారు.. నిజాం చరిత్రలో దుర్మార్గమైన రాజు గానే మిగిలి పోతారు.. ఆయన పేరు చెబితే హిందువులకు గుర్తుకు వచ్చేది అయన చేసిన మారణకాండనే.. ముస్లింలకు అవాస్ యోజన కింద ఇల్లు, ఫ్రీ రేషన్, ఫ్రీ వ్యాక్సినేషన్ మోడీ ఇస్తున్నారు.. ముస్లిం దేశాలకు కూడా వ్యాక్సిన్ పంపించారు.. మీ పిల్లలకు విద్యా, వైద్యం ఇస్తుంది.. నిజాం అంత వెనుకోసుకొస్తున్నా.. రేవంత్ రెడ్డి ఏం చేశారని ఓట్లు వేస్తున్నారు.. ఇన్ని చేసినా మోడీకి ఎందుకు వేయడం లేదు.. ఇదేనా మీ ఇమాందారీ.. అని ఎంపీ వ్యాఖ్యానించారు.




# లక్ష్యం మేరకు ఉద్యోగాల కల్పన

**ఇప్పటికే 70వేల ప్రభుత్వ ఉద్యోగాల భర్తీ**

**గ్రూప్- 3కి ఎంపికైన 1,370 మందికి నియామక పత్రాలు అందించిన సీఎం రేవంత్**

**హైదరాబాద్, జనవరి 16:** తెలంగాణ ప్రత్యేక రాష్ట్రాన్ని ప్రాణ త్యాగాలతో సాధించుకున్నామని.. కానీ బీఆర్ఎస్ పాలనలో నిరుద్యోగుల ఆశలు నెరవేరలేదని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. నిరుద్యోగుల జీవితాలతో బీఆర్ఎస్ పాలకులు ఆడుకున్నారని మండిపడ్డారు. ఈ పాలనలో వారు.. వారి స్వప్రయోజనాలే చూసుకున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. దాంతో ఓపిక నశించిన యువత.. కేసీఆర్‌ను ఇంటికే పరిమితం చేశారని వ్యంగ్యంగా పేర్కొన్నారు. శుక్రవారం శిల్పకళా వేదికలో కొలువుల పండగ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి.. గ్రూప్– 3కి ఎంపి కైన 1,370 మంది అభ్యర్థులకు నియామక పత్రాలను అందజేశారు. అనంతరం సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. బీఆర్ఎస్ పాలకుల ఉద్యోగాలు పోతేనే మీకు ఉద్యోగాలు వచ్చాయన్నారు. పిల్లల భవిష్యత్ కోసం తల్లిదండ్రులు ఎంతో కష్టపడుతున్నారని చెప్పారు. ఉద్యోగాలు ఇవ్వకూడదని కోర్టుల్లో కేసులూ వేశారన్నారు. అన్ని అవరోధాలు అధిగమించి ఉద్యోగాలు ఇస్తున్నామని సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. బీఆర్ఎస్ హయాంలో గ్రూప్ 1 నియమకాలు చేపట్టలేదన్నారు. తాము వచ్చాక తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ ప్రక్షాళన చేశామన్నారు. యూపీఎస్సీ తరహాలోనే టీజీపీఎస్సీని సంస్కరించామని తెలిపారు. ఇప్పటి వరకు 70 వేలకు పైగా ప్రభుత్వ ఉద్యోగాలు భర్తీ చేశామని వివరించారు. గతంలో అర్హత లేనివారికి టీజీపీఎస్సీలో కీలక ఉద్యోగాలు ఇచ్చారంటూ బీఆర్ఎస్ పార్టీ నేతలపై సీఎం రేవంత్ నిప్పులు చేశారు. రాబోయే రోజుల్లో అన్ని ఉద్యోగ నియామకాలు పూర్తి చేస్తా.. రాజకీయపార్టీల చేతుల్లో ఆయుధాలుగా మారొద్దు. ఎవరూ మనకు చెప్పాల్సిన అవసరం లేదు.. నాకు సంపూర్ణ అవగాహన ఉంది. ప్రభుత్వంలోనే కాదు.. ప్రవేటు రంగంలో కూడా రూ.లక్షల కోట్ల పెట్టుబడులు తీసుకొచ్చి ప్రపంచంతోనే పోటీ పడే విధంగా యువతను తీర్చి దిద్దే బాధ్యత నాదని సీఎం హామీ ఇచ్చారు. కార్యక్రమంలో మంత్రులు జూపల్లి తదిరులు పాల్గొన్నారు.




# తెలంగాణలో తొలిసారిగా హాట్ ఎయిర్ బెలూన్ ఫెస్టివల్

**పరేడ్ గ్రౌండ్‌లో ప్రారంభించిన మంత్రి జూపల్లి**

**హైదరాబాద్, జనవరి 16:** తెలంగాణలో తొలిసారిగా హాట్ ఎయిర్ బెలూన్ ఫెస్టివల్ నిర్వహిస్తున్నారు. సికింద్రాబాద్‌లోని పరేడ్ గ్రౌండ్ వేదికగా శుక్రవారం నుంచి 3 రోజుల పాటు ఈ షో జరుగనుంది. మంత్రి జూపల్లి కృష్ణారావు ఈ హాట్ ఎయిర్ బెలూన్ షోను ప్రారంభించారు. ముందస్తుగా టికెట్లు బుక్ చేసుకున్న 300 మంది సందర్శకులకు హాట్ ఎయిర్ బెలూన్లలో రైడ్‌కు అనుమతి ఇవ్వనున్నారు. అలాగే సాధారణ ప్రేక్షకులకు నైట్ గ్లో షో ఓపెన్‌గా ఉండనుంది. హాట్ ఎయిర్ బెలూన్ ఫెస్టివల్ టికెట్‌ను ఆన్‌లైన్‌లో కొనుగోలు చేసుకునే అవకాశం ఉంది. వయస్సు, రైడ్ రకాన్ని బట్టి ధరలు రూ.500 నుంచి రూ.1500 వరకు ఉండనున్నాయి. ఈగా.. పర్యాటకాన్ని ప్రోత్సహించేందుకు రాష్ట్ర ప్రభుత్వం సంక్రాంతి సందర్భంగా జనవరి 13 నుంచి 15 వరకు ఇంటర్నేషనల్ కైట్ / స్వీట్స్ ఫెస్టివల్‌ను నిర్వహించిన విషయం తెలిసిందే. పెద్ద సంఖ్యలో సందర్శకులు కైట్ ఫెస్టివల్‌లో పాలుపంచుకున్నారు. అలాగే జనవరి 16, 17 తేదీల్లో గచ్చిబౌలి స్టేడియంలో డ్రోన్ ఫెస్టివల్, సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్‌లో జనవరి 16 నుంచి 18 వరకు హాట్ ఎయిర్ బెలూన్ ఫెస్టివల్‌లను ప్రభుత్వం ఏర్పాటు చేసింది. ఇది హైదరాబాద్‌లో తొలి హాట్ ఎయిర్ బెలూన్ ఈవెంట్‌గా రికార్డు సృష్టిస్తోంది. పరేడ్ గ్రౌండ్‌లో సాయంత్రం 4 గంటల నుంచి రంగురంగుల బెలూన్లు ఆకాశంలో కనువిందు చేయనున్నాయి.






# రైతుల పంటలకు గిట్టుబాటు ధరల కల్పన

**వానాకాలం సీజన్‌లో కందుల కొనుగోళ్లు**

**లాభదాయక ధర కల్పించడమే తమ లక్ష్యం**

**వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు**

**ఖమ్మం, జనవరి16:** రైతులకు గిట్టుబాటు ధర ఇవ్వడం కోసం తమ ప్రభుత్వం చర్యలు చేపడుతోందని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు వ్యాఖ్యానించారు. వానాకాలం 2025–2026 సీజన్‌లో కందుల కొనుగోళ్లు ప్రారంభమయ్యాయని వెల్లడించారు. శుక్రవారం.. ఖమ్మం జిల్లాలో మంత్రి తుమ్మల పర్యటించిన ఆయన.. పలు కార్యక్రమాల్లో పాల్గొన్నారు. అనంతరం మీడియాతో మాట్లాడారు. రైతులకు లాభదాయక ధర కల్పించడమే తమ లక్ష్యమని పేర్కొన్నారు. తెలంగాణ ప్రభుత్వం, టీజీ మార్క్‌ఫెడ్ సమన్వయంతో ఓ-ూఖ కొనుగోళ్లు ప్రారంభించిందని చెప్పుకొచ్చారు. రాష్ట్ర వ్యాప్తంగా 4,99,393 ఎకరాల్లో కందులు సాగవుతున్నాయని పేర్కొన్నారు మంత్రి తుమ్మల. వాస్తవానికి సుమారు 2,99,635 మెట్రిక్ టన్నుల ఉత్పత్తి వస్తుందని అంచనా వేశామని తుమ్మల తెలిపారు. ఈ లెక్కన క్వింటాల్‌కు రూ. 8,000 ఓ-ూఖ నిర్ణయించామన్నారు. అయితే.. ప్రస్తుతం మార్కెట్ ధర రూ. 7,200 వరకు మాత్రమే ఉందని ప్రస్తావించారు. కేంద్ర ప్రభుత్వం నుంచి 1,71,310 మెట్రిక్ టన్నుల కొనుగోలుకు అనుమతి ఇచ్చిందని వివరించారు. 2025 డిసెంబర్ 27 నుంచి 2026 మార్చి 26 వరకు కొనుగోళ్లు జరుగుతాయని వెల్లడించారు. రాష్ట్రంలో మొత్తం 82 కొనుగోలు కేంద్రాలను ప్రతిపాదించామని తెలిపారు. ఇప్పటికే 13 కొనుగోలు కేంద్రాలు ప్రారంభించినట్లు వివరించారు. జనవరి 16 నాటికి 32 మంది రైతుల నుంచి 30.25 మెట్రిక్ టన్నుల కొనుగోళ్లు జరుగుతాయనే అంచనా వేశామని వెల్లడించారాయన.వీటి మొత్తం విలువ రూ. 0.24 కోట్లు ఉంటుందని అంచనా వేశామని పేర్కొన్నారు మంత్రి. నారాయణపేట జిల్లాలో కొనుగోళ్లు సజావుగా కొనసాగుతున్నాయని ఆయన తెలిపారు. ఆయా పంటల రాకల ఆధారంగా ఇతర జిల్లాల్లోనూ దశలవారీగా కేంద్రాలు ఏర్పాటు చేస్తున్నట్లు వెల్లడించారు. అన్నదాతలు మధ్యవర్తులకు పంటను అమ్మొద్దని రైతులకు విజ్ఞప్తి చేశారు. టీజీ మార్క్‌ఫెడ్ కేంద్రాలకు మాత్రమే పంటను తీసుకు రావాలని సూచించారు. కొనుగోలు మొత్తాన్ని డీబీటీ ద్వారా నేరుగా రైతుల ఖాతాల్లో జమచేయాలని అధికారులను ఆదేశించారు. రైతు సంక్షేమానికి ప్రభుత్వం పూర్తిగా కట్టుబడి ఉందని తుమ్మల నాగేశ్వరరావు భరోసానిచ్చారు.

# వేములవాడ అభివృద్ధికి శ్రీకారం

**రాజన్న ఆలయ సందర్శనలో మంత్రి సీతక్క**



**వేములవాడ, జనవరి 16:** వేములవాడ రాజన్న ఆలయ అభివృద్ధికి సీఎం రేవంత్‌రెడ్డి శ్రీకారం చుట్టారని పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్క తెలిపారు. రాజన్న అనుబంధ భీమేశ్వర ఆలయంలో స్వామి వారిని మంత్రి శుక్రవారం కుటుంబసమేతంగా దర్శించుకున్నారు. ప్రత్యేక పూజలు చేసి మొక్కులు చెల్లించుకున్నారు. అనంతరం ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్‌తో కలిసి మీడియాతో మంత్రి మాట్లాడారు. వేములవాడలో భక్తులకు మరిన్ని సౌకర్యాలు కల్పించాల్సి ఉంది. ఆలయాల అభివృద్ధి.. భావోద్వేగాలు, ఆచారాలతో ముడిపడి ఉంది. ఈనెల 18న మేడారంలో క్యాబినెట్ భేటీ జరుగుతుంది. 19న మేడారం ఆలయాన్ని సీఎం పునఃప్రారంభిస్తారు. పుష్కరాల దృష్ట్యా గోదావరి పరివాహక ప్రాంత అభివృద్ధికి ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని సీతక్క తెలిపారు. కేసీఆర్ హయాంలో వేములవాడ రాజన్న ఆలయాన్ని పట్టించుకోలేదని ఆరోపించారు. వేములవాడ మున్సిపల్ పరిధిలోని తిప్పాపూర్ జంక్షన్ అభివృద్ధికి శుక్రవారం శంకుస్థాపన చేశారు.

# తల్లి అంత్యక్రియల్లో పాల్గొననున్న ఇన్నయ్య

**తాత్కాలిక బెయిల్ మంజూరు చేసిన కోర్టు**

**జనగామ, జనవరి 16:** యూపీఏ చట్టం కింద ఎన్ఐఏ అధికారులు అరెస్ట్ చేసిన సామాజిక కార్యకర్త గాదె ఇన్నయ్యకు కోర్టు బెయిల్ మంజూరు చేసింది. శుక్రవారం ఆయనకు షరతులతో కూడిన 48 గంటల తాత్కాలిక బెయిల్‌ను కోర్టు మంజూరు చేసింది. గాదె ఇన్నయ్య తల్లి థెరీసా (93) గురువారం రాత్రి మరణించారు. ఈ నేపథ్యంలో ఆయనకు కోర్టు ఈ బెయిల్ మంజూరు చేసింది. శనివారం జనగామ జిల్లాలోని జాఫర్‌గఢ్ మండలం సాగరంలో ఆయన తల్లి అంత్యక్రియలు జరగనున్నాయి. అందులో గాదె ఇన్నయ్య పాల్గొనున్నారు. ఛత్తీస్‌గఢ్‌లో వరుసగా ఎన్‌కౌంటర్లు చోటు చేసుకుంటున్నాయి. ఈ ఎన్‌కౌంటర్‌లో మావోయిస్టు అగ్రనేత కాటా రామచంద్రారెడ్డి అలియాస్ వికల్ప్ మరణించారు. ఆయన అంత్యక్రియలకు మావోయిస్టు మాజీ నేత గాదె ఇన్నయ్య హాజరయ్యారు. ఈ సందర్భంగా మావోయిస్టులకు అనుకూలంగా ఆయన వ్యాఖ్యలు చేయడం ద్వారా ప్రజలను.. ప్రేరేపించారే ఆరోపణలు వచ్చాయి. దీంతో ఉపా చట్టం కింద ఆయనపై ఎన్ఐఏ కేసు నమోదు చేసింది. ఆ క్రమంలో డిసెంబర్ 21న ఇన్నయ్యను ఎన్ఐఏ అధికారులు అరెస్ట్ చేశారు. అనంతరం ఆయనను హైదరాబాద్‌లోని చంచల్‌గూడ జైలుకు తరలించారు. ప్రస్తుతం ఆయన అక్కడే ఉన్నారు. మంగళవారం జనగామ జిల్లా జాఫర్‌గఢ్ మండల కేంద్రంలో గాదె ఇన్నయ్య నిర్వహిస్తున్న అనాథాశ్రమంలో ఎన్ఐఏ అధికారులు సోదాలు నిర్వహించిన విషయం విదితమే.




## సంపాదకీయం

# రాష్ట్రాల పురోగతి లక్ష్యంగా కేంద్ర బడ్జెట్!

మరో పక్షం రోజుల్లో కేంద్ర బడ్జెట్ ప్రకటించనున్నారు. ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్ మరోమారు బడ్జెట్ కసరత్తులో బిజీగా ఉన్నారు. ఇటీవల ఆయా రాష్ట్రాల ఆర్థిక మంత్రులతో చర్చించారు. ఆయా రాష్ట్రాల మంత్రులు వారివారి రాష్ట్రాల్లో ఉన్న అవసరాలను, నిధుల కేటాయింపులపై వినతిపత్రాలు సమర్పించారు. తెలుగు రాష్ట్రాల నుంచి భట్టి విక్రమార్క, పయ్యావుల కేశవుఉల హాజరై తమ అసవరాలను, ఆకాంక్షలను వెల్లడంచారు. అయితే ఏటా కేటాయింపులు చేస్తున్నా..ఇప్పటి వరకు ప్రకటించిన కేటాయింపులు, ఖర్చులపై స్పష్టత లేదు. ఏ పథకానికి ఎంత ఖర్చు చేశారో తెలియదు. అలాగే అన్ని రాష్ట్రాలను సమానంగా చూస్తూ కేటాయింపులు ఉండాలి. బడ్జెట్ అంటే అభివృద్ధి దివఘా చర్యలు ఉండాలి. అనుకూల రాష్ట్రాలకు ఒక రకంగా, తమ పార్టీ పాలనలో లేని రాష్ట్రాలను మరో రకంగా చూసే విధానాలకు పాతరేయాలి. బడ్జెట్ అందరికి సమాన హక్కుగా ఉండాలి. అది దేశ ప్రగతిని ప్రతిఫలించాలి. తమకు మద్దు ఇస్తున్న పార్టీలు అధికారంలో ఉన్న రాష్ట్రాలకు ఒక రకంగా, మిగతా రాష్ట్రాలను మరో రకంగా చూసు విధానం సరికాదు. మరికొద్ది రోజుల్లో పార్లమెంటు బ్జడెట్ సమావేశాలు జరగనుండగా, దానికి సన్నాహంగా ఇటీవల నిర్వహించిన ప్రీ బడ్జెట్ సమావేశంలో రాష్ట్రాల ఈ దైన్య స్థితి స్పష్టంగా వెలుగులోకి వచ్చింది. కేంద్ర ఆర్థికశాఖ మంత్రి నిర్మలా సీతారామన్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో కేంద్రంలో ఎన్‌డిఎ కూటమికి చెందిన పార్టీలు అధికారంలో ఉన్న రాష్ట్రాలు సైతం నిధుల కోసం గళం విప్పాల్సి రావడం పరిస్థితి తీవ్రతకు అద్దం పడుతోంది. తమ తమ రాష్ట్రాల్లో నెలకొన్న దుర్భర పరిస్థితులను వివరిస్తూ అదనపు నిధులు కావాలని, జిఎస్‌టి పరిహారం కొనసాగించాలని సమావేశంలోనే ఆ రాష్ట్ర ప్రభుత్వాలూ విజ్ఞప్తులు చేశాయి. పన్నుల వసూళ్లలో రాష్ట్రాల వాటా తగ్గిస్తూ, గ్రాంట్లు ఆలస్యం చేస్తూ, అప్పుల పరిమితులను కట్టడి చేస్తూ కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న వైఖరే రాష్ట్రాల ఈ దుస్థితికి కారణం. సిపిఎం నేతృత్వంలో ఎల్‌డిఎఫ్ ప్రభుత్వం అధికారంలో ఉన్న కేరళ రాష్ట్రంపై కేంద్ర ప్రభుత్వం మరింత కక్ష పూరితంగా వ్యవహరిస్తోంది. ఆర్థికంగా దిగ్బంధించడం ద్వారా వామపక్ష ప్రజాతంత్ర సంఘటన ప్రభుత్వ ప్రతిష్టను ప్రజల్లో దిగజార్చే కుటిల వ్యూహానికి బిజెపి తెగబడుతోంది. ఇలా దాదాపు లక్ష కోట్ల రూపాయల మేర ఆ రాష్ట్రానికి రావాల్సిన నిధులను కేంద్రం మంజూరు చేయడానికి నిరాకరిస్తోందన్న ఆరోపణలు ఉన్నాయి. గత ఐదేళ్లలోనే 57వేల కోట్ల రూపాయలకు కోత పెట్టింది. పన్నుల వాటాను 3.89 శాతం నుండి 1.92 శాతానికి తగ్గించింది. ఈ చర్య వల్ల 2024-25 ఆర్థిక సంవత్సరంలోనే కేరళ ప్రజలు 27 వేల కోట్ల రూపాయలు నష్టపోయారు. జిఎస్‌టి సంస్కరణల ద్వారా మనో 9వేల కోట్లను ఆ రాష్ట్రం కోల్పోయింది. త్వరలో ఎన్నికలు జరగనున్నఈ రాష్ట్రంలో ఈ తరహా రాజకీయ కక్ష సాధింపు చర్యలు పతాకస్థాయికి చేరడంతో కేంద్ర ప్రభుత్వ వైఖరికి నిరసనగా రాష్ట్ర ముఖ్యమంత్రి పినరయి విజయన్ సత్యాగ్రహం చేయాల్సి వచ్చింది. ఇకపోతే కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ఈ ఆర్థిక దిగ్బంధనంపై కాంగ్రెస్ నేతృత్వంలోని యుపిఎ పెదవి విప్పక పోవడం పచ్చి అవకాశవాద రాజకీయం తప్ప మరోటి కాదు. ఏమైనప్పటికీ ఈ తరహా ఏకపక్ష విధానాలను నరేంద్రమోడీ ప్రభుత్వం ఇప్పటికైనా విడనాడాలి. రాజ్యాంగ బద్ధమైన రాష్ట్రాల హక్కులను గౌరవించాలి. లేని పక్షంలో ఈ తరహా ఆందోళనలు మరిన్ని రాష్ట్రాల్లో చోటుచేసుకునే అవకాశం ఉంది. బలమైన రాష్ట్రాలే కేంద్రాన్ని బలంగా నిలబెడతాయి. స్థిరమైన ఆర్థిక వనరులతోనే బలంగా నిలుస్తాయి. సమాఖ్య వ్యవస్థ పురోగతికి అత్యంత కీలకమైన ఈ అంశంపైనే నరేంద్రమోడీ నేతృత్వంలోని కేంద్ర బిజెపి ప్రభుత్వం దాడి చేస్తోంది. ఆర్థిక హక్కులను క్రమేణా హరిస్తోంది. ఫలితంగా రాష్ట్రాలు ప్రతి చిన్న అవసరానికి కేంద్రం దయా దాక్షిణ్యాలపై ఆదారపడాల్సిన దుస్థితి ఏర్పడుతోంది.ప్రీ బడ్జెట్ సమావేశంలో రాష్ట్రం తరపున పాల్గొన్న తెలంగాణ ఆర్థికశాఖ మంత్రి భట్టి విక్రమార్క అనేక విషయాలను నిర్మలా సీతారామన్ ముందుంచారు. ఫ్యూచర్ సిటీ, నవోదయలు, మూసీ సుందరీకరణ, రోడ్ల విస్తరణ, ఎస్సీఆరెస్పీకి జాతీయ హోదా ,ట్రిపుల్ ఆర్ వంటి అనేక అంశాలను, నిధుల కేటాయింపులను ప్రస్తావించారు. వీటికి కేంద్రం బ్డజెట్‌లో ఏ రకమైన స్పందన చూపిస్తుందో చూడాలి. అలాగే ఎపికి చెందిన మంత్రి పయ్యావుల కేశవ్ కూడా కోరికల చిట్టా విప్పారు. రాష్ట్ర రాజధాని అమరావతి నగర నిర్మాణ పనులకు సాయాన్ని కొనసాగించాలని ఆయన కోరారు. విభజన హామీల్లో భాగమైన పోలవరం ప్రాజెక్టుకు పూర్తి నిధులు ఇవ్వాలని, వెనుకబడిన ప్రాంతాలకు ప్రత్యేక ప్యాకేజీలు అమలు చేయాలని విజ్ఞప్తి చేశారు. అలాగే విశాఖపట్నం, రాయలసీమ ప్రాంతాల మౌలిక సదుపాయాల కోసం అదనపు కేటాయింపులు చేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని ఆయన కోరారు.రాష్ట్ర ప్రభుత్వం ఈ కోరికలు కోరడం ఇదే మొదటి సారికాదు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఢల్లీ పర్యటనకు వెళ్లిన ప్రతిసారీ దాదాపుగా ఇవే అంశాలను ప్రధాన మంత్రి నుండి మంత్రుల వరకు వ్యక్తిగతంగా కలిసి ఈ మేరకు విజ్ఞప్తులు చేస్తూనే ఉన్నారు. ఢిల్లీలో ఉన్న రాష్ట్ర ఎంపీలు, పర్యటనలకు వెళ్లే మంత్రులూ ఇదే పనిమీద ఉంటున్నట్లు వార్తలు వస్తున్నాయి. అయినా, కేంద్రం నుండి నిధులు రావడం లేదు. మన రాష్ట్రమే కాదు, ఎన్‌డిఎలో మరో భాగస్వామిగాఉన్న బీహార్ ప్రభుత్వం నుండి కూడా ఇటువంటి విజ్ఞప్తులే అందాయి. పలు బిజెపి పాలిత రాష్ట్ర ప్రభుత్వాలు కూడా జిఎస్‌టి నష్టపరిహారం, గ్రాంట్ల పెంపు, ప్రత్యేక ప్యాకేజీల కోసం కేంద్రాన్ని కోరినట్లు వార్తలు వచ్చాయి. నిధుల కేటాయింపుల్లో సమతుల్యత పాటించాలి. విభేదాలు పక్కన పెట్టాలి. అప్పుడే కేంద్ర, రాష్ట్రాల మధ్య సయోధ్య సాధ్యం అవుతుంది.

# బీజేపీ అధ్యక్ష ఎన్నికకు రంగం సిద్ధం

### 19న నామినేషన్..20 ఎన్నికల ప్రక్రియ



**న్యూఢిల్లీ, జనవరి 16:** బీజేపీకి మరికొన్ని రోజుల్లో కొత్త సారథి రానున్నారు. పార్టీ నూతన అధ్యక్షుడి కోసం ఎన్నిక తేదీని బీజేపీ శుక్రవారం ప్రకటించింది. ఈ పదవికి జనవరి 19న నామినేషన్లు దాఖలు కానున్నట్లు తెలిపింది. ఆ మరుసటి రోజు జనవరి 20న కొత్త అధ్యక్షుడి పేరును ప్రకటించనున్నట్లు వెల్లడించింది. ఈ మేరకు బీజేపీ ఎన్నికల రిటర్నింగ్ అధికారి కె.లక్ష్మణ్ ఎన్నికల షెడ్యూల్‌ను విడుదల చేశారు. 19వ తేదీ మధ్యాహ్నం 2-4 గంటల మధ్య అభ్యర్థులు నామినేషన్లను సమర్పించవచ్చని లక్ష్మణ్ తెలిపారు. ఆ తర్వాత నామినేషన్ల పరిశీలన చేపడతామన్నారు. అదేరోజు సాయంత్రం 5-6 గంటల మధ్య నామినేషన్ల ఉపసంహరణకు అవకాశం ఉంటుందన్నారు. ఎన్నిక అవసరమైతే జనవరి 20న పోలింగ్ నిర్వహించి విజేతను ప్రకటిస్తామన్నారు. ఈ ప్రక్రియంతా బీజేపీ ప్రధాన కార్యాలయంలో జరగనుంది. కాగా.. ఇటీవల కార్యనిర్వాహక అధ్యక్షుడిగా నియమితులైన 45 ఏళ్ల నితిన్ నబీన్‌నే పార్టీ నూతన అధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎన్నుకోవాలని అధిష్ఠానం భావిస్తున్నట్లు తెలుస్తోంది. యువనాయకత్వాన్ని తయారుచేసుకోవడడంలో భాగంగా నబీన్‌కు పార్టీ సారథ్య పగ్గాలు అప్పగించే అవకాశాలు కన్పిస్తున్నాయి. బిహార్‌కు చెందిన నితిన్ నబీన్ సిన్హాను బీజేపీ కార్యనిర్వాహక అధ్యక్షుడిగా నియమిస్తూ గతేడాది డిసెంబరులో పార్టీ అనూహ్య ప్రకటన చేసిన సంగతి తెలిసిందే. కాయస్థ సామాజికవర్గానికి చెందిన నబీన్ సిన్హాకు ఆరెస్సెస్ నేపథ్యం ఉంది. గతేడాది జరిగిన బిహార్ అసెంబ్లీ ఎన్నికల్లో బాంకీపుర్ నుంచి నాలుగోసారి ఎమ్మెల్యేగా ఎన్నికయ్యారు. బిహార్ నుంచి పార్టీలో ఆ స్థాయికి చేరిన తొలినేతగా నబీన్ గుర్తింపు సాధించారు.



# మరోమారు పాక్ కవ్వింపు చర్యలు

### సరిహద్దుల్లో డ్రోన్లతో దాడి చేసే యత్నం

**న్యూఢిల్లీ, జనవరి 16:** ఓ వైపు భారత్‌తో స్నేహ సంబంధాలు కొనసాగిస్తాం అంటూనే.. పాకిస్థాన్ మరోవైపు కవ్వింపు చర్యలకు పాల్పడుతోంది. గురువారం రాత్రి జమ్మూ కాశ్మీర్‌లోని పూంచ్ సెక్టార్‌లో నియంత్రణ రేఖ వెంబడి రెండు పాక్ డ్రోన్లు సంచరించినట్లు రక్షణ వర్గాలు వెల్లడించాయి. డ్రోన్ల కదలికలు చూసిన వెంటనే భారత సైన్యం స్పందించి యాంటీ-డ్రోన్ ఆపరేషన్ చేపట్టడంతో అవి వెనుదిరిగాయి. ఈ వారంలోనే ఇలా జరగడం మూడోసారి అంటున్నారు. పాకిస్థాన్‌కు భారత్ ఆర్మీ చీఫ్ జనరల్ ఉపేంద్ర ద్వివేది హెచ్చరికలు జారీ చేసిన కొద్ది గంటల్లోనే ఈ ఘటన చోటు చేసుకోవడం గమనార్హం. గణతంత్ర దినోత్సవం వేడుకల నేపథ్యంలో సరిహద్దుల్లో భద్రతా దళాలు పహారా కాస్తున్నాయి. డ్రోన్ల కదలికల తర్వాత ఆ ప్రాంతంలో హై అలర్ట్ ప్రకటించి, భద్రతను మరింత కట్టుదిట్టం చేశారు. మంగళవారం రాత్రి, రాజౌరి జిల్లాలోని నియంత్రణ రేఖ (ఒక్షఅ) దాటి భారత భూభాగంలోకి వచ్చిన అనుమానిత పాక్ డ్రోన్లను అడ్డగించడానికి ఆర్మీ సిబ్బంది కాల్పులు జరిపారు.

# ట్రంప్‌తో కొరినా భేటీ

**వాషింగ్టన్, జనవరి 16:** వెనుజువెలా ప్రతిపక్ష నాయకురాలు మారియా కొరినా మచాడో గురువారం వైట్ హౌజ్‌లో అధ్యక్షుడు ట్రంప్‌ని కలిశారు. ఈ సందర్భంగా తన నోబెల్ శాంతి బహుమతి పురస్కారాన్ని ట్రంప్ నకు అందజేశారు. సమావేశం అనంతరం ఈ విషయాన్ని మచాడో స్వయంగా మీడియాకు వెల్లడించారు. ఈ సందర్భంగా మచాడో మాట్లాడుతూ.. 'చరిత్రలో రెండు వందల ఏళ్ల తర్వాత, బొలివర్ వారసులు వాషింగ్టన్ వారసుడికి ఒక పతకాన్ని తిరిగి ఇస్తున్నా.. ఇది మన స్వేచ్ఛ పట్ల ఆయన ప్రత్యేక నిబద్ధతకు గుర్తింపుగా నా నోబెల్ శాంతి బహుమతిని ట్రంప్ నకు అందజేస్తున్నా' అని వ్యాఖ్యానించారు. వెనుజువెలా అధ్యక్షుడు నికోలస్ మదురో, ఆయన భార్యను ఇటీవల అమెరికా సైనిక దళాలు అదుపులోకి తీసుకున్న కొన్ని రోజులకే ఈ పరిణామాలు చోటు చేసుకోవడం ప్రపంచ వ్యాప్తంగా చర్చనీయాంశంగా మారింది. మచాడోతో భేటీ అనంతరం ట్రంప్ స్పందిస్తూ.. 'మారియా కొరినా మచాడోను కలవడం నాకు ఎంతో సంతోషంగా ఉంది. ఆమె ఎన్నో కష్టనష్టాలను ఎదిరించి నిలిచిన గొప్ప మహిళ, ఇన్నాళ్ళు ప్రపంచ శాంతి కోసం నేను చేసిన కృషిని గుర్తించి ఆమె తన నోబెల్ పురస్కారాన్ని నాకు బహుమతిగా ఇచ్చారు.. థ్యాంక్యూ మరియా.. అంటూ తన ట్రూత్ సోషల్ వేదికగా తెలిపారు. గత ఏడాది అమెరికా అధ్యక్షులు డోనాల్డ్ ట్రంప్ తనకు నోబెల్ శాంతి బహుమతి ఇవ్వాలని.. దానికి తాను పూర్తి అర్హుడని నానా హంగామా చేశారు. కానీ, నోబెల్ బహుమతి మాత్రం ట్రంప్‌నకు దక్కలేదు. 2025 లో నోబెల్ బహుమతి వెనుజువెలా ప్రతిపక్ష నేత కొరినా మచాడోకి దక్కింది.

# చట్టవిరుద్ధంగా వాకీటాకీల విక్రయం

### అమెజాన్, ఫ్లిప్‌కార్ట్, మీషో సహా పలు సంస్థలకు షాక్

### ఆన్‌లైన్ ప్లాట్‌ఫామ్‌లపై రూ.44లక్షల వరకు జరిమానా



**న్యూఢిల్లీ, జనవరి 16:** చట్టవిరుద్ధంగా వాకీ టాకీలను విక్రయిస్తున్న పలు ఈ-కామర్స్ సంస్థలపై కేంద్ర వినియోగదారుల రక్షణ ప్రాధికార సంస్థ సుమోటోగా చర్యలు చేపట్టింది. అమెజాన్, ఫ్లిప్‌కార్ట్, మీషో సహా పలు ఆన్‌లైన్ ప్లాట్‌ఫామ్‌లపై మొత్తంగా రూ. 44లక్షల వరకు జరిమానా విధించింది. వినియోగదారుల రక్షణ, టెలికాం చట్టాలను ఉల్లంఘించి పలు ఈ-కామర్స్ సంస్థలు నిబంధనలకు అనుగుణంగా లేని ఉత్పత్తులను లిస్ట్ చేసి విక్రయిస్తున్నట్లు సీసీపీఏ గుర్తించింది. సాధారణంగా 446.0-446.2 బ్యాండ్‌లోని పర్సనల్ మొబైల్ రేడియోలకు మాత్రమే లైసెన్స్ మినహాయింపు వర్తిస్తుంది. మిగతా వాటి దిగుమతి, విక్రయాల కోసం తప్పనిసరిగా ఎక్విప్‌మెంట్ టైప్ అప్రూవల్ సర్టిఫికెట్ తీసుకోవాల్సి ఉంటుంది. అంతేగాక, లైసెన్సింగ్ నిబంధనలకు సంబంధించిన వివరాలను కూడా విక్రయదారులు స్పష్టంగా తెలియజేయాలి. అయితే, ఫ్లిప్‌కార్ట్ , అమెజాన్ , మీషో , జియో మార్ట్ తదితర ఈ-కామర్స్ సంస్థలు ఈ నిబంధనలను ఉల్లంఘించి నట్లు అఅఖం తెలిపింది. లైసెన్స్ మినహాయింపు ఫ్రీక్వెన్సీ రేంజ్ దాటి ఉన్న వాకీ టాకీలను ఈ కంపెనీలు విక్రయించినట్లు పేర్కొంది. ఇందుకు గానూ మీషో, మెటా, ఫ్లిప్‌కార్ట్, అమెజాన్ సంస్థలకు రూ. 10లక్షల చొప్పున జరిమానా విధించింది. చిమియా, జియో మార్ట్, టాక్ ప్రో, మాస్క్‌మ్యాన్ టాయ్స్ సంస్థలకు రూ.లక్ష చొప్పున వేసింది. వీటిలో మీషో, మెటా, చిమియా, జియో మార్ట్, టాక్ ప్రో ఇప్పటికే పెనాల్టీలు చెల్లించినట్లు సీసీపీఏ వెల్లడించింది.

# నీరవ్ మోడీ కేసులో ఈడీ దర్యాప్తు

### ఛోక్సీ తనయుడు రోహన్‌కు సంబంధం ● ఢిల్లీ అప్పిలేట్ ట్రిబ్యునల్‌కు ఈడీ వివరాలు



**న్యూఢిల్లీ, జనవరి 16:** పంజాబ్ నేషనల్ బ్యాంక్‌కు రూ.వేల కోట్లు ఎగవేసి పారిపోయిన వ్యాపారవేత్త, ఆర్థిక నేరగాడు మెహుల్ ఛోక్సీ కేసుపై ఈడీ అధికారులు దర్యాప్తు చేస్తున్నారు. ఎనిమిదేళ్లుగా కొనసాగుతోన్న దర్యాప్తులో భాగంగా ఈడీ అధికారులు తాజాగా కీలక విషయం వెల్లడించారు. ఈ మనీలాండరింగ్ కేసులో మెహుల్ ఛోక్సీ కుమారుడు రోహన్ చోక్సీకి కూడా సంబంధం ఉన్నట్లు తెలిపారు. ఈ మేరకు దిల్లీలోని అప్పిలేట్ ట్రిబ్యునల్‌కు వివరాలు వెల్లడించారు. మెహుల్ చోక్సీ డైరెక్టర్‌గా ఉన్న లస్టర్ ఇండస్ట్రీస్ ప్రైవేట్ లిమిటెడ్ అనే కంపెనీలో రోహన్ చోక్సీకి 99.99 శాతం వాటా ఉందని.. ఈ కంపెనీ నిధులను వారు విదేశాలకు మళ్లించడానికి ఉపయోగించుకున్నారని దర్యాప్తులో తేలినట్లు ఈడీ అధికారులు పేర్కొన్నారు. నగదు అక్రమ చలామణిలో రోహన్ చోక్సీ చురుకుగా పాల్గొన్నట్లు తగిన ఆధారాలు ఉన్నాయన్నారు. దీంతో అతడి ఆస్తులను అటాచ్ చేయడానికి సిద్ధమవుతున్నట్లు తెలిపారు. ఈ నేపథ్యంలో రోహన్‌తో పాటు ఇతర కుటుంబసభ్యులను కూడా విచారించడానికి ఈడీ చర్యలు తీసుకుంటున్నట్లు తెలుస్తోంది. పంజాబ్ నేషనల్ బ్యాంక్ నుంచి తీసుకున్న దాదాపు రూ. 13 వేల కోట్ల రుణాలను ఎగ్గొట్టిన ఛోక్సీ, అతడి మేనల్లుడు నీరవ్ మోదీ దేశం విడిచి పారిపోయారు. ఛోక్సీ ఆంటిగ్వా-బార్బుడాకు వెళ్లగా.. నీరవ్‌మోదీ లండన్‌లో ఆశ్రయం పొందాడు. ప్రస్తుతం నీరవ్ లండన్‌లోని జైల్లో ఉన్నాడు. వారిని భారత్‌కు తీసుకురావడానికి విదేశాంగ అధికారులు ఆయా దేశాల అధికారులతో చర్చలు జరుపుతున్నారు.

# 'స్టార్టప్ ఇండియా' విప్లవం

### రాబోయే పదేళ్లలో అగ్రగామిగా భారత్

### కంఫర్ట్ జోన్‌లో జీవించే ఆలోచన యువతకు లేదు

### 'నేషనల్ స్టార్టప్ డే' కార్యక్రమంలో ప్రధాని మోదీ



**ఢిల్లీ, జనవరి 16:** రాబోయే పదేళ్లలో స్టార్టప్స్, టెక్ విభాగాల్లో ప్రపంచ అగ్రగామిగా భారత్‌ను నిలపడమే లక్ష్యమని ప్రధాని మోదీ వెల్లడించారు. ఈ లక్ష్యం దిశగా భారతీయ స్టార్టప్‌లు వైవిధ్యంతో, సాహసోపేతంగా పురోగమిస్తాయనే పూర్తి విశ్వాసం తనకు ఉందన్నారు. ప్రస్తుత తరుణంలో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) టెక్నాలజీపై భవిష్యత్ వ్యూహాన్ని కలిగిన దేశాలకే ఎక్కువ ప్రయోజనాలు లభిస్తాయని ఆయన పేర్కొన్నారు. 'నేషనల్ స్టార్టప్ డే' సందర్భంగా శుక్రవారం దిల్లీలోని భారత్ మండపంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ప్రధాని మోదీ ప్రసంగించారు. 2014లో దేశంలో 4 యూనికార్న్ ఉండగా, ఇప్పుడు వాటి సంఖ్య 125కు చేరిందన్నారు. పదేళ్ల క్రితం 500 స్టార్టప్‌లే ఉండగా, ఇప్పుడు వాటి సంఖ్య 2 లక్షలు దాటిందన్నారు. ఒక్క 2025 సంవత్సరంలోనే 44వేల స్టార్టప్‌లు రిజిస్టర్ అయ్యాయని ఆయన తెలిపారు. ప్రస్తుతం ప్రపంచంలో మూడో అతిపెద్ద స్టార్టప్ వ్యవస్థ భారత్‌లోనే ఉందన్నారు. 'నేషనల్ స్టార్టప్ డే' వేడుకకు హాజరైన స్టార్టప్‌ల వ్యవస్థాపకులను చూస్తుంటే, తనకు నవ్య భారత్, వికసిత భారత్ కనిపిస్తోందని మోదీ వ్యాఖ్యానించారు.

### శాలరీని మించి ఆలోచించే వాళ్లను గౌరవిస్తున్నారు!

'గతంలో సొంత వ్యాపారం ప్రారంభించడాన్ని రిస్క్‌గా భావించేవారు. రిస్క్ పేరు చెప్పి యువతను నిరుత్సాహపరిచేవారు. కానీ ఇప్పుడు రిస్క్ తీసుకొని వ్యాపారాలను మొదలుపెట్టడమే భారతీయ యువతకు ప్రధాన పనిగా మారిపోయింది. భారతీయ స్టార్టప్‌ల వ్యవస్థాపకుల అత్యద్భుత విశ్వాసం, గొప్ప ఆశయాలను చూసి నేను మంత్రముగ్ధుడిని అయ్యాను. ఒకప్పుడు సొంత వ్యాపారం పెట్టడం అనేది కెరీర్‌లో చిట్టచివరి ఆప్షన్‌గా ఉండేది. కానీ ఇప్పుడది ఒక ఫ్యాషన్‌గా మారిపోయింది. నెలవారీ శాలరీని మించి ఆలోచించే వాళ్లను ఇప్పుడు అందరూ స్వాగతిస్తున్నారు, గౌరవిస్తున్నారు' అని ప్రధాని మోదీ పేర్కొన్నారు.

### అన్ని రంగాలకు కనెక్టివిటీ

'స్టార్టప్ ఇండియా అనేది ఒక స్కీం మాత్రమే కాదు. దానికి ఇంద్ర ధనుస్సు లాంటి పెద్ద విజన్ ఉంది. కొత్త వ్యాపార అవకాశాలతో దేశంలోని అన్ని రంగాలను కనెక్ట్ చేయడమే దీని లక్ష్యం. భారతీయ స్టార్టప్‌లు తయారీ రంగం, పరిశోధనలపైనా ఫోకస్ పెట్టాల్సిన సమయం వచ్చేసింది. ఈ రోజు చేసే పరిశోధనే రేపటి ఇంటలెక్చువల్ ప్రాపర్టీగా మారుతుంది. స్టార్టప్‌లకు సీడ్ ఫండ్‌ను అందించడానికి మేం చాలా స్కీంలను అమల్లోకి తెచ్చాం. కాలం చెల్లిన రూల్స్ అన్నీ తొలగించాం. స్టార్టప్‌ల వ్యవస్థాపకుల ఐడియాలను మేం బలంగా నమ్మాం. ఈ ఏడాదితో స్టార్టప్ ఇండియా కార్యక్రమం పదేళ్ల ప్రస్థానాన్ని పూర్తి చేసుకుంది. దీనివల్ల మేం వేలాది మందికి కలలు కనే ధైర్యాన్ని ఇచ్చాం. ఎంతోమంది వారి వ్యాపార కలలను సాకారం చేసుకున్నారు. ఈ శుభ సందర్భంగా ప్రతీ ఒక్క స్టార్టప్ వ్యవస్థాపకుడికి నా అభినందనలు' అని ప్రధాని మోదీ తెలిపారు.

# విటమిన్ సప్లిమెంట్స్ ఎప్పుడు పడితే అప్పుడు తీసుకుంటున్నారా?



నేటి కాలంలో విటమిన్ సప్లిమెంట్స్ తీసుకోవడం చాలా సాధారణంగా మారింది. అలసట తగ్గించుకోవడం, బలహీనత పోగొట్టుకోవడం, రోగనిరోధక శక్తి పెంచుకోవడం కోసం చాలా మంది వీటిని వాడుతున్నారు. అయితే, సరైన అవగాహన లేకుండా, ఎప్పుడంటే అప్పుడు సప్లిమెంట్స్ తీసుకోవడం ఆరోగ్యానికి మంచిది కాదని వైద్యులు హెచ్చరిస్తున్నారు. ఆరోగ్య నిపుణుల ప్రకారం.. ప్రతి విటమిన్‌కు ప్రత్యేక లక్షణం ఉంటుంది. అవి తీసుకుని.. సమయం, మోతాదు, విధానం సరైనట్లుగా ఉంటేనే శరీరానికి పూర్తి ప్రయోజనం అందుతుంది. కాబట్టి సప్లిమెంట్లను వాడే ముందు వాటి గురించి సరైన సమాచారం తెలుసుకోవడం చాలా అవసరం.

విటమిన్ సప్లిమెంట్స్ ఎప్పుడు పడితే అప్పుడు తీసుకుంటే శరీరం వాటిని సరిగ్గా గ్రహించదు. దీంతో అవి ఆశించిన ఫలితాన్ని ఇవ్వవు. ఖాళీ కడుపుతో కొన్ని సప్లిమెంట్లు తీసుకుంటే గ్యాస్, అసిడిటీ, కడుపు నొప్పి, వికారం వంటి సమస్యలు రావచ్చు. మరికొన్ని విటమిన్లు ఆహారం తినకుండా తీసుకుంటే ప్రభావం చూపవు. ఎక్కువ మోతాదులో లేదా ఎప్పుడంటే అప్పుడు తీసుకుంటే శరీరంలో విటమిన్లు పేరుకుపోయి తలనొప్పి, వాంతులు, అలసట, నిద్రలేమి వంటి ఇబ్బందులు కలిగే అవకాశం ఉంది. కొన్ని సప్లిమెంట్స్ ఇతర మందులతో కలిసి తీసుకుంటే వాటి ప్రభావాన్ని తగ్గించవచ్చు. దీర్ఘకాలంగా ఇలా వాడితే కాలేయం, మూత్రపిండాలపై కూడా ప్రభావం పడే అవకాశం ఉంది. అందుకే వైద్యుల సలహా లేకుండా విటమిన్ సప్లిమెంట్స్ వాడటం మంచిది కాదు.

### సరైన సమయం ఏది?

- విటమిన్లు తీసుకునే సమయం వాటి రకాన్ని బట్టి మారుతుంది.
- కొన్ని విటమిన్లు ఉదయం ఖాళీ కడుపుతో తీసుకుంటే మంచిది.
- మరికొన్ని భోజనం తర్వాత తీసుకోవాలి.
- కొవ్వులో కరిగే విటమిన్లు (ఏ, డి, ఇ, కె లాంటి వాటిని) భోజనంతో పాటు తీసుకుంటే శరీరం బాగా గ్రహిస్తుంది.
- సప్లిమెంట్లను ఎప్పుడూ నీటితో తీసుకోవాలి. సూచించిన మోతాదుకు మించకూడదు. ఇప్పటికే ఇతర మందులు వాడుతున్నవారు తప్పనిసరిగా డాక్టర్‌ను సంప్రదించిన తర్వాతే సప్లిమెంట్లు తీసుకోవాలి.

### జాగ్రత్తలు

- డాక్టర్ సలహా లేకుండా సప్లిమెంట్లు తీసుకోవద్దు.
- సూచించిన మోతాదుకంటే ఎక్కువ తీసుకోకండి.
- ప్రతిరోజూ ఒకే సమయానికి తీసుకునే అలవాటు పెట్టుకోండి.
- పిల్లలు, వృద్ధుల విషయంలో ప్రత్యేక జాగ్రత్త వహించండి.
- ఏదైనా ఇబ్బంది ఉంటే వెంటనే వైద్యుడిని సంప్రదించండి.



# ఈ పండ్లు తింటే చాలు.. గుండె సమస్యలకు చెక్ పెట్టొచ్చు..

గుండె ఆరోగ్యాన్ని కాపాడుకోవడంలో మనం తీసుకునే ఆహారం ఎంతో ముఖ్యం. కొన్ని రకాల పండ్లు తింటే గుండె ఆరోగ్యానికి చాలా మంచిదని నిపుణులు చెబుతున్నారు. పండ్లు తింటే రక్తపోటును తగ్గించడం, చెడు కొలెస్ట్రాల్‌ను కరిగించడం సహా రక్త నాళాల పనితీరును మెరుగుపరుస్తాయి. పండ్లతో పాటు ఆకు కూరలు, గింజలు, తృణధాన్యాలు వంటివి ఆహారంలో చేర్చుకుంటే గుండె ఆరోగ్యానికి ఎంతో మంచిది.

ఆపిల్: రోజుకు ఒక్క ఆపిల్ తింటే చాలు డాక్టర్ అవసరం ఉండదు అని అంటారు. గుండె విషయంలో అది అక్షర సత్యం. ఆపిల్‌లో పెక్టిన్ అనే ఫైబర్ చెడు కొలెస్ట్రాల్‌ను తగ్గిస్తుంది. ఇందులోని పాలీఫెనాల్స్ రక్తపోటును నియంత్రణలో ఉంచుతాయి.

దానిమ్మ: ఇందులో శక్తివంతమైన యాంటీ ఆక్సిడెంట్స్ రక్తనాళాల్లో కొవ్వు పలకలు పేరుకుపోకుండా చూస్తాయి. రక్త ప్రసరణను మెరుగుపరిచి, ధమనులు గట్టిపడకుండా కాపాడుతాయి.

స్ట్రాబెర్రీ, బ్లూబెర్రీ: ఈ పండ్లలో ఆంథోసైనినస్ ఉంటాయి.. ఇవి రక్తనాళాల వాపును తగ్గించి, గుండె ప్రమాదాలు రాకుండా నివారిస్తాయి.

చెర్రీస్: పుల్లని చెర్రీ, తియ్యని చెర్రీ పండ్లు ఎవైనా తినడానికి చాలా డెలీషియస్‌గా ఉంటాయి. ఇందులో రిచ్ అంతోసియానైన్స్ ఉంటాయి. ఇవి యాంటీ ఆక్సిడెంట్స్‌గా పనిచేస్తాయి. అందువల్ల రక్త నాళాలు ఆరోగ్యంగా ఉంటాయి.

టమాట: ఇందులో ఎక్కువా లైకోపీన్ ఉంటుంది. వారంలో ఐదుసార్ల కంటే ఎక్కువసార్లు తిన్నవారికి గుండె సమస్యలు 26 శాతం తగ్గిందని ఇటీవల జరిగిన అధ్యయనాలు చెబుతున్నాయి. టమాటలో విటమిన్లు, ఖనిజాలు సమృద్ధిగా ఉంటాయి. విటమిన్ సి రోగ నిరోధక శక్తిని పెంచుతుంది.

నారింజ–నిమ్మ: వీటిలో విటమిన్ – సి, ఫైబర్ పుష్కలంగా ఉంటాయి. రక్త నాళాల దృఢత్వాన్ని పెంచి, గుండె జబ్బుల నుంచి రక్షణ కల్పిస్తాయి.

అవకాడో: ఇందులో ఆరోగ్యకరమైన మోనో అన్‌శాచురేటెడ్ కొవ్వులు ఉంటాయి. ఇవి శరీరంలోని చెడు కొలెస్ట్రాల్‌ను తగ్గించి, మంచి కొలెస్ట్రాల్‌ను పెంచుతాయి.

రాస్‌బెర్రీస్: ఈ పండ్లు యాంటీఆక్సిండెట్లు, ఫైబర్‌తో నిండి ఉంటాయి, గుండె ఆరోగ్యం, రోగ నిరోధక శక్తి, జీర్ణక్రియకు మేలు చేస్తాయి. ఇందులో ఉండే పొటాషియం, ఒమేగా – 3 కొవ్వు ఆమ్లాలు గుండె జబ్బులను నివారిస్తాయి.



# గోళ్లు కొరికే అలవాటు ఉందా? ఆరోగ్యానికి పెద్ద దెబ్బ

చాలా మందికి గోళ్లు కొరికే అలవాటు ఉంటుంది. మొదట ఇది చిన్న అలవాటులా అనిపించినా, కాలక్రమేణా ఇది ఆరోగ్యానికి హానికరంగా మారుతుందని వైద్యులు హెచ్చరిస్తున్నారు. ముఖ్యంగా ఒత్తిడి, ఆందోళన, టెన్షన్, బోర్ కొట్టినప్పుడు చాలామంది గోళ్లు కొరకడం ప్రారంభిస్తారు. కానీ ఈ అలవాటు వల్ల అనారోగ్య సమస్యలు వస్తాయని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు.

గోళ్లలో మురికి, బ్యాక్టీరియా, సూక్ష్మక్రిములు ఉంటాయి. వాటిని నోటిలో పెట్టుకోవడం వల్ల అవి నేరుగా శరీరంలోకి ప్రవేశిస్తాయి. దీని కారణంగా నోరు, కడుపు, చర్మానికి సంబంధించిన ఇన్‌ఫెక్షన్ల ప్రమాదం పెరుగుతుంది. అంతేకాదు దంతాలు, చిగుళ్ల ఆరోగ్యం కూడా దెబ్బతింటుంది.

### గోళ్లు కొరకడం వల్ల వచ్చే సమస్యలు..

ఆరోగ్య నిపుణుల ప్రకారం, గోళ్లు కొరకడం వల్ల కడుపు సంబంధిత ఇన్‌ఫెక్షన్లు వచ్చే అవకాశం ఎక్కువ. గోళ్లలోని మురికి, బ్యాక్టీరియా శరీరంలోకి వెళ్లడం వల్ల విరేచనాలు, కడుపు నొప్పి, వాంతులు వంటి సమస్యలు వచ్చే అవకాశం ఉంది. అలాగే నోట్లో పుండ్లు, రక్తస్రావం, దంతాల ఇన్ఫెక్షన్లు కూడా ఏర్పడవచ్చు. నిరంతరం ఇలా చేస్తే దంతాలు అరిగిపోవడం, వంకరగా మారడం వంటి సమస్యలు కూడా ఎదురవుతాయి.

### గోళ్లు కొరికే అలవాటును ఎలా మానుకోవాలి?

ఈ అలవాటును మానాలంటే ముందుగా దాని కారణాన్ని గుర్తించాలి. ఒత్తిడి, టెన్షన్ తగ్గించుకోవడానికి యోగా, ధ్యానం, లోతైన శ్వాస తీసుకోవడం వంటి వ్యాయామాలు చేయాలి. గోళ్లను ఎప్పుడూ చిన్నగా కత్తిరించి ఉంచడం మంచిది. అవసరమైతే కౌన్సిలర్, వైద్యుడి సహాయం తీసుకోవచ్చు. చేతులు, నోటి పరిశుభ్రత పాటించడం చాలా ముఖ్యం. పిల్లలలో ఈ అలవాటు కనిపిస్తే మొదటి నుంచే శ్రద్ధ తీసుకుని సరిదిద్దాలి.

# బీట్‌రూట్‌తో ఎన్ని లాభాలో.. తెలిస్తే అస్సలు వదలరు..

బీట్‌రూట్ ముదురు ఎరుపు రంగులో ఉండే ఒక దుంప కూరగాయ. ఇది పోషకాలతో నిండి ఉంటుంది. ఇందులో విటమిన్ సి, ఫోలేట్, ఐరన్, పొటాషియం, ఫైబర్, యాంటీ ఆక్సిడెంట్లు పుష్కలంగా ఉంటాయి. రోజూ ఒక గ్లాసు బీట్‌రూట్ జ్యూస్ తాగడం వల్ల ఆరోగ్యానికి ఎంతో లాభం ఉంటుందని నిపుణులు చెబుతున్నారు.



### 1. రక్త హీనతకు విరుగుడు

బీట్‌రూట్‌లో ఐరన్ పుష్కలంగా ఉంటుంది. ఇది శరీరంలో ఎర్ర రక్తకణాల ఉత్పత్తిని పెంచి, హిమోగ్లోబిన్ స్థాయిని మెరుగుపరుస్తుంది. రక్త హీనతతో బాధపడేవారికి ఇది గొప్ప వరం అనొచ్చు.

### 2. బీపీ నియంత్రణ

ఇందులో ఉండే సహజసిద్ధమైన నైట్రేట్లు శరీరంలో చేరాక 'నైట్రిక్ ఆక్సైడ్‌గా మారుతాయి. ఇది రక్తనాళాలను వెడల్పు చేసి, రక్త ప్రసరణను సులభతరం చేస్తాయి. తద్వారా అధిక రక్తపోటు తగ్గుతుంది.

### 3. స్టామినా పెరుగుతుంది

ప్రతిరోజూ వ్యాయామం చేసేవారు, జిమ్ కి వెళ్లేవారు జ్యూస్ తాగితే శరీరానికి ఆక్సిజన్ సరఫరా మెరుగుపడుతుంది. ఇది త్వరగా అలసిపోకుండా చూస్తుంది, శక్తిని పెంచుతుంది.

### 4. గుండె ఆరోగ్యానికి

బీట్‌రూట్ శరీరంలోని చెడు కొలెస్ట్రాల్ ను తగ్గించడంలో సహాయపడుతుంది. రక్త ప్రసరణను మెరుగుపరచడం ద్వారా గుండెపోటు రాకుండా కాపాడుతుంది.

### 5. మెరిసే చర్మం

బీట్‌రూట్ రక్తాన్ని శుద్ధి చేస్తుంది. దీని వల్ల ముఖంపై మొటిమలు తగ్గి ప్రకాశవంతంగా, అందంగా మారుతుంది. దీనిలో విటమిన్–సి చర్మం ముడతలు పడకుండా కాపాడుతుంది.

### 6. జీర్ణక్రియ మెరుగుపడుతుంది

ఇందులో ఫైబర్ (పీచు పదార్థం) ఎక్కవగా ఉండటం వల్ల జీర్ణక్రియ సాఫీగా జరుగుతుంది. మలబద్ధకం సమస్య నుంచి ఉపశమనం లభిస్తుంది.

### 7. నొప్పులను తగ్గిస్తుంది:

బీట్‌రూట్ లో బీటాలైన్లు ఉంటాయి. ఇవి శక్తవంతమైన యాంటీఆక్సిడెంట్ల లక్షణాలు కలిగిఉంటాయి. ఇది ఎలాంటి నొప్పులనైనా ఇట్టే తగ్గిస్తాయి.

### 8 కాలేయ ఆరోగ్యం

ఇది కాలేయ ఆరోగ్యానికి ఎంతో సహాయపడుతుంది. బీటాలైన్లు అధిక కొవ్వు పేరుకుపోవడానికి నివారిస్తాయి. బీట్ రూట్ జ్యూస్ తాగటం వల్ల హానికరమైన కొవ్వు పేరుకుపోకుండా మెరుగుపరుస్తుంది.

నేటి సాక్షి TGTEL/25/A1737
కరీంనగర్
శనివారం 17 జనవరి 2026

# మున్సిపల్ఎన్నికలకు ఎలాంటి లోటు పాట్లు ఉండవద్దు.

● జిల్లా కలెక్టర్



**నేటి సాక్షి, జనగాం :** త్వరలో జరగనున్న మున్సిపల్ ఎన్నికల నిర్వహణకు అధికారులు ఏర్పాట్లను సజావుగా చేయాలనీ జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అన్నారు మున్సిపల్ రిజర్వేషన్ ప్రక్రియ పైన శుక్రవారం సంబంధిత అధికారులతో కలెక్టర్ మినీ కాన్ఫరెన్స్ హాల్ లో రివ్యూ తీసుకున్నారు ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ...మున్సిపాలిటీ లో వార్డుల రిజర్వేషన్ పైన ప్రభుత్వం నోటిఫికేషన్ లో తెలిపిన మార్గనిర్దేశకాల ప్రకారం సీట్ల కేటాయింపు జరగాలన్నారు పారదర్శక విధానం ద్వారా స్థానిక సంస్థల ఎన్నికలను నిష్పక్షపాతంగా నిర్వహించాలని కలెక్టర్ సూచించారు

ఈ సమావేశం లో ఆర్డివో లు, మున్సిపల్ కమిషనర్లు తదితరులు పాల్గొన్నారు

# మైనార్టీ రెసిడెన్షియల్ పాఠశాల/కళాశాల ప్రవేశ ప్రచార కర పత్రాల విడుదల



**నేటి సాక్షి, నారాయణపేట:** తెలంగాణ మైనారిటీ రెసిడెన్షియల్ పాఠ శాలలు మరియు జూనియర్ కళాశాలాలో 2026-27 విద్యా సంవత్సరానికి ప్రవేశాల ప్రారంభానికి సంబంధించిన ప్రచార కరపత్రాలను శుక్రవారం జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ కలెక్టరేట్ లోని తన ఛాంబర్ లో విడుదల చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ..నారాయణపేట జిల్లా పరిధిలోగల ఒక బాలుర పాఠశాల, ఒక బాలికల పాఠశాలలో 5వ తరగతి ప్రవేశాలు అన్ని వర్గాలకు అలాగే 6వ 7వ 8వ తరగతులు మైనార్టీ వర్గాలకు మాత్రమే దరఖాస్తుల ఆహ్వానించడం జరుగుతుందని ఆమె తెలిపారు. కళాశాలలు : టీ.జీ.ఎం.ఆర్.జే సి-బాలికలు, మక్తల్ (ఎంపీసీ,బైపీసీ), టీ.జీ.ఎం.ఆర్.జే సి బాలురు, నారాయణపేట (ఎంపీసీ,బైపీసీ), ఇంటర్మీడియట్ మొదటి సంవత్స రంలో ప్రవేశలకు ఫ్రీ ఆన్లైన్ రిజిస్ట్రేషన్ వెబ్ సైట్ : tgmreistelangana.cgg.gov.in ద్వారా లేదా పాఠశాల/ కళాశాలలలో సంప్రదించాలని ఆమె సూచించారు. ఈ కార్యక్రమంలో ఉర్దూ ఆఫీసర్ షమీం , విజిలెన్స్ ఆఫీసర్స్ జమీర్ ఖాన్, మసూద్ , ప్రిన్సిపల్స్ ఛా. జగదీశ్వర్ , ఖాజా మహబూబ్ ఖాన్ , ఎలిజబెత్ రాణి తదితరులు పాల్గొన్నారు.

# నందారం శ్రీనివాస్ గుప్తా పార్థివ దేహానికి నివాళులర్పించిన కొడంగల్ మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్ రెడ్డి



**నేటి సాక్షి, కొడంగల్ మున్సిపల్:** కొడంగల్ మండల్ కాంగ్రెస్ పార్టీ ప్రెసిడెంట్ నందారం ప్రశాంత్ తండ్రి నందారం శ్రీనివాస్ గుప్తా స్వర్గస్తులయ్యారని విషయం తెలుసుకొని వారి పార్థివ దేహానికి నివాళులర్పించిన కోడంగల్ మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్ రెడ్డి. ఈ కార్యక్రమంలో కొడంగల్ మున్సిపల్ తాజా మాజీ కౌన్సిలర్ ఆర్ మధు సుధన్ యాదవ్, బొంరాస్ పేట్ మండల్ బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు కోట్ల యాదగిరి కొడంగల్ మండల్ బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు రుద్రారం దామోదర్ రెడ్డి, బొంరాస్ పేట్ మండల్ పిఏసీఎస్ మాజీ చెర్మన్ విష్ణు వర్ధన్ రెడ్డి, సమన్వయ కమిటీ అధ్యక్షులు మహేందర్ రెడ్డి, బొంరాస్ పేట్ మండల్ వైస్ ఎంపీపీ శేరి నారాయణ రెడ్డి, దౌల్తాబాద్ మాజీ జడ్పీటీసీ పాకిరప్ప, తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు

# బొంబాయ్ మున్సిపల్ ఎన్నికలో ఏ ఐ ఎం ఐ ఎం


**నేటి సాక్షి, బొంబాయి :** దీవీజ ఎన్నికల్లో 32 మంది అభ్యర్థులకు గాను రెండు స్థానాలను గెలుచుకుంది, అభ్యర్థి మెహజాబిన్ ఖాన్ వార్డ్ నంబర్ 134 నుండి గెలుపొందారు ఢ ఛా×వీ×వీ ఖైరున్నిసా అక్బర్ హుస్సేన్ వార్డ్ నంబర్ 145 నుండి గెలిచారు ఢ ఒక స్థానంలో ఆధిక్యంలో ఉన్నారు... శంభాజీనగర్ మున్సిపల్ కార్పొరేషన్‌లో, ఛా×వీ×వీ 116 స్థానాల్లో 16 స్థానాలను గెలుచుకుంది, ముఖ్యమైన పోటీదారులలో ఒకటిగా నిలిచింది, ధూలేలో, పార్టీ 74 మంది సభ్యుల పౌర సంస్థలో ఎనిమిది స్థానాలను గెలుచుకుంది, అమరావతి మున్సిపల్ కార్పొరేషన్‌లో, ఛా×వీ×వీ 87 వార్డుల కార్పొరేషన్‌లో మూడు స్థానాలను గెలుచుకుంది, జల్నాలో, పార్టీ 65 మంది సభ్యుల మున్సిపల్ సంస్థలో రెండు స్థానాలను గెలుచుకుంది, మాలేగావ్ మున్సిపల్ కార్పొరేషన్‌లో, ఛా×వీ×వీ 84 మంది సభ్యుల మున్సిపల్ సంస్థలో నాలుగు స్థానాలను గెలుచుకుంది, పర్భానిలో, పార్టీ 65 మంది సభ్యుల పౌర సంస్థలో ఒక స్థానాన్ని గెలుచుకుంది. దీవీజ ఎన్నికల్లో, ఛా×వీ×వీ ఇప్పటివరకు రెండు స్థానాలను గెలుచుకుంది, 227 సభ్యుల కార్పొరేషన్‌కు కౌంటింగ్ కొనసాగుతున్నందున అధికారిక ట్రెండ్‌లు కూడా పార్టీ రెండు వార్డులలో ముందంజలో ఉన్నట్లు చూపిస్తున్నాయి...

# క్రీడలు సోదర భావాన్ని పెంపొందిస్తాయి




**నేటి సాక్షి, దామరగిద్ద :** నారా యణపేట జిల్లా దామరగిద్ద మండల పరిధిలోని అయ్య వారిపల్లి లో గత మూడు రోజులుగా( డి వై ఎఫ్ ఐ)ఆధ్వ ర్యంలో క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించారు. గెలుపొందిన వారికి బహుమతులు ప్రధానం కార్యక్రమం లో పాల్గొన్న సీపీఎం మండల కార్యదర్శి అంజిలయ్య గౌడ్,దేశాయ్ పల్లి సర్పంచి లాలప్ప,అయ్యవారిపల్లి సర్పంచి అనంతమ్మ మాట్లాడుతూ క్రీడలు శరీరక ధృఢత్వాన్ని మానసిక ఉల్లాసాన్ని సోదర భావాన్ని పెంపొందిస్తాయని అన్నారు. ప్రస్తుత హైటెక్ యుగంలో ప్రజలు పూర్తిగా ఇంటర్నెట్ మెమేకమై మానసిక ఒత్తిడితో కుమిలిపోతున్న ఈ రోజుల్లో గ్రామీణ ప్రాంతాలలో లౌకిక, ప్రజాస్వామ్య ,స్వభావంతో డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో గ్రామీణ క్రీడలను నిర్వహించడం అభినందనీయమని అన్నారు. క్రీడల ద్వారా మానసిక ఉ ల్లాసాన్ని గ్రామంలో పూర్తిగా సోదర భావాన్ని పెంపొందిం చుకొని జన్మనిచ్చిన గ్రామం పై సుదూర ప్రాంతంలో విద్యను అభ్యసిస్తున్న చిన్నారులకు సైతం గ్రామం పై ప్రేమ అభిమానాలు పెరుగుతాయని అన్నారు. ప్రస్తుతం యువత మాదకద్రవ్యాలు, గంజాయి, మద్యం సేవించుకుంటూ చెడలవాట్లకు బానిసలు కాకుండా పండగ సమయంలో కుటుంబ సభ్యులతో ఆనందంగా గడుపుతూ క్రీడలలో పాల్గొంటారని వారన్నారు. ప్రశాంత వాతావరణంలో సోదర భావంతో క్రీడలు నిర్వహించుకోవడం చాల సంతోషమ న్నారు. క్రీడలలో గెలుపు ఓటములు సహజమని ఓటమిని కూడా సంతోషంగా స్వీకరించాలని సూచించారు. కార్యక్రమం లో ఉప సర్పంచులు శ్రీకాంత్ రెడ్డి, మహేందర్, డి వై ఎఫ్ ఐ నాయకులు గోవిందు, నవీన్ సాయి, భీమసేన్,గ్రామ పెద్దలు వెంకటయ్య,బి లాలప్ప,బలవర్ధన్ రెడ్డి, రఘుపతి రెడ్డి, అయ్యాగ్రామాల వార్డు మెంబర్లు రవి హన్మంతు, అంజప్ప, రాజు, తదితరులు పాల్గొన్నారు...

# ముఖ్యమంత్రి పర్యటన నేపథ్యంలో ఖమ్మంలో ట్రాఫిక్ ఆంక్షలు: ట్రాఫిక్ ఏసీపీ



**నేటి సాక్షి, ఖమ్మం:** ఈ నెల 18వ తేదీన తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి పర్యటన నేపథ్యంలో పోలీస్ కమిషనర్ సునీల్ దత్ ఆదేశాల మేరకు ఉదయం 11 గంటల నుండి సాయంత్రం 6:00 గంటల వరకు ఖ మ్మంలో ట్రాఫిక్ మళ్లింపు ఆంక్షలు అమలులో ఉంటాయని ట్రాఫిక్ ఏసిపి శ్రీనివాసులు తెలిపారు. కావున వాహన ప్రయాణికులు ట్రాఫిక్ ఆంక్షల మళ్లింపును దృష్టిలో పెట్టుకుని పోలీసులు సూచించిన ప్రత్యామ్నాయ మార్గాల లో ప్రయాణించి తమ గమ్యస్థానానికి చేరుకోవాల్సిందిగా విజ్ఞప్తి చేశారు. అదేవిధంగా భారీ వాహనాలు, లారీలకు ఇబ్బందులు తలెత్తకుండా.. ట్రాఫిక్ సజావుగా వెళ్లే వరకు హోల్డింగ్ పాయింట్లలో నిలుపుకోవాలని సూచించారు.

ట్రాఫిక్ ఆంక్షల నేపథ్యంలో నగరంలో ట్రాఫిక్ రద్దీ మరింత పెరుగుతున్న దృశ్య నగర ప్రజలు, వాహనదారులు అవసరం ఉంటే తప్ప తమ వాహనాలను రోడ్లపైకి తీసుకురావద్దని ట్రాఫిక్ పోలీసులు విజ్ఞప్తి చేస్తున్నారు.

ట్రాఫిక్ మళ్లింపు మార్గాలు

- ఖమ్మం మీదుగా హైదరాబాద్ వైపు వెళ్లే వాహనాలు రాజమండ్రి- దేవరపల్లి - జంగారెడ్డిగూడెం- అశ్వరావుపేట- సత్తుపల్లి- భద్రాచలం- కొత్తగూడెం - మణుగూరు మీదుగా హైదరాబాద్ వెళ్లే వాహనాలు (కార్లు, చిన్న వాహనాలు మాత్రమే) కల్లూరు మరియు వైరా సోమవరం గ్రామం వద్ద గ్రీన్ ఫీల్డ్ హైవే ఎక్కి కోదుమూరు వద్ద హైవే దిగి అల్లిపురం మీదుగా బోనకల్ రోడ్డు చేరుకొని ధంసలాపురం బ్రిడ్జి దగ్గర నుండి మరల గ్రీన్ ఫీల్డ్ హైవే ఎక్కి హైదరాబాద్ వెళ్ళవలసి ఉంటుంది.
- హైదరాబాద్ నుంచి భద్రాచలం / కొత్తగూడెం వైపు వెళ్లే వాహనాలు
హైదరాబాద్ నుండి భద్రాచలం- కొత్తగూడెం సత్తుపల్లి - అశ్వరావుపేట- -రాజమండ్రి వెళ్ళు వాహనాలు పొన్నెకల్లు వద్ద గ్రీన్ ఫీల్డ్ హైవే మీదుగా వెంకటగిరి క్రాస్ రోడ్ వద్ద హైవే దిగి (కార్లు,చిన్న వాహనాలు మాత్రమే) ప్రకాష్ నగర్, చర్చి కాంపౌండ్, ముస్తఫా నగర్, అల్లిపురం మీదుగా కోదుమూరు వద్ద గ్రీన్ ఫీల్డ్ హైవే బిడ్జి కింద నుండి వందనం మీదుగా కొత్త కలెక్టరేట్ సమీపంలోని వైరా రోడ్డు చేరుకొని భద్రాచలం - రాజమండ్రి వైపు వెళ్ళవలసి ఉంటుంది.
- సత్తుపల్లి / అశ్వరావుపేట నుంచి వరంగల్ వైపు వెళ్లే వాహనాలుసత్తుపల్లి -అశ్వరావుపేట నుంచి వరంగల్ వైపునకు వెళ్లె వాహనాలు ఖమ్మం కలెక్టరేట్ దాటిన తర్వాత ఎస్ఆర్ గార్డెన్ నుంచి రఘునాథపాలెం ఆపిల్ సెంటర్ మీదుగా లింగాల చేరుకొని డోర్నకల్- మహబూబాబాద్ మీదుగా వరంగల్ వెళ్ళవలసి ఉంటుంది.
- ఇల్లందు నుంచి ఖమ్మం పట్టణంలోకి వచ్చే వాహనాలు
ఇల్లందు నుండి ఖమ్మం పట్టణంలోకి వచ్చే వాహనాలు రఘునాధపాలెం ఆపిల్ సెంటర్ నుండి ఎస్సార్ గార్డెన్ వచ్చి గోపాలపురం- గొల్లగూడెం మీదుగా లకారం చేరుకొని ఖమ్మం పట్టణంలోకి వెళ్లవలసి ఉంటుంది.
- వరంగల్ నుంచి ఖమ్మం / సత్తుపల్లి / కొత్తగూడెం వైపు వచ్చే వాహనాలువరంగల్ నుండి సత్తుపల్లి - రాజమండ్రి- కొత్తగూడెం మరియు ఖమ్మం పట్టణం లోకి వచ్చే (కార్లు, చిన్న వాహనాలు మాత్రమే) ఎదులాపురం ఎక్స్ రోడ్ నుంచి వరంగల్ క్రాస్ రోడ్ మీదుగా నాయుడుపేట చేరుకొని అక్కడి నుండి గాంధీ చౌక్ మీదుగా చర్చి కాంపౌండ్ ముస్తఫానగర్- అల్లిపురం కోదుమూరు వద్ద గ్రీన్ ఫీల్డ్ హైవే బిడ్జి కింద నుండి వందనం మీదుగా కొత్త కలెక్టరేట్ సమీపంలోని వైరా రోడ్డు కు వెళ్లవలసి ఉంటుంది.

# అంకిరెడ్డి పల్లి వైన్స్ వద్ద మౌలిక సదుపాయాలు కరువు

● గ్రామస్తులకు కొనసాగుతున్న అసౌకర్యం.





**నేటి సాక్షి, రాయపోల్:** సిద్దిపేట జిల్లా రాయపోల్ మండలం అంకిరెడ్డిపల్లి గ్రామంలోని వైన్స్ వద్ద ఉన్న పర్మిట్ రూంలో మౌలిక సదుపాయాల లేమితో ప్రజలకు ఇబ్బందిగా మారింది. పర్మిట్ రూంలో మద్యం సేవించిన అనంతరం మూత్రశాలల సౌకర్యం లేకపోవడంతో కొందరు రోడ్లపైన,సమీపంలోని రైతుల పొలాల వద్ద మూత్ర విసర్జన చేయాల్సిన పరిస్థితి ఏర్పడుతోంది.దీంతో పరిసర ప్రాంతాల్లో అపరిశుభ్రత నెలకొంటోందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.ముఖ్యంగా మహిళలు, పాదచారులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. అంతేకాకుండా,చేతులు శుభ్రం చేసుకునేందుకు నీటి సదుపాయం లేకపోవడం వల్ల పర్మిట్ రూంకు వచ్చే వారు అసౌకర్యానికి గురవుతున్నారని పేర్కొన్నారు.ఈ పరిస్థితి వల్ల రైతుల పొలాలు కలుషితమవుతున్నాయని,గ్రామ వాతావరణం దెబ్బతింటోందని గ్రామస్తులు వాపోతున్నారు. సంబంధిత అధికారులు స్పందించి వైన్స్ వద్ద మూత్రశాలలు, తాగునీరు,చేతులు కడుక్కునే నీటి సౌకర్యం వంటి మౌలిక వసతులు వెంటనే ఏర్పాటు చేయాలని వారు కోరుతున్నారు

# ఘనంగా సంక్రాంతి సంబరాలు

● ఊరు వాడ సంక్రాంతి పండుగ వాతావరణం..
● రంగవల్లులతో మహిళలు,యువతులు ఉత్సాహం.
● వీధులలో గంగిరెద్దుల విన్యాసాలు,హరిదాసుల కీర్తనలు..







**నేటి సాక్షి, కోస్గి :** మకర సంక్రాంతి పండుగ వేడుకలు ఘన ంగా నిర్వహించుకున్నారు.నారాయణపేట జిల్లా కోస్గి మున్సిపల్ తో పాటు మండల ప్రజలు సంక్రాంతి వేడుకల్లో భాగంగా ఇంటి ముందు రంగు రంగుల ముగ్గులు వేసి,ఉత్సాహంగా గాలి పటాలను ఎగురవేశారు.ఊరూరా మకర సంక్రాంతి పండుగ వేడుకలలో ప్రజలు మునిగిపోయారు. యువతులు,మహిళలు ఇంటింటా ముత్యాల ముగ్గులు,రంగవల్లులు అద్భుతా గొబ్బెమ్మలను ముగ్గులో అలంకరించి నవధాన్యాలతో పూజలు చేసి సంక్రాంతి లక్ష్మికి నైవేద్యంతో నివేదన చేసి ప్రత్యేక పూజలు చేసి లక్ష్మీ దేవిని ఇళ్లలోకి ఆహ్వానించారు. ఇంటిల్లిపాది సంక్రాంతి పండుగను ఘనంగా నిర్వహించుకున్నారు.గ్రామీణ ప్రాంతాల్లో గంగిరెద్దులను,డూడు బసవన్నలను ఇంటింటికి తిప్పుతూ,హరిదాసు కీర్తనలతో పండగ వాతావరణం సందడిగా మారింది. యువకులు గాలి పటాలను ఎగురవేస్తూ పతంగుల పోటీలను జరుపుకున్నారు.గ్రామీణ ప్రాంతాలలో యువత క్రికెట్,వాలీబాల్ పోటీలలో పాల్గొని ఉత్సాహంగా పండగ సంబరాలను జరుపుకున్నారు.అదే విధంగా కోస్గి పట్టణంలో ఏకో ఫ్రెండ్లీ అసోసియేషన్ తరుపున కళాశాల మైదానంలో పతంగుల పోటీలు ఏర్పాటు చేసి విజేతలకు బహుమతులు అందజేశారు.



# రోహిత్‌ను తప్పించడానికి అతనే కారణం..

### భారత మాజీ క్రికెటర్ సంచలన వ్యాఖ్యలు

**ఢిల్లీ:** గతేడాది ఆస్ట్రేలియా టూరుకు ముందు రోహిత్‌ను వన్డే కెప్టెన్‌గా తప్పించి గిల్‌కు పగ్గాలు అప్పగించిన విషయం తెలిసిందే. రోహిత్‌అబశ్రీశ్రీపై వేటు వేయడం వెనుక హెడ్ కోచ్ గౌతమ్ గంభీర్ పాత్ర ఉందని భారత మాజీ క్రికెటర్ మనోజ్ తివారీ ఆరోపించాడు. తాజాగా ఓ జాతీయ మీడియాతో తివారీ మాట్లాడుతూ.. రోహిత్‌ను తప్పించాలని చీఫ్ సెలెక్టర్ అజిత్ అగార్కర్‌అబశ్రీశ్రీను గంభీర్ ప్రేరేపించి ఉండొచ్చన్నాడు. 'రోహిత్‌ను తప్పించడానికి బలమైన కారణం ఏంటో నాకు తెలియదు. అగార్కర్ కఠినమైన నిర్ణయాలు తీసుకోవడానికి వెనుకాడడు. అయితే, 'అతని భుజాలపై నుంచి తుపాకీ పేల్చడానికి అతన్ని మరొకరు ప్రభావితం చేశారా?'అన్నది కూడా ఆలోచించాలి. తెర వెనుక చాలా జరుగుతాయి. కోచ్ అభిప్రాయం తీసుకోకుండా చీఫ్ సెలెక్టర్ ఇలాంటి నిర్ణయం తీసుకోరు. కాబట్టి, రోహిత్ విషయంలో ఇద్దరూ బాధ్యులే.'అని తివారీ తెలిపాడు. బీసీసీఐ మాజీ సెక్రెటరీ, ఐసీసీ చైర్మన్ జై షా.. రోహిత్‌ను తప్పించడాన్ని ఆపి ఉండాల్సిందని తివారీ అభిప్రాయపడ్డాడు.

# బంగ్లాదేశ్‌కు ఐసీసీ బృందం

### వరల్డ్‌కప్ మ్యాచ్‌ల అనిశ్చితికి తెరపడేనా?



**ఢిల్లీ, జనవరి 16** టీ20 ప్రపంచకప్ మ్యాచ్‌లను భారత్ నుంచి తలరించాలనే విషయమై బంగ్లాదేశ్ క్రికెట్ బోర్డు (బీసీబీ) బెట్టు వీడడం లేదు. ఇదివరకే షెడ్యూల్ ప్రకటించినందున నిర్ణయాన్ని సమీక్షించుకోవాలని అంతర్జాతీయ క్రికెట్ మండలి (ఐసీసీ) కోరినా బంగ్లా బోర్డు ససేమిరా అంటోంది. ఈ నేపథ్యంలో కొన్ని రోజులుగా నెలకొన్న అనిశ్చితికి తెరదించేందుకు ఐసీసీ స్వయంగా రంగంలోకి దిగనున్నది. చివరి ప్రయత్నింగా ఇద్దరు సీనియర్ ప్రతినిధులను బంగ్లా దేశ్ బోర్డు సభ్యులతో చర్చించేందుకు పంపించనుంది. భారత్, శ్రీలంక వేదికగా ఫిబ్రవరి 7 నుంచి టీ20 ప్రపంచకప్ షురూ కానున్నది. ఇప్పటికే షెడ్యూల్ ప్రకటించిన ఐసీసీ.. వేదికలను కూడా ఖరారు చేసింది. కానీ, బంగ్లాదేశ్ బోర్డు మాత్రం తమ జట్టును భారత్‌కు పంపించబోమని భీష్మించుకుంది. దాంతో, ఆ దేశ బోర్డుతో చర్చలు మొదలెట్టింది ఐసీసీ. భద్రతా కారణాలరీత్యా ఇండియాలో ఆడబోమనే నిర్ణయంపై పునరాలోచన చేయాలని వీడియో కాల్‌లో కోరినప్పటికీ బంగ్లా బోర్డు 'అదేం కుదరదు' అంటోంది. అందుకని ఇద్దరు సీనియర్ ప్రతినిధులను ఆ దేశానికి పంపి.. వారికి భరోసా కల్పించాలని ఐసీసీ భావిస్తోంది. ప్రపంచ క్రికెట్‌లో బంగ్లాదేశ్‌ను తాము వేరుగా చూడబోమనే నమ్మకాన్ని వారికి కలిగించి.. భారత్‌లో వరల్డ్‌కప్ ఆడేందుకు ఒప్పించనుంది.

#### ఇండియాలో కాకుండా..

బంగ్లాదేశ్‌లో ఈమధ్య హిందువుల హత్య ప్రభావం చివరకు టీ20 ప్రపంచకప్‌పై పడింది. ఐపీఎల్ వేలంలో బంగ్లాదేశ్ పేసర్ ముస్తాఫిజుర్ రెహ్మాన్ ను కొనడంపై విమర్శలు వెల్లువెత్తడంతో.. చివరకు ముస్తాఫిజుర్‌పై వేటు పడింది. దాంతో, ఒక్క ఆటగాడికే భద్రత కల్పించలేని బీసీసీఐ ప్రపంచకప్‌లో మా జట్టుకు, కోచింగ్ సిబ్బందికి, అభిమానులకు రక్షణ ఇస్తుందనే నమ్మకం మాకు లేదని బంగ్లా బోర్డు అంటోంది. ఇదే కారణంతో వరల్డ్‌కప్ మ్యాచ్‌లను భారత్ నుంచి తరలించాలని ఐసీసీకి లేఖ రాసింది. అప్పటినుంచి బంగ్లా జట్టు మ్యాచ్‌లపై అనిశ్చితి నెలకొంది. ఇండియాలో కాకుండా ఎక్కడమైనా తాము ప్రపంచకప్ మ్యాచ్‌లు ఆడుతామని ఐసీసీతో వీడియో కాల్‌లో ఆ దేశ బోర్డు పునరుద్ఘాటించింది. ప్రపంచకప్ షెడ్యూల్ ప్రకారం ఫిబ్రవరి 7న ఈడెన్ గార్డెన్స్‌లో వెస్టిండీస్‌తో బంగ్లా తలపడాలి.



# చిన్నస్వామి స్టేడియంలో మ్యాచ్‌లు..

### ఆర్సీబీ సంచలన లేఖ

**బెంగళూరు:** ఐపీఎల్ 2026 టోర్నమెంట్ నేపథ్యంలో రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు యాజమాన్యం కీలక నిర్ణయం తీసుకుంది. చిన్నస్వామి స్టేడియంలో 300 నుంచి 350 వరకు ఏఐ ఆధారిత కెమెరాలను ఏర్పాటు చేయాలని బెంగళూరు కోరుతోంది. ఈ మేరకు కర్ణాటక రాష్ట్ర క్రికెట్ అసోసియేషన్ కు బహిరంగ లేఖ రాసింది బెంగళూరు జట్టు యాజమాన్యం. 2025 ఐపీఎల్ సమయంలో తొక్కిసలాట జరిగి 11మంది అభిమానులు మరణించారు. ఇలాంటి నేపథ్యంలో అలాంటి సంఘటనలు జరగకుండా ఉండేందుకు కెమెరాలు ఏర్పాటు చేయాలని కోరిందట బెంగళూరు. అలా కెమెరాలు ఏర్పాటు చేస్తేనే వచ్చే సీజన్ లో చిన్నస్వామిలో మ్యాచ్ లు ఆడతామని పేర్కొందట. కెమెరాలు ఉంటే ప్రమాదాలను నివారించవచ్చని స్పష్టం చేసిందట. అయితే దీనిపై కర్ణాటక రాష్ట్ర క్రికెట్ అసోసియేషన్ సానుకూలంగా స్పందించినట్లు తెలుస్తోంది.

# 9 సిక్సర్లతో విధ్వంసం

### స్టీవ్ స్మిత్ తన బ్యాటింగ్

**ఢిల్లీ:** బిగ్ బాష్ లీగ్ 37వ మ్యాచ్‌లో సిడ్నీ సిక్సర్స్, సిడ్నీ థండర్ జట్లు తలపడ్డాయి. తొలుత బ్యాటింగ్ చేసిన సిడ్నీ థండర్ నిర్ణీత 20 ఓవర్లలో భారీ స్కోరు సాధించింది. కెప్టెన్ డేవిడ్ వార్నర్ ఆకాశమే హద్దుగా చెలరేగి కేవలం 58 బంతుల్లోనే 110 పరుగులు చేసి అజేయంగా నిలిచాడు. దీంతో థండర్ జట్టు 189 పరుగుల భారీ లక్ష్యాన్ని సిక్సర్స్ ముందు ఉంచింది. 42 బంతుల్లోనే సెంచరీ.. 190 పరుగుల లక్ష్యంతో బరిలోకి దిగిన సిడ్నీ సిక్సర్స్‌కు స్టీవ్ స్మిత్ కనీవినీ ఎరుగని ఆరంభాన్ని ఇచ్చాడు. మొదటి బంతి నుంచే బౌలర్లపై విరుచుకుపడిన స్మిత్, కేవలం 42 బంతుల్లోనే శతకాన్ని పూర్తి చేసుకున్నాడు. ఈ ఇన్నింగ్స్‌లో స్మిత్ మొత్తం 5 ఫోర్లు, 9 భారీ సిక్సర్లు బాదాడు. అతని స్ట్రైక్ రేట్ 238.09 గా నమోదు కావడం విశేషం. ఈ మ్యాచ్‌లో హైలైట్ ఏంటంటే.. స్మిత్ ఇన్నింగ్స్ 12వ ఓవర్‌లో ఏకంగా 32 పరుగులు పిండుకున్నాడు. ఆ ఓవర్‌లో వం-సగా 4 సిక్సర్లు బాదిన స్మిత్, ఆ తర్వాత ఫోర్ కొట్టాడు. నో బాల్, వైడ్ రూపంలో వచ్చిన పరుగులతో కలిపి ఆ ఓవర్ దీదీ చరిత్రలోనే అత్యంత ఖరీదైన ఓవర్లలో ఒకటిగా నిలిచింది.మరోవైపు సిడ్నీ సిక్సర్స్ తరపున ఆడుతున్న పాకిస్థాన్ స్టార్ బ్యాటర్ బాబర్ ఆజం నిలకడగా ఆడినప్పటికీ, వేగంగా పరుగులు రాబట్టలేకపోయాడు. 39 బంతుల్లో 47 పరుగులు చేసిన బాబర్, నాథన్ మెక్‌ఆండ్రూ బౌలింగ్‌లో క్లీన్ బౌల్డ్ అయ్యాడు. స్మిత్ సునామీ ముందు బాబర్ ఇన్నింగ్స్ వెలవెలబోయింది. స్మిత్ విధ్వంసంతో సిడ్నీ సిక్సర్స్ జట్టు మరో 16 బంతులు మిగిలి ఉండగానే 190 పరుగుల లక్ష్యాన్ని ఛేదించి 5 వికెట్ల తేడాతో విజయం సాధించింది. ఈ విజయంతో సిక్సర్స్ పాయింట్ల పట్టికలో తమ స్థానాన్ని మరింత మెరుగుపరుచుకుంది. వార్నర్ సెంచరీ వృధా అయినప్పటికీ, స్మిత్ వీరబాదుడు ఈ మ్యాచ్‌కే హైలైట్‌గా నిలిచింది.

# రాధా యాదవ్ అర్ధశతకం



**నవీ ముంబై:** మహిళల ప్రిమియర్ లీగ్‌లో భాగంగా గుజరాత్‌తో జరుగుతున్న మ్యాచ్‌లో బెంగళూరు బ్యాటింగ్ ముగిసింది. టాస్ ఓడి బ్యాటింగ్‌కు దిగిన ఆర్సీబీ నిర్ణీత 20 ఓవర్లలో 7 వికెట్లు కోల్పోయి 182 పరుగులు చేసింది. టాప్ ఆర్డర్ విఫలమైనా రాధా యాదవ్(66) అర్ధశతకంతో ఆకట్టుకుంది. రాత్రి 11 గంటల వరకు ఉన్న సమాచారం మేరకు.. రిచా ఘోష్ (44) రాణించగా.. చివర్లో క్లర్క్(26) మెరుపు ఇన్నింగ్స్ ఆడింది. హారిస్(17), కెప్టెన్ స్మృతి మంధాన(5), హేమలత(4), గౌతమి నాయక్(9), అరుంధతి(2లి), శ్రేయంక(0లి) పరుగులు చేశారు. గుజరాత్ బౌలర్లలో సోఫీ 3, కశ్వీ గౌతమ్ 2 వికెట్లు తీయగా.. రేణుక, జార్జియా చెరో వికెట్ పడగొట్టారు.



# తిలక్ స్థానంలో డేంజరస్ బ్యాటర్

### కివీస్‌తో టీ20 సిరీస్‌అబశ్రీశ్రీకు ఎంపిక చేసిన సెలెక్టర్లు

**న్యూ ఢిల్లీ:** భారత స్టార్ బ్యాటర్ శ్రేయస్ అయ్యర్ రెండేళ్ల తర్వాత తిరిగి టీ20 జట్టులోకి పునరాగమనం చేయబోతున్నాడు. ఇదే నెలలో న్యూజిలాండ్‌తో జరిగే టీ20 సిరీస్‌అబశ్రీశ్రీతో రీఎంట్రీ ఇవ్వనున్నాడు. డిసెంబర్ 20నే కివీస్‌తో టీ20 సిరీస్‌కు భారత జట్టును బీసీసీఐ ప్రకటించిన విషయం తెలిసిందే. అయితే, ఆ జట్టులో భాగమైన తెలుగు కుర్రాడు తిలక్ వర్మ సర్జరీ కారణంగా తొలి మూడు టీ20లకు దూరమైన విషయం తెలిసిందే. తిలక్ స్థానంలో సెలెక్టర్లు తాజాగా శ్రేయస్ అయ్యర్‌ను ఎంపిక చేశారు. అయ్యర్ తొలి మూడు టీ20లకు సెలెక్ట్ చేసినట్టు బోర్డు శుక్రవారం తెలిపింది. మిగతా రెండు మ్యాచ్‌లకు కూడా తిలక్ అందుబాటులో లేకపోతే అయ్యరే కొనసాగే అవకాశాలు ఉంటాయి. అయ్యర్ చివరిసారిగా 2023 డిసెంబర్‌లో భారత్ తరపున టీ20 మ్యాచ్ ఆడాడు. మరోవైపు, ఆల్‌రౌండర్ వాషింగ్టన్ సుందర్ గాయం కారణంగా టీ20 సిరీస్ మొత్తానికి దూరమయ్యాడు. కివీస్‌తో తొలి వన్డేలో బౌలింగ్ చేసేటప్పుడు పక్కటెముక కింది భాగంలో అసౌకర్యానికి గురయ్యాడు. స్కానింగ్‌లో సైడ్ స్ట్రెయిన్ ఉన్నట్టు నిర్ధారణ అయ్యిందని, కొన్ని రోజులపాటు అతనికి వైద్యులు విశ్రాంతి సూచించారని బోర్డు తెలిపింది. ఇప్పటికే సుందర్ వన్డే సిరీస్‌అబశ్రీశ్రీకు దూరమైన విషయం తెలిసిందే. ఇప్పుడు టీ20 సిరీస్‌కు కూడా అందుబాటులో ఉండటం లేదని బోర్డు పేర్కొంది. అతని స్థానంలో టీ20 జట్టులోకి స్పిన్నర్ రవి బిష్ణోయ్‌ను తీసుకున్నట్టు వెల్లడించింది. భారత జట్టు ప్రస్తుతం న్యూజిలాండ్‌తో వన్డే సిరీస్ ఆడుతోంది. తొలి రెండు వన్డేల్లో ఇరు జట్లు చెరోటి గెలవగా.. నిర్ణయాత్మక మూడో మ్యాచ్ ఆదివారం జరగనుంది. వన్డే సిరీస్ ముగిసిన వెంటనే ఐదు టీ20 సిరీస్ ప్రారంభంకానుంది. నాగ్‌పూర్‌లో తొలి టీ20 జరగనుంది.


# అంధుల క్రికెట్‌జట్టు కెప్టెన్ దీపికకు అరుదైన గౌరవం

### రాష్ట్రపతి కార్యాలయం నుంచి పిలుపు



**ఢిల్లీ:** భారత మహిళా అంధుల క్రికెట్ జట్టు కెప్టెన్, తెలుగు తేజం దీపికకు అరుదైన గౌరవం దక్కింది. దేశ రాజధాని ఢిల్లీలో గణతంత్ర దినోత్సవ వేడుకలకు ప్రత్యేక అతిథిగా హాజరు కావాలని భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్మ ఆమెను ఆహ్వానించారు. శ్రీసత్యసాయి జిల్లా అమరాపురం మండల పరిధిలోని తంబాలహట్టి గ్రామానికి చెందిన దీపిక, అంధత్వాన్ని జయించి క్రికెట్ రంగంలో తనకంటూ ఒక ప్రత్యేక గుర్తింపు సంపాదించుకుంది. ఇటీవల జరిగిన మహిళా అంధుల టీ-20 ప్రపంచకప్ లో భారత జట్టును అద్భుతంగా నడిపించి, భారత్‌ను విజేతగా నిలబెట్టడంలో ఆమె కీలక పాత్ర పోషించారు. ఈ మేరకు ప్రెసిడెంట్ ఆఫీసు నుంచి పంపిన అధికారిక ఆహ్వాన పత్రికను తపాల శాఖ అధికారులు స్వయంగా దీపిక స్వగ్రామానికి వెళ్లి ఆమెకు అందజేశారు. క్రీడల్లో ఆమె కనబరిచిన అంకితభావం, పట్టుదలకు గుర్తింపుగా ఈ గౌరవం దక్కిందని పలువురు ప్రశంసల జల్లు కురిపించారు. ఈ సందర్భంగా దీపిక మాట్లాడుతూ.. దేశ ప్రథమ పౌరురాలి నుంచి పిలుపు రావడం నా జీవితంలో మర్చిపోలేని అనుభూతి అని అన్నారు. ఢిల్లీలో జరిగే గణతంత్ర వేడుకలను స్వయంగా వీక్షించే అవకాశం లభించడం లక్కీగా భావిస్తున్నానని పేర్కొన్నారు. ఈ అరుదైన గౌరవం నాపై మరింత బాధ్యతను పెంచిందని దీపిక కామెంట్ చేశారు.

# అఫ్ఘానిస్తాన్‌కు భారీ షాక్




**ఢిల్లీ, జనవరి 16 :** టీ20 ప్రపంచకప్-2026కు ముందు అఫ్ఘానిస్తాన్‌కు గట్టి ఎదురు దెబ్బ తగిలింది. ఆ జట్టు స్టార్ పేసర్ నవీన్ ఉల్ హక్ గాయం కారణగా ఈ మెగా టోర్నీ నుంచి తప్పుకొన్నాడు. నవీన్ గత కొంతకాలంగా భుజం నొప్పితో బాధపడుతున్నాడు. అయితే వరల్డ్‌కప్ సమయానికి అతడు కోలుకుంటాడని జట్టులో సెలెక్టర్లు ఛాన్స్ ఇచ్చారు. కానీ అతడి గాయం తీవ్రత మరింత ఎక్కువైనట్లు తెలుస్తోంది. దీంతో అతడు నెలాఖరులో తన గాయానికి శస్త్రచికిత్స చేయించుకోనున్నట్లు సమాచారం. ఈ కారణంతోనే వరల్డ్‌కప్‌తో పాటు వెస్టిండీస్‌తో టీ20 సిరీస్‌కు అతడు దూరమయ్యాడు. అతడు పూర్తిగా కోలుకోవడానికి మరి కొన్ని నెలల పట్టనున్నట్లు అఫ్గాన్ క్రికెట్ వర్గాలు వెల్లడించాయి. ఈ రైట్ ఆర్మ్ పేసర్ దాదాపు ఏడాది నుంచి జాతీయ జట్టు తరపున ఒక్క మ్యాచ్ కూడా ఆడలేదు. ఆసియాకప్-2025కు కూడా దూరంగా ఉన్నాడు. కాగా నవీన్ స్దానంలో ఇంకా అధికారికంగా ఎవరినీ ఆఫ్ఘనిస్తాన్ క్రికెట్ బోర్డు ప్రకటించలేదు. రిజర్వ్ ఆటగాళ్లుగా ఉన్న జియా ఉర్ రెహ్మాన్ షరీఫీ, అల్లా గజన్ఫర్ లేదా ఇజాజ్ అహ్మద్‌జాయ్‌లలో ఒకరు ప్రధాన జట్టులోకి వచ్చే అవకాశముంది.

#### టీ20 ప్రపంచ కప్ 2026కు అఫ్గాన్ జట్టు:

రషీద్ ఖాన్ (కెప్టెన్), నూర్ అహ్మద్, అబ్దుల్లా అహ్మద్‌జాయ్, సెడిఖుల్లా అటల్, ఫజల్‌హాక్ ఫరూఖీ, రహ్మానుల్లా గుర్బాజ్, మహ్మద్ ఇషాక్, షాహిదుల్లా కమల్, మహ్మద్ నబీ, గుల్బాదిన్ నాయబ్, అజ్మతుల్లా, రహ్మానులీ, రహ్మతుల్లా, ఉమర్‌జాయి, జద్రాన్. రిజర్వ్‌లు: అల్లా ఘజన్‌ఫర్, ఇజాజ్ అహ్మద్‌జాయ్ మరియు జియా ఉర్ రెహ్మాన్ షరీఫీ

నేటి సాక్షి
TGTEL/25/A1737
కరీంనగర్ | శనివారం 17 జనవరి 2026




## పూరి-సేతుపతి మూవీ టైటిల్
# స్లమ్ డాగ్

విజయ్ సేతుపతి -పూరి జగన్నాథ్ కాంబోలో రానున్న సినిమా టైటిల్ ఖరారయ్యింది. ఇప్పటివరకూ 'పూరి సేతుపతి'గా ప్రచారంలో ఉన్న ఈ సినిమా టైటిల్‌ను తాజాగా ప్రకటించారు. ఈ చిత్రానికి 'స్లమ్ డాగ్' అనే పేరు ఖరారు చేశారు. '33 టెంపుల్ రోడ్' అనేది ఉపశీర్షిక. టైటిల్ పోస్టర్‌లో విజయ్ సేతుపతి ఆసక్తికర లుక్‌లో కనిపించారు. చేతిలో కత్తి పట్టుకొని కళ్లజోడుతో పవర్‌ఫుల్‌గా ఉన్నారు. ఈ పోస్టర్‌ను పంచుకున్న టీమ్ ఆసక్తికర క్యాప్షన్‌ను షేర్ చేసింది. 'మురికివాడల నుంచి ఎవరూ తట్టుకోలేని తుపాను వస్తుంది.. అది చాలా భయంకరంగా ఉంటుంది' అనే క్యాప్షన్ ఇందులో విజయ్ పాత్ర తీరును తెలిపేలా ఉంది. ఎన్నో రోజులుగా ఈ సినిమాకు రకరకాల టైటిల్స్ వినిపించాయి. ఇప్పుడు వాటికి చెక్ పెడుతూ 'స్లమ్ డాగ్'ను అధికారికంగా ప్రకటించారు. గతేడాది జులై మొదటివారంలో ఈ సినిమా షూటింగ్ ప్రారంభించి ఐదు నెలల్లోనే కంప్లీట్ చేసేశారు. పాన్ ఇండియా స్థాయిలో ఇది విడుదల కానుంది. సంయుక్త కథానాయికగా నటించారు. టబు (ఓజీశిబీ), విజయ్‌కుమార్ కీలక పాత్రలు పోషించారు. దేశవ్యాప్తంగా ఉన్న ప్రేక్షకుల్ని అలరించడమే లక్ష్యంగా ఓ వినూత్న కథాంశంతో ఈ చిత్రం ముస్తాబైంది. విజయ్ సేతుపతి ఇందులో మునుపెన్నడూ చేయని విభిన్నమైన పాత్రలో కనిపించనున్నారు.

## 70 ఏళ్ల వయసులో ఇంత ఎనర్జీ ఎక్కడిది
# ప్రసాదం

### ఓ అభిమాని చిలిపి.. కొంటె ప్రశ్నలతో లేఖ



మెగాస్టార్ చిరంజీవి ప్రధాన పాత్రలో తెరకెక్కిన తాజా చిత్రం 'మన శంకర వరప్రసాద్ గారు' సంక్రాంతి సందర్భంగా జనవరి 12న ప్రేక్షకుల ముందుకు వచ్చి భారీ విజయాన్ని అందుకుంది. ఫ్యామిలీ ఆడియన్స్‌తో పాటు మెగా అభిమానులను కూడా ఈ సినిమా విశేషంగా ఆకట్టుకుంది. ముఖ్యంగా చాలా కాలం తర్వాత చిరంజీవి క్లాసిక్ స్టైల్, వింటేజ్ ఛార్మ్‌తో కనిపించడం అభిమానులకు పెద్ద పండుగగా మారింది. ఈ సినిమా విజయోత్సాహం మధ్య ఒక అభిమాని చేసిన ఎమోషనల్ ఎక్స్‌ప్రెషన్ ఇప్పుడు సోషల్ మీడియాలో హాట్ టాపిక్‌గా మారింది. మెగాస్టార్ సినిమాలతో తన బాల్యం, యవనాన్ని గుర్తు చేసుకుంటూ ఓ వీరాభిమాని చిరంజీవికి ఓ లేఖ రాశాడు. ఆ లేఖలో చిరంజీవి సినిమాలు తన జీవితానికి ఇచ్చిన ప్రేరణ, కుటుంబంతో కలిసి థియేటర్లలో చూసిన అనుభవాలు, అభిమానిగా ఎదిగిన ప్రయాణాన్ని భావోద్వేగంగా వివరించాడు.

### ఓయ్ ప్రసాదు? ఇదుగో నిన్నే..

'నిన్నేనయ్యా ప్రసాదూ. అసలు నువ్వేం చేస్తున్నావో నీకైనా అర్థమవుతుందా? ఏడు పదుల వయసులో జనాలు ఎంఆర్‌ఐ స్కాన్లు, ఎక్స్ రేలు, రక్త పరీక్షలు, డయాలసిస్ అంటూ డాక్టర్ల చుట్టూ ప్రదక్షిణలు చేస్తున్న కాలంలో హుక్కు స్టెప్పు హుక్కు స్టెప్పు అంటూ డ్యాన్సులు వేసి ఎవరిని రెచ్చగొడదామని నీ ప్లాన్. అసలు నాకొకటి అర్థం కాక అడుగుతాను. చిన్నప్పుడు యముడికి మొగుడు పాటను బ్లాక్ అండ్ వైట్ టీవీలో గుడ్లప్పగించి చూస్తుంటే మా నాన్న భుజం మీద చరిచి చెప్పేవాడు ఒంట్లో స్ప్రింగులు ఉన్నోడే చిరంజీవి అని'. అప్పుడర్థమయ్యేది కాదు. చెడ్డీలకు బటన్లు ఊడిపోతే పిన్లు పెట్టుకుని స్కూలుకు పరిగెత్తే మధ్య తరగతి జీవితాల్లో బ్లాక్ టికెట్లు కొనే వైరస్ తెచ్చింది నీ గ్యాంగ్ లీడర్, ఘరానా మొగుడు సినిమాలే. క్లాసులో బెంచీల మీద నీ డైలాగులు అప్పజెబుతూ టీచర్ కు దొరికిపోతే వీపు మీద కర్ర దెబ్బలు ఎందుకు నొప్పనిపించలేదో తెలుసా? బోలో బోలో బోలో రాణి క్యా చాహీయే అంటూ నువ్వు ఖాకీ కోటుని ఎగరేసి, తిరగేసి డాన్సు చేయడం గుర్తుకు వస్తే మాస్టారి బెత్తం దెబ్బ ఒక లెక్కా' 'సరే చిన్నప్పటి ముచ్చట్లు ఇప్పుడెందుకులే ప్రసాదు విషయానికి వద్దాం. ముందు ఒక మాట చెప్తా గుర్తు పెట్టుకో. నీ మనవళ్లు మనవరాళ్లతో ఆడుకుంటున్న వీడియోలు ఆడియోలు మాకు చూపెట్టకు. వాళ్ళు నిన్ను తాత అంటే ఒప్పుకునే పరిస్థితిలో మేం లేం. ఎందుకంటే నువ్వు మాకెప్పటికీ కాళీవి, ఆటో జానీవి, రాజువి, ఇప్పుడీ ప్రసాదువి. అంతే నో డిబేట్. శశిరేఖతో ప్రేమలో పడే సీన్లలో నీలో ఆ పెళ్లి కాని కళని మొహంలోకి ఎలా తీసుకొచ్చావో ఎంత రాకెట్ సైన్స్ చదివినవాడైనా చెప్పలేడు. నా పందెం పది వేలు. అమాయకత్వం, తింగరితనం కలగలసి నీ టైమింగ్ లో ప్రేక్షకులు మునకలు వేస్తుంటే ఒక ఇంటెలిజెంట్ సెక్యూరిటీ ఆఫీసర్ ఇంత సిల్లీగా ఉంటాడానే లాజిక్ మాకెందుకు గుర్తుకు వస్తుంది చెప్పు. గ్రేసుకే బాసులా ఒళ్ళు వయ్యారంగా తిప్పుతూ పక్కన నయనతార ఉన్న సంగతే మర్చిపోయేలా చేస్తే ఇద్దరి మధ్యా వయసు వ్యత్యాసాన్ని ఎలా గుర్తిస్తాం. అంత చిన్న పిల్లలు ఈ పెద్దాయన ప్రసాద్ కొడుకు కూతురాని నా కొడుక్కు అనిపించలేదంటే దాన్ని స్క్రీన్ ప్రెజెన్స్ అనాలా లేక మాస్ భాషలో దొంగ సచ్చినోడు అనాలా నాకైతే అర్థం కాలేదు' అంటూ లేఖను కొనసాగించాడు.



# శివాజీ చేసిన వ్యాఖ్యలు తప్పే

### నటుడు హర్షవర్ధన్ కామెంట్స్

స్వేచ్ఛలో దుస్తులు భాగం.. కానీ, దుస్తులు మాత్రమే స్వేచ్ఛ కాదన్నారు నటుడు హర్షవర్ధన్. కొన్ని రోజులుగా ఇండస్ట్రీలో హాట్ టాపిక్‌గా మారిన శివాజీ కామెంట్స్‌పై ఆయన ఇటీవల ఒక ఇంటర్వ్యూలో మాట్లాడారు. ప్రస్తుతం హర్ష కామెంట్స్ సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. సున్నితమైన విషయాన్ని బాగా వివరించారంటూ ఆయన్ను నెటిజన్లు సపోర్ట్ చేస్తున్నారు.'దొంగల మనసు మార్చే కన్నా.. ఇంటికి తాళం వేసుకోవడం ఉత్తమం. అది నా చేతిలో ఉన్న పని. నా ఇంట్లో వాళ్లకు జాగ్రత్తగా ఉండండి అని చెప్పడం నాకు సులభం. అంతేకానీ, దొంగల్లారా ఆలోచించండి.. నేను లేని సమయంలో ఒంటరిగా ఉన్న నా వాళ్లపై దాడి చేయకండి అని దొంగలకు చెప్పడం కష్టం. గత కొన్ని రోజులుగా సాగుతోన్న అంశంపై ఆలోచిస్తే ఒక విషయం అర్థమవుతుంది. రెండు టాపిక్‌లను ఎప్పుడూ కలపకూడదు. స్వేచ్ఛ గురించి మాట్లాడితే దానిమీదే ఫోకస్ చేయాలి.. దుస్తుల గురించి అయితే వాటి గురించే మాట్లాడాలి. మంచి ఉద్దేశంతో ఏదైనా చెప్పాలనుకున్నప్పుడు మాట్లాడేతీరు సరిగ్గా లేకపోతే వాళ్లు శివాజీ, అనసూయలు అవుతారు. శివాజీ మాట్లాడిన తీరు మాత్రమే తప్పు.. స్వేచ్ఛ అనే దానిలో చాలా రకాలు ఉంటాయి. కేవలం మోడ్రన్ దుస్తులు ధరించడం మాత్రమే స్వేచ్ఛ కాదు. వాటి గురించి మాట్లాడే సమయంలో స్వేచ్ఛ అనే పదాన్ని వాడకూడదు. మనం ఉంటున్న ప్రదేశాన్ని బట్టి కూడా మన డ్రెస్సింగ్ ఆధారపడి ఉంటుంది అని హర్షవర్ధన్ చెప్పారు.

# ఆగని ధురంధరన్ దూకుడు

### 15న ఒక్కరోజే మూడుకోట్ల వసూళ్లు



రణ్‌వీర్ సింగ్ ప్రధాన పాత్రలో తెరకెక్కిన స్పై యాక్షన్ థ్రిల్లర్ ధురంధర్ బాక్సాఫీస్ వద్ద తన జోరు ఇంకా తగ్గించలేదు. విడుదలై ఆరు వారాలు పూర్తయినా, ఈ సినిమా కలెక్షన్ల పరంగా రోజుకో కొత్త రికార్డును నమోదు చేస్తూ ఇండియన్ సినీ పరిశ్రమలో అరుదైన ఘనతలు సాధిస్తోంది. ముఖ్యంగా విడుదలైన 42వ రోజున భారీ వసూళ్లు రాబట్టి సినీ విశ్లేషకులను ఆశ్చర్యానికి గురిచేసింది. ఇండియన్ సినిమాల చరిత్రలో 42వ రోజున అత్యధిక వసూళ్లు సాధించిన చిత్రంగా ధురంధర్ నిలవడం విశేషం. జనవరి 15న మాత్రమే ఈ చిత్రం సుమారు రూ.3 కోట్ల నికర వసూళ్లు సాధించింది. ఇంతకు ముందు ఈ రికార్డు ఛావా (రూ.1.35 కోట్లు) పేరిట ఉండగా, దాన్ని భారీ తేడాతో ధురంధర్ బ్రేక్ చేసింది. ఈ సినిమా థియేటర్లలోకి వచ్చిన మొదటి రోజు నుంచే బలమైన పాజిటివ్ టాక్ తెచ్చుకుంది. రూ.28 కోట్ల ఓపెనింగ్‌తో మొదలైన ఈ చిత్రం, తొలి మూడు రోజుల్లోనే వంద కోట్ల మార్క్‌ను దాటేసింది. మొదటి వారాంతం ముగిసే సరికి దాదాపు రూ.103 కోట్ల వసూళ్లు నమోదు చేసి ట్రేడ్ వర్గాల్లో హాట్ టాపిక్‌గా మారింది. తొలి వారం మొత్తం కలెక్షన్లు రూ.207 కోట్లకు పైగా ఉండటం ఈ సినిమాకు ఉన్న క్రేజ్‌ను స్పష్టంగా చూపించింది. రెండో వారం వచ్చాక కూడా గ్రాఫ్ పడిపోకుండా మరింత బలంగా నిలిచింది. ముఖ్యంగా వీకెండ్లలో ప్రేక్షకుల తాకిడి పెరగడంతో 9వ, 10వ రోజుల్లో రికార్డు స్థాయి వసూళ్లు నమోదయ్యాయి. రెండో వారం ముగిసే సరికి మరో రూ.250 కోట్లకు పైగా కలెక్షన్లు వచ్చాయి. ఆ తర్వాత మూడో, నాలుగో వారాల్లోనూ సినిమా స్థిరమైన రన్ కొనసాగిస్తూ వరుసగా రూ.172 కోట్లు, రూ.106 కోట్లకు పైగా వసూలు చేసింది. ఐదో వారం, ఆరవ వారాల్లో కొత్త సినిమాల పోటీ ఉన్నప్పటికీ ధురంధర్ తన స్క్రీన్లను నిలబెట్టుకుని మంచి వసూళ్లు రాబట్టింది. 39వ రోజు నుంచి 42వ రోజు వరకూ రోజుకు రూ.2 నుంచి 3కోట్ల మధ్య కలెక్షన్లు రావడం ఈ సినిమాకు లభించిన అరుదైన ఘనతగా చెప్పుకోవచ్చు. ఇప్పటి వరకు దేశీయంగా ఈ చిత్రం దాదాపు రూ.817 కోట్ల నికర వసూళ్లు నమోదు చేయగా, భారతదేశ గ్రాస్ కలెక్షన్లు రూ.976 కోట్లకు చేరుకున్నాయి. అదే సమయంలో ఓవర్సీస్ మార్కెట్లలో కూడా రూ.293 కోట్ల వరకు వసూలు చేసి, మొత్తం ప్రపంచవ్యాప్తంగా రూ.1,270 కోట్లకు పైగా గ్రాస్ కలెక్షన్లు సాధించింది. మొత్తంగా చూస్తే, ధురంధర్ కేవలం ఒక హిట్‌గా మాత్రమే కాకుండా, దీర్ఘకాలం బాక్సాఫీస్‌పై ఆధిపత్యం చూపిన అరుదైన ఇండియన్ చిత్రాల్లో ఒకటిగా నిలిచింది. ఇంకా థియేటర్లలో కొనసాగుతున్న ఈ సినిమా రన్ చివరికి ఎక్కడ ఆగుతుందో చూడాల్సిందే.

## ఎన్టీఆర్-ప్రశాంత్ నీల్ మూవీలో
# అనిల్ కపూర్

యంగ్ టైగర్ ఎన్టీఆర్ హీరోగా, పాన్ ఇండియా దర్శకుడు ప్రశాంత్ నీల్ తెరకెక్కిస్తున్న భారీ చిత్రం 'డ్రాగన్' ఇప్పటికే దేశవ్యాప్తంగా భారీ అంచనాలు పెంచుకుంటోంది. 'కేజీఎఫ్', 'సలార్' వంటి బ్లాక్‌బస్టర్ల తర్వాత ప్రశాంత్ నీల్ నుంచి వస్తున్న సినిమా కావడంతో ఈ ప్రాజెక్ట్‌పై సినీ వర్గాల్లో ప్రత్యేక ఆసక్తి నెలకొంది. తాజాగా ఈ సినిమాలో బాలీవుడ్ సీనియర్ స్టార్ అనిల్ కపూర్ భాగమవుతున్నారనే వార్తలు మరింత హీట్ పెంచుతున్నాయి. ఇప్పటికే 'యానిమల్' సినిమాలో రణబీర్ కపూర్ తండ్రిగా అనిల్ కపూర్ చేసిన పాత్రకు ప్రేక్షకుల నుంచి మంచి ప్రశంసలు దక్కాయి. వయసు పెరిగిన తర్వాత కూడా పవర్‌ఫుల్ క్యారెక్టర్లతో తన మార్క్ చూపిస్తున్న అనిల్, ఇప్పుడు 'డ్రాగన్'లో కూడా అంతే బలమైన పాత్రలో కనిపించబోతున్నారనే చర్చ నడుస్తోంది. ఐఎండీబీ మోస్ట్ యాంటిసిపేటెడ్ ఇండియన్ మూవీస్ జాబితాలో 'డ్రాగన్' చోటు దక్కిన విషయాన్ని పరోక్షంగా హైలైట్ చేస్తూ, ఈ ప్రాజెక్ట్‌పై తన ఆసక్తిని అనిల్ కపూర్ వ్యక్తం చేశారు. ప్రశాంత్ నీల్ సినిమాల్లో సీనియర్ నటుల పాత్రలకు ప్రత్యేక ప్రాధాన్యం ఉంటుందన్న విషయం తెలిసిందే. 'కేజీఎఫ్'లో సంజయ్ దత్‌ను భీకరమైన విలన్‌గా చూపించి కొత్త కోణంలో ఆవిష్కరించారు. అలాగే 'సలార్'లో జగపతి బాబు, పృథ్వీరాజ్ సుకుమారన్ పాత్రలు కథకు బలమైన స్థంభాలుగా నిలిచాయి. అదే తరహాలో 'డ్రాగన్'లో అనిల్ కపూర్ పాత్ర కూడా కథను మలుపు తిప్పే స్థాయిలో ఉంటుందనే అంచనాలు పెరుగుతున్నాయి. ఈ భారీ ప్రాజెక్ట్‌ను మైత్రీ మూవీ మేకర్స్ బ్యానర్‌పై నవీన్ యెర్నేని, రవిశంకర్ యలమంచిలి నిర్మిస్తున్నారు. ఎన్టీఆర్‌కు జోడీగా రుక్మిణీ వసంత్ హీరోయిన్‌గా నటిస్తోంది.



Printed, Published and Owned by SHAIK FAREED, and Printed at Sunday Printing Press, 3-4297, SARASWATHI COMPLEX, SVN COLONY, GUNTUR, ANDHRA PRADESH - 522006. and Published from 6-1-303, SIDDIPET, TELANGANA - 505528, Telangana State. Editor: SHAIK FAREED. RNI NO : TGTEL/25/A1737 Email: netisakshinews@gmail.com. Phone No: 9119949944, 9666052221

# పాలక వర్గానికి ఘన సన్మానం



**నేటి సాక్షి, నారాయణపేట,(ఇమామ్ సాబ్):** నారాయణపేట జిల్లాలోని మరికల్ మండల కేంద్రంలో స్థానిక న్యాయవాది ఎం. తిరుపతయ్య ఆధ్వర్యంలో తానా కార్యాలయం లో సర్పంచ్, ఉప సర్పంచ్ కు శాలువా, పూలమాల తో ఘన సన్మాన కార్యక్రమం నిర్వహించారు. అనంతరం సంక్రాంతి పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ చెన్నయ్య, ఉప సర్పంచ్ ఖాజా, కాంగ్రెస్ నాయకులు వీరన్న, గొల్ల కృష్ణయ్య, బొంత మొగులయ్య, లంబడి రాములు,ఎం.తిరుపతయ్య, దేవదాస్, తదితరులు పాల్గొన్నారు.

# వైభవంగా సంక్రాంతి పండుగ

**సంక్రాంతి సంబరాల పండుగ....**

**పీసీ కుంటలో ట్రాక్టర్ రివర్స్ గేర్ పోటీలు....**

**భారీ ఎత్తులో హాజరైన రైతులు..**



**నేటిసాక్షి , నారాయణపేట(ఇమామ్ సాబ్):** నారాయణపేట జిల్లాలోని మరికల్ మండల పరిధిలోని పెద్ద చింతకుంట గ్రామంలో సంక్రాంతి పండుగను పురస్కరించుకొని గ్రామస్తుల యువకుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. మరికల్ మండలంలోని పలు గ్రామాలకు చెందిన రైతులు ట్రాక్టర్ డ్రైవర్లు,ఈ పోటీలలో దాదాపు 72 గ్రామాల ట్రాక్టర్ల డ్రైవర్లు రైతులు భారీ ఎత్తున హాజరయ్యారు. ఈ పోటీలను తిలకించడానికి గ్రామస్తులు భారీ సంఖ్యలో హాజరయ్యారు. గెలుపొందిన డ్రైవర్లకు మొదటి బహుమతి రెండో బహుమతి కింద బహుమతులను అందజేశారు. ఈ పోటీల నిర్వాహకులు గ్రామానికి చెందిన కురుమన్న ఆంజనేయులు చిన్న వారి ఆధ్వర్యంలో ఈ పోటీలను నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ తిరుపతమ్మ ఉప సర్పంచ్ ఎస్ రాజు తదితరులు పాల్గొన్నారు.

# తల్లిదండ్రుల కోసం ఎదురుచూపులు

**ఆకలితో అల్లాడుతున్న చిన్నారులు**

**పెద్ద చింతకుంటలో హృదయ విదారక ఘటన**



**నేటి సాక్షి నారాయణపేట,(ఇమామ్ సాబ్):** నారాయణపేట జిల్లాలోని మరికల్ మండలం పెద్ద చింతకుంట గ్రామంలో హృదయాన్ని కలచివేసే ఘటన వెలుగులోకి వచ్చింది. జీవనోపాధి కోసం గ్రామానికి వచ్చిన ఒక కుటుంబం, పని నిమిత్తం బయటకు వెళ్లి తమ ఇద్దరు ఆడ పిల్లలను గ్రామంలో వదిలిపెట్టి వెళ్లిపోయినట్లు గ్రామస్తులు చర్చించుకుంటున్నారు. గత ఆరు రోజులుగా తల్లిదండ్రుల రాక కోసం ఎదురుచూస్తూ, ఆ ఇద్దరు చిన్నారులు గ్రామంలో తిండి కోసం అడుక్కుంటూ జీవనం సాగిస్తున్న పరిస్థితి నెలకొంది. చిన్న వయసులోనే ఆకలి, అనాథత్వం ఎదుర్కొంటున్న వారి పరిస్థితి గ్రామస్తులను కలచివేస్తోంది. గ్రామస్తుల సమాచారం ప్రకారం, ఆ ఇద్దరు ఆడపిల్లలు రాత్రి సమయంలో గ్రామంలో వేసిన ఒక చిన్న టెంటులో నిద్రిస్తున్నట్లు తెలిసింది. తల్లిదండ్రులు ఎప్పుడు వస్తారో తెలియక, భయంతో, ఆశతో రోజులు గడుపుతున్న వారి పరిస్థితి చూసి గ్రామస్తులు కన్నీళ్లు పెట్టుకుంటున్నారు. ఈ ఘటనపై సంబంధిత అధికారులు తక్షణమే స్పందించి, ఆ ఇద్దరు చిన్నారులకు ఆహారం, ఆశ్రయం, రక్షణ కల్పించాలని పెద్ద చింతకుంట గ్రామస్తులు విజ్ఞప్తి చేస్తున్నారు. బాలల హక్కుల పరిరక్షణ శాఖ, సంక్షేమ అధికారులు ముందుకొచ్చి పిల్లలను ఆదుకోవాలని వారు కోరుతున్నారు.

నేటి సాక్షి – మెట్‌పల్లి

# మెడికల్ ఆఫీసర్‌కి సన్మానం



మెట్‌పల్లి మండలం వేంపేట్ గ్రామానికి విధుల్లో భాగంగా వచ్చిన మెడికల్ ఆఫీసర్ డా. తాటిపర్తి శివాని గ్రామ సర్పంచ్ గోరుమంతుల ప్రవీణ్ కుమార్ శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. గ్రామ ప్రజలకు వైద్య సేవలు అందిస్తున్నందుకు కృతజ్ఞతగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు సర్పంచ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో డా. నాగార్జున, ఏఎన్ ఎం సువర్ణ, ఆశా వర్కర్లు దీప, లక్ష్మి, వార్డు మెంబర్ చంద్రచారి దశరథ రాజు తదితరులు పాల్గొన్నారు.

# రేవంత్ రెడ్డిని కలిసిన ఎమ్మెల్యే సంజయ్





- సదర్మాట్ బ్యారేజ్ ప్రారంభోత్సవంలో సీఎం
- కోరుట్ల నియోజకవర్గ అభివృద్ధికి కీలక ప్రతిపాదనలు
- సాగునీరు, వైద్యం, విద్య, రహదారుల గురించి విజ్ఞప్తి

**నేటి సాక్షి - కోరుట్ల (రాఘవరావు) నర్సయ్య):** సదర్మాట్ బ్యారేజ్ ప్రారంభోత్సవం సందర్భంగా నిర్మల్ జిల్లా మామడ మండలం పొన్కల్ గ్రామానికి విచ్చేసిన ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డిని కోరుట్ల ఎమ్మెల్యే డా కల్వకుంట్ల సంజయ్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా కోరుట్ల నియోజకవర్గ సమగ్రాభివృద్ధికి సంబంధించి పలు కీలక అంశాలను సీఎం దృష్టికి తీసుకువచ్చి, తగిన నిధులు మంజూరు చేయాలని కోరారు.

**సాగునీటి ప్రాధాన్యం**

కోరుట్ల నియోజకవర్గ రైతాంగానికి సాగునీటి భద్రత కల్పించేందుకు గంగనాల ప్రాజెక్ట్‌లోకి ప్రత్యేక తూము ద్వారా నీరు అందించాలని ఎమ్మెల్యే సంజయ్ కోరారు. ఈ ప్రతిపాదన అమలైతే వేములకుర్తి, ఫకీర్ కొండాపూర్, యమాపూర్, మొగిలిపేట, సంగెం శ్రీరాంపూర్, కొత్త-పాత దామ్రాజ్‌పల్లి, ఓబులాపూర్ గ్రామాలకు చెందిన సుమారు 8 వేల ఎకరాలకు సాగునీటి లబ్ధి చేకూరుతుందని వివరించారు. అలాగే నియోజకవర్గంలోని చివరి ఆయకట్టు వరకు నీరు చేరేలా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

**ఇరిగేషన్ పనులకు నిధులు**

మల్లాపూర్ మండలంలోని గొర్రెపెల్లి చెరువు పునరుద్ధరణ, రేగుంట మాటూ కాలువ, మాదాపూర్ చెక్‌డ్యామ్‌తో పాటు ఇతర ఇరిగేషన్ పనులకు నిధులు మంజూరు చేయాలని కోరారు. ఈ పనుల ద్వారా వ్యవసాయ ఉత్పత్తి పెరుగుతుందని, రైతులకు స్థిరమైన ఆదాయం లభిస్తుందని సీఎం కు వివరించారు.

**ఆరోగ్య-విద్య రంగాల అభివృద్ధి**

మెట్‌పల్లి పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రి భవనాన్ని త్వరగా పూర్తి చేయాలని, కోరుట్ల ప్రభుత్వ ఆసుపత్రిలో డాక్టర్లు, అవసరమైన వైద్య పరికరాలు అందించాలని, ఆక్సిజన్ ప్లాంట్ ఏర్పాటు చేయాలని ఎమ్మెల్యే సంజయ్ విజ్ఞప్తి చేశారు. విద్యారంగంలో భాగంగా మెట్ పల్లి పట్టణ ప్రభుత్వ పాఠశాల భవనం, ఉర్దూ మీడియం పాఠశాల భవన నిర్మాణాలు పూర్తి చేయాలని, జూనియర్ కళాశాలలు, డిగ్రీ కళాశాలల అభివృద్ధికి నిధులు కేటాయించాలని కోరారు.

**రోడ్లు-మౌలిక వసతులు**

నియోజకవర్గంలోని పలు రోడ్లు, బ్రిడ్జిల నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని, ముఖ్యంగా కల్లూరు బ్రిడ్జి నిర్మాణానికి తక్షణమే చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే కోరారు. కోరుట్ల, మెట్ పల్లి పట్టణాలకు గతంలో మంజూరైన ఇుఖీ×ఐజ పనులను వేగవంతంగా పూర్తి చేయాలని సీఎం ని అభ్యర్థించారు. ఈ ప్రతిపాదనలపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సానుకూలంగా స్పందించినట్లు ఎమ్మెల్యే డా కల్వకుంట్ల సంజయ్ తెలిపారు.


# ఘనంగా వైఎస్ఆర్ క్రికెట్ టోర్నమెంట్



**నేటి సాక్షి తిరుపతి తిరుపతి:** సంక్రాంతి పండుగను పురస్కరించుకుని తిరుపతి రూరల్ మండలం కుంట్రపాకం పంచాయితీలో సర్పంచ్ శుభ పద్మనాభ రెడ్డి, చంద్రగిరి నియోజకవర్గ వైఎస్ఆర్ సీపీ మైనారిటీ సెల్ అధ్యక్షులు కరిముల్ల వల్లి ఆధ్వర్యంలో వైఎస్సార్ క్రికెట్ టోర్నమెంట్‌ను ఘనంగా నిర్వహించారు. ఈ టోర్నమెంట్‌లో కుంట్రపాకం పంచాయితీ సభ్యుల జట్టు విజేతగా నిలవగా, కుంట్రపాకం పంచాయితీ ఆది ఆంధ్రవాడ సభ్యుల జట్టు రన్నర్‌గా గెలుపొందింది. విజేతలకు రూ.7,777 నగదు బహుమతిని,రన్నర్‌లకు రూ.5,555 నగదు బహుమతిని నిర్వాహకులు అందజేశారు. గ్రామ యువతలో క్రీడాస్ఫూర్తిని పెంపొందించాలనే ఉద్దేశంతో నిర్వహించిన ఈ క్రికెట్ టోర్నమెంట్‌కు సుమారు రూ.25,000 వరకు ఖర్చు చేయడం జరిగిందని నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమాన్ని బాబు రెడ్డి, కేశవులు రెడ్డి, లక్ష్మణ్, భరత్ కుమార్ తదితరులు తమ సహకారంతో విజయవంతం చేశారు. గ్రామ పెద్దలు, యువకులు, క్రీడాభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని టోర్నమెంట్‌ను ఉత్సాహంగా విజయవంతం చేశారు.

# మెట్‌పల్లిలో గ్యాంగ్ వార్!

- బరితెగించిన 'గంజాయి' ముఠాల వీరంగం
- నడిరోడ్డుపై పరస్పర దాడులు, భయం గుప్పిట్లో పట్టణ ప్రజలు
- శాస్త్రి చౌరస్తాలో మూడు గంజాయి గ్యాంగ్ల మధ్య తీవ్ర ఘర్షణ
- జనవాసాల్లోకి వ్యాపించిన మత్తు పదార్థాల విక్రయాలు, యువత బానిసలు
- ప్రధాన రహదారిపై దాడులు దుకాణాలు మూసివేసి ప్రజలు పరుగులు
- పోలీసుల అదుపులో 'గ్యాంగ్ వార్' కారకులు.!?



**నేటి సాక్షి, కోరుట్ల(రాఘవరావు) నర్సయ్య):** మెట్‌పల్లి పట్టణం గత కొన్ని రోజులుగా సంచలనాలకు కేంద్ర బిందువుగా మారింది. నిన్నమొన్నటి దాకా 'హనీట్రాప్' ఉదంతం చర్చల్లో ఉండగానే...మున్సిపల్ ఎన్నికల వాతావరణం సందడిగా నెలకొంది. మధ్యలో సంక్రాంతి పండుగ రావడంతో జనాలు 'ఫెస్టివల్ మూడ్' లో ఎంజాయ్ చేస్తున్నారు. అయితే.. ఒక్కసారిగా పట్టణంలో గంజాయి ముఠాలు నడిరోడ్డుపై పరస్పర దాడులు చేసుకుని వీరంగం సృష్టించడంతో కలకలంరేపింది. హాపీగా సంక్రాంతిని ఎంజాయ్ చేద్దామనుకుంటే ఇప్పుడు ఇదేం 'ట్విస్ట్' రా అయ్యాని ప్రజల్లో భయభ్రాంతులకు గురయ్యారు.

**జనవాసాల్లోనే గ్యాంగ్ వార్..!**

గత కొంతకాలంగా పట్టణంలోని శివారు ప్రాంతాలకే పరిమితమైన గంజాయి విక్రయాలు, ఇప్పుడు ఏకంగా జనవాసాల్లోకి చేరాయి. యువత గ్యాంగ్‌లుగా ఏర్పడి మత్తు పదార్థాలకు బానిసలవుతున్నారు. ఈ క్రమంలోనే బుధవారం సాయంత్రం శాస్త్రి చౌరస్తాలో మూడు ముఠాల మధ్య పాత కక్షలు భగ్గుమన్నాయి. ఒకరిపై ఒకరు దాడులు చేసుకోవడమే కాకుండా, అడ్డువచ్చిన వారిని సైతం బెదిరింపులకు గురిచేశారు.

**భయం గుప్పిట్లో పట్టణ ప్రజలు**

ప్రధాన రహదారిపై, వందలాది మంది చూస్తుండగానే ఈ 'గ్యాంగ్ వార్' జరగడంతో ప్రజలు తీవ్ర భయభ్రాంతులకు గురయ్యారు. దుకాణదారులు షాపులు మూసివేసి పరుగులు తీశారు. నిత్యం రద్దీగా ఉండే శాస్త్రి చౌరస్తాలో ఇలాంటి ఘటనలు జరగడం పట్ల స్థానికులు తమ భద్రతపై ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

**పోలీసుల నిఘా అవసరం.!**

పట్టణంలో గంజాయి విక్రయాలు యథేచ్ఛగా సాగుతున్నాయి. మత్తు గ్యాంగ్‌ల దాడులతో రోడ్లపై నడవాలంటేనే భయం వేస్తోంది. పోలీసులు గట్టి చర్యలు తీసుకోవాలని స్థానికులు అభిప్రాయపడుతున్నారు. మెట్‌పల్లిలో గంజాయి మూలాలను పెకిలించడంలో పోలీసులు విఫలమవుతున్నారనే విమర్శలు వినిపిస్తున్నాయి. గ్యాంగ్ వార్లకు పాల్పడుతున్న వారిని గుర్తించి, కఠినంగా శిక్షించకపోతే శాంతిభద్రతలు పూర్తిగా క్షీణించే ప్రమాదం ఉందని పట్టణ ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఉన్నతాధికారులు స్పందించి పట్టణంలో ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయాలని కోరుతున్నారు.

**పోలీసుల అదుపులో 'గ్యాంగ్ వార్ కారకులు'.!?**

గ్యాంగ్‌వార్ కారకులు'గా భావిస్తున్న కొందరిని మెట్ పల్లి పోలీసులు అదుపులోకి తీసుకుని విచారిస్తున్నట్లు సమాచారం.వీరిలో కొందరు సంక్రాంతికి హైదరాబాద్ నుంచి మెట్ పల్లికి వచ్చినట్లు తెలుస్తోంది.వీళ్లలో కొందరు బిటెక్ చదువుతున్న విద్యార్థులని తెలిసింది. ఏదిఏమైనా.? మెట్ పల్లిలో 'రౌడీ రాజ్యం' విస్తరిస్తోందన్నది సుస్పష్టం అని జనాలు ముచ్చటించుకుంటున్నారు.!

# “అతని అప్లికేషన్ చింపేయ్.. కలెక్టర్ ఇస్తాడు, పో”



**నేటి సాక్షి - కోరుట్ల (రాధారపు నర్సయ్య):** కోరుట్ల తహసీల్దారు కార్యాలయంలో కొందరు అధికారులు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారనే ఆరోపణలు గట్టిగా వినిపిస్తున్నాయి. వివిధ ధృవీకరణ పత్రాల కోసం కార్యాలయానికి వచ్చే సామాన్య ప్రజలను అలక్ష్యం, అవమానకర మాటలతో ఇబ్బందులకు గురి చేస్తున్నారని దరఖాస్తుదారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

### నెల రోజులుగా కార్యాలయ చుట్టూ తిప్పులు

కోరుట్ల మండలం నాగులపేట్ గ్రామానికి చెందిన వినయ్ అనే యువకుడు ఆదాయం–కుల ధృవీకరణ పత్రాల కోసం నెల రోజుల క్రితం దరఖాస్తు చేసుకున్నాడు. అయితే ఇప్పటివరకు ఎలాంటి పురోగతి లేకుండా, కార్యాలయానికి తిరిగి తిరిగి రావాల్సి వస్తోందని బాధితుడు వాపోతున్నాడు.ఎన్ని సార్లు అధికారులను సంప్రదించినా స్పష్టమైన సమాధానం ఇవ్వకుండా ఆలస్యం చేస్తున్నారని, రెవెన్యూ సిబ్బంది నిర్లక్ష్య వైఖరే ఇందుకు కారణమని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు.

### “అప్లికేషన్ చింపేయండి కలెక్టర్ ఇస్తాడు!”

ఆలస్యం ఎందుకు జరుగుతోందని వినయ్ ప్రశ్నించగా, సంబంధిత ఆర్ఐ శ్రీనివాస్ తీవ్ర అసహనం వ్యక్తం చేశారని ఆరోపణ “అప్లికేషన్ చింపేసేయండి నేరుగా కలెక్టర్ కార్యాలయంలో అప్లై చేసుకో నీకు కలెక్టరే సర్టిఫికెట్ ఇస్తాడు” అంటూ అవమానకరంగా మాట్లాడినట్లు బాధితుడు ఆరోపిస్తున్నాడు. ప్రజలకు సేవలు అందించాల్సిన అధికారులు ఈ విధంగా వ్యవహరించడం బాధాకరమని వినయ్ ఆవేదన వ్యక్తం చేశాడు.

### ఆర్ఐ శ్రీనివాస్‌పై ఆరోపణల వెల్లువ

ఈ ఘటన అనంతరం కోరుట్ల మండల ఆర్ఐ శ్రీనివాస్ వ్యవహార శైలిపై సర్వత్రా విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

ప్రజల పనులను కావాలనే వాయిదా వేయడం, దురుసుగా మాట్లాడడం, బాధ్యతారహితంగా వ్యవహరించడం వంటి ఆరోపణలపై ఉన్నతాధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు. ఆదాయం–కుల ధృవీకరణ పత్రాలు సమయానికి జారీ అయ్యేలా చర్యలు తీసుకోవాలని ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు.

### తహసీల్దారు మౌనం - ఎందుకు?

ఈ వ్యవహారంపై వివరణ కోసం కోరుట్ల తహసీల్దారును సంప్రదించేందుకు ప్రయత్నించగా, స్పందించేందుకు సుముఖత చూపకపోవడం గమనార్హం.

### అనారోగ్య కారణాలా?

లేదా తన కార్యాలయ అధికారులను కాపాడుకునే ప్రయత్నమా?లేదా “మా ఇష్టం ఎవరికీ సమాధానం చెప్పాల్సిన అవసరం లేదు” అన్న భావనా? ఈ మౌనం వెనుక అసలు కారణమేంటన్నది ఉన్నతాధికారులే తేల్చాల్సిన అవసరం ఉంది. అందుకేనేమో “యథా బాస్ – తథా ఎంప్లాయిస్”ఆని

# ‘మెట్‌పల్లి కాంగ్రెస్’కు నేతలనొప్పి!

- చేరికల రాజకీయాలు - అసంతృప్తి నేతల్లో కలవరం
- నాయకుల చేరికల కసరత్తు పార్టీలో ఉత్కంఠ
- కులసంఘాల రాజకీయాలు - కొత్త వివాదాలకు కేంద్రబిందువు
- టికెట్ల ఆశలో ఉన్న స్థానిక నేతల్లో పెరుగుతున్న వ్యతిరేక స్వరాలు
- బీజేపీ వైపు చూపులూ మారుతున్న రాజకీయ సమీకరణాల సంకేతాలు



**నేటి సాక్షి - కోరుట్ల(రాధారపు నర్సయ్య):** మెట్‌పల్లి పట్టణ రాజకీయాల్లో కాంగ్రెస్ పార్టీ ఎదుర్కొంటున్న తాజా పరిణామాలు కొత్త రాజకీయ ప్రశ్నలకు తెరతీశాయి. మున్సిపల్ ఎన్నికలు సమీపిస్తున్న వేళ పార్టీ బలోపేతం పేరుతో తీసుకున్న నిర్ణయాలే ఇప్పుడు అంతర్గత అసంతృప్తికి దారి తీస్తుండటం పార్టీ శ్రేణుల్లో చర్చనీయాంశంగా మారింది. బీఆర్ఎస్ నుంచి ఒక పద్మశాలి నాయకుడిని కాంగ్రెస్‌లో చేర్చుకున్న నిర్ణయం చుట్టూ రాజకీయ దుమారం చెలరేగి, పార్టీకి ఊహించని తలనొప్పిగా మారిందన్న అభిప్రాయాలు వినిపిస్తున్నాయి.

### చేరికల రాజకీయాలు - లాభమా? నష్టమా?

బీఆర్ఎస్‌కు చెందిన ఆ నాయకుడి చేరిక మెట్‌పల్లి రాజకీయాల్లో పెద్ద చర్చకు దారి తీసింది. అయితే, ఆయన చేరిక వెనుక ఉన్న రాజకీయ అవసరం ఏమిటి? పార్టీకి దీర్ఘకాల లాభం ఉంటుందా? అన్న ప్రశ్నలకు ఇప్పటివరకు స్పష్టమైన సమాధానాలు కనిపించడం లేదు. ముఖ్యంగా ఆయన వెంట ఒక్క బీఆర్ఎస్ నాయకుడు కూడా కాంగ్రెస్‌లో చేరకపోవడం, ఆయన రాజకీయ ప్రభావంపై సందేహాలను పెంచుతోంది. చేరికకు ముందు భారీగా అనుచరులు, కులస్తులు కాంగ్రెస్‌లోకి వస్తారన్న ప్రచారం జరిగినా నిర్వహించిన ఆత్మీయ సమావేశానికి ఆశించిన స్థాయిలో హాజరు లేకపోవడం ఆ ప్రచారంపైనే ప్రశ్నార్థకాన్ని నెలకొల్పింది.

### కులసంఘాల వివాదాలు - ఆర్థిక ఆరోపణల ముసురు

సదరు నాయకుడిపై కులసంఘ వ్యవహారాల్లో ఆర్థిక అవకతవకల ఆరోపణలు వినిపించడం కాంగ్రెస్‌కు మరింత ఇబ్బందికరంగా మారింది. ఒకప్పుడు పటిష్టంగా ఉన్న మార్కండేయ మందిరాన్ని కూల్చివేసి, కొత్త భవనం నిర్మిస్తామని చెప్పి విరాళాలు సేకరించినప్పటికీ నిర్మాణం అర్థాంతరంగా నిలిచిపోయిందని కుల సభ్యులే బహిరంగంగా ఆరోపిస్తున్నారు. సేకరించిన నిధుల లెక్కలు ఇప్పటివరకు సమర్పించలేదన్న ఆరోపణలు తీవ్రంగా వినిపిస్తున్నాయి. ఈ నేపథ్యంలో సోషల్ మీడియాలో ప్రచారం అవుతున్న 600 గజాల స్థల కేటాయింపు ప్రొసీడింగ్స్ కాపీ కూడా కొత్త వివాదాలకు కారణమవుతోంది. అదే స్థలంపై ఇప్పటికే మరొకరికి ప్రభుత్వ పట్టా ఉందన్న సమాచారం ఈ వ్యవహారాన్ని మరింత సంక్లిష్టంగా మార్చుతోంది.

### స్థానిక నాయకుల అసంతృప్తి - టికెట్లే కేంద్రబిందువు

పార్టీనిర్ణయాల్లో స్థానిక నాయకత్వాన్ని సంప్రదించకపోవడంపై కాంగ్రెస్ శ్రేణుల్లో తీవ్ర అసంతృప్తి వ్యక్తమవుతోంది.

పలు వార్డుల్లో టికెట్లు ఆశిస్తున్న నాయకులు ఈ చేరికపై బహిరంగంగానే అసహనం వ్యక్తం చేస్తున్నట్లు సమాచారం.

### “బయటివారికి ప్రాధాన్యరౌ స్థానికులకు పంగనామం”

అన్న భావన పార్టీ శ్రేణుల్లో వేగంగా వ్యాపిస్తోంది. ఈ అసంతృప్తి ఇలాగే కొనసాగితే ఎన్నికల వేళ పార్టీకి తీవ్ర నష్టం వాటిల్లే ప్రమాదం ఉందని రాజకీయ వర్గాలు అంచనా వేస్తున్నాయి.

### బీజేపీ వైపు చూపులు - కొత్త రాజకీయ మలుపు?

అసంతృప్తితో ఉన్న కొందరు నాయకులు బీజేపీ వైపు మొగ్గు చూపుతున్నారన్న చర్చ మెట్‌పల్లిలో జోరుగా సాగుతోంది. అదే జరిగితే, పట్టణ రాజకీయాల్లో బీజేపీ బలం పెరిగే అవకాశాలు ఉన్నాయని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. ఇటీవల సర్పంచ్ ఎన్నికల్లో కాంగ్రెస్ సాధించిన 46 శాతం విజయం ప్రత్యర్థులకు అసౌకర్యంగా మారగా, ఇప్పుడు కాంగ్రెస్‌లోనే కలతలు తలెత్తడం మరో రాజకీయ మలుపుకు సంకేతమా? అన్న ప్రశ్నలు తలెత్తుతున్నాయి.

### రాజకీయ ప్రయాణంపై ‘జవాబు లేని ప్రశ్నలు’

సదరు నాయకుడి గత రాజకీయ ప్రస్థానం కూడా ఇప్పుడు చర్చనీయాంశంగా మారింది. ఒకప్పుడు కాంగ్రెస్‌లో ఉండి, ఆ తర్వాత స్థానిక నాయకులపై విమర్శలు చేస్తూ బీఆర్ఎస్‌లో చేరడం, ఇప్పుడు మళ్లీ కాంగ్రెస్ గూటికి రావడం వెనుక వ్యూహాత్మక రాజకీయ లెక్కలు ఉన్నాయన్న అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. మాజీ మున్సిపల్ చైర్‌పర్సన్ భర్త ప్రభావమే ఈ చేరికకు కారణమన్న ప్రచారం కూడా వినిపిస్తోంది. “ఇది కేవలం చేరికేనా? లేక రాజకీయ వ్యూహాత్మక క్రీడనా?” అన్న ప్రశ్నలు పార్టీ శ్రేణుల్లో వినిపిస్తున్నాయి.

### మొత్తం చిత్రమేంటంటే సందేశం స్పష్టమే!

నాయకుల చేరికలు సాధారణంగా పార్టీ బలం పెంచేలా ఉండాలి. కానీ అవే విభేదాలు, అనుమానాలు, అసంతృప్తికి దారి తీస్తే ఎన్నికల వేళ అది పార్టీకి ప్రతికూలంగా మారే ప్రమాదం ఉంది. స్థానిక నాయకత్వానికి గౌరవం, పారదర్శక నిర్ణయాలు, ప్రజాభిమానమే రాజకీయ విజయానికి పునాది అన్న సత్యాన్ని మెట్‌పల్లిలో జరుగుతున్న ఈ పరిణామాలు మరోసారి స్పష్టం చేస్తున్నాయి. చూడాలి ఈ ‘తలనొప్పి’కి కాంగ్రెస్ ఎలా పరిష్కారం చూపుతుందో

# దుష్ట దిగ్బంధంతో గ్రామ సంరక్షణ

- లోక సుభిక్షం కోసం హోమం



**నేటి సాక్షి న్యూస్ చౌడేపల్లి:** పచ్చని పల్లెల్లో కార్చిచ్చు రేపి కుటుంబాల స్థితిగతులు మార్చుతూ వారి పతనానికి కారణభూతులైన దుష్టశక్తులను అడ్డగించి లోకం సుభిక్షంగా ఉండాలన్న తపనతో ఊరంతా కలిసి యజ్ఞ యాగాదులు హోమాలు వంటివి నిర్వర్తించారు, ప్రతి ఇల్లు సుభిక్షంగా ఉండాలని దేవదేవుని ప్రార్థిస్తూ గ్రామ దేవత గంగమ్మకు తమ బాధలు తెలుపుకొని ఆర్తి చేకూరేల ప్రజలందరూ. కలిసి ప్రార్థించారు .అంతేకాకుండా శృంగేరి పీఠ అనుబంధ వేద పండితుల ఆధ్వర్యంలో యజ్ఞ యాగాదులు అష్ట బంధన దిక్బలి వంటివి చేపట్టారు పెద్దపంజాణి మండలం కొత్త వీరప్పల్లి క్షత్రియ కులస్తులందరూ ఏకమై గ్రామ సంరక్షణ కోసం హోమాధి కార్యక్రమాలు నిర్వహించారు రాజ్యంలో కరువు కాటకాలు కుటుంబాల్లో ఆశకునాలు వంటి అపచార పరిస్థితులు దాపురించినప్పుడు ప్రజలను ఆదుకునే క్షత్రియులు యజ్ఞ యాగాదులు చేసేవారు వారి వారసత్వాన్ని పునికి పుచ్చుకున్న కొత్త వీరప్పల్లి క్షత్రియులు అదే బాటలో నడిచి లోకం సుభిక్షంగా ఉండాలని తాము నివసించే ప్రాంతం ప్రజలు దేవతల .సంరక్షణలో ఉండాలని పలు కార్యక్రమాలు నిర్వహించారు శృంగేరి పీఠం అనుబంధ వేద పండితులు ఆధ్వర్యంలో గ్రామ పొలిమేరలో ఉన్న గంగమ్మ దేవస్థానం. నందు గణపతి నవగ్రహ మృత్యుంజయ కాలసర్ప శాంతి హోమాలు జరిగాయి ,అదే విధంగా శ్రీరాముని దేవస్థానం ముందు గ్రామ నడిబొడ్డున చండీ ఆరాధన చండీ హోమం ఆశీర్వచనము తీర్థ ప్రసాద వినియోగము వేద మంత్రోచ్ఛరణ మధ్య జరిగింది అంతకుముందు రాత్రి గురు ప్రార్థన గణపతి పూజ పుణ్యాహవాచనం వాస్తు పూజ వాస్తు హోమం వాస్తు బలి అదేవిధంగా ఉదయం అఘోరాస్త్ర హోమం అఘోర యంత్ర పూజ ఊరికి దిగ్బంధన అష్ట బలి మంత్రోక్త అష్టబలి వంటి కార్యక్రమాలు శాస్త్ర సుప్తంగా నిర్వహించారు సంక్రాంతిని పురస్కరించుకొని వివిధ ప్రాంతాల నుంచి గ్రామానికి వచ్చిన క్షత్రియులందరూ కార్యక్రమంలో పాల్గొని ఉదయం నుంచి రాత్రి వరకు రెండు రోజుల పాటు పూజలు నిర్వహించారు వేద పండితుల మంత్రాలతో గ్రామం తో పాటు చుట్టుప్రక్కల ప్రాంతాలు దద్దరిల్లాయి మూడు రోజులపాటు గ్రామస్తులతో పాటు గ్రామానికి వచ్చిన అతిథులు బంధువులతో సహపంక్తి భోజనాలు ఏర్పాటు చేశారు ఈ కార్యక్రమంలో క్షత్రియులు ప్రముఖులు పాల్గొన్నారు

# మైలారంలో మల్లికార్జున స్వామి బ్రహ్మోత్సవాలు



**నేటి సాక్షి, గన్నేరువరం, (బుర్ర అంజయ్య గౌడ్):** గన్నేరువరం మండలంలోని మైలారం గ్రామంలో అంగరంగ వైభవంగా శ్రీ భ్రమరాంబ సమేత స్వయంభు మల్లికార్జున స్వామి బ్రహ్మోత్సవాలు ప్రారంభమవుతున్నాయి. మూడు రోజుల పాటు జరిగే మల్లికార్జున స్వామి జాతర సందర్భంగా వివిధ రాష్ట్రాల జిల్లాల నుండి భక్తులు అధిక సంఖ్యలో వచ్చి మల్లికార్జున స్వామి వారిని దర్శించుకుని మొక్కులు చెల్లిస్తారు. అనంతరం ఆదివారం రోజున అన్నదాన కార్యక్రమం ఉంటుందని ఆలయ ప్రధాన అర్చకులు మామిడాల నాగసాయి శర్మ తెలిపారు.

# గంగమ్మకు రాహుకాల అభిషేకం



**నేటి సాక్షి న్యూస్ చౌడేపల్లి :** శక్తి స్వరూపిణి బోయకొండ గంగమ్మకు శుక్రవారం రాహుకాల అభిషేకాన్ని సాంప్రదాయపద్ధంగా నిర్వహించారు .ఉదయాన్నే అమ్మవారికి విషెస్ అభిషేకము అలంకరణ నిర్వహించారు అనంతరం రాహుకాల సమయంలో భక్తుల సమక్షంలో అమ్మవారిని అభిషేకించారు. రాహుకాల అమ్మవారిని అభిషేకించడం వల్ల లోకం సుభిక్షంగా ఉంటుందన్న భక్తుల విశ్వాసం దీంతో అమ్మవారికి విశేష అభిషేకం నిర్వహించారు. దేవస్థానం ఈవో ఉప కమిషనర్ ఏకాంబరం ఆలయ అధికార సిబ్బంది భక్తులకు సేవలు అందించారు

# మాజీ సైనికుడికి ఘన సన్మానం



**నేటి సాక్షి-మేడిపల్లి:** సైనిక దినోత్సవం పురస్కరించుకొని మేడిపల్లి మండల కేంద్రంలో మెట్టు ప్రకాష్ ఏసీపీ అవల్దార్ గా 17 సంవత్సరాలు జమ్ము కాశ్మీర్ బార్డర్ లో సేవలందించగా శుక్రవారం రోజు ఏసీపీ అవల్దార్ మెట్టు ప్రకాష్ ను ఉమ్మడి మేడిపల్లి భీమారం రెండు మండలాల ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో మేడిపల్లి మండల కేంద్రంలో శాలువాలు కప్పి ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ ప్రెసిడెంట్ ఎదులాపురం దయాకర్, మాట్లాడుతూ నేడు దేశంలోని ప్రజలందరూ క్షేమంగా నిద్ర పోతున్నారంటే మన దేశం సరిహద్దులలో సైనికులు మంచు గడ్డలను సైతం లెక్కచేయకుండా ప్రాణాలకు తెగించి నిరంతరం కాపలా ఉంటూ మన దేశానికి రక్షణ కవచంగా ఉండటంవలనే అని అన్నారు. అవల్దార్ మెట్టు ప్రకాష్ మాట్లాడుతూ 17 సంవత్సరాలు నా దేశానికి సేవ చేసే అదృష్టం లభించినందుకు నేను గర్వపడుతున్నానని అన్నాడు. ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ ప్రధాన కార్యదర్శి దుమాల ప్రేమ్ కుమార్, వైస్ ప్రెసిడెంట్ లు మామిడి ఆంజనేయులు, నీలగిరి ప్రవీణ్ రావు, సహాయ కార్యదర్శి ఎండీ రహీం, కోశాధికారి అందే అశోక్ కుమార్, గౌరవాధ్యక్షులు చింతకింది లక్ష్మీపతి, ముఖ్య సలహాదారులు ఎండి రఫీ, కార్యవర్గ సభ్యులు జంగిలి గంగ నరసయ్య, పాలెపు రమేష్,దుమాల అనిల్, ఎలుమలపల్లి చిరంజీవి, కొట్టూరి వేణు, పల్లికొండ సాయికుమార్‌లు పాల్గొన్నారు.

# కనుమ పండుగన భక్తి శ్రద్ధలతో గోపూజ



**నేటి సాక్షి తిరుపతి రామచంద్రాపురం:** కనుమ పర్వదినం పురస్కరించుకుని మండలంలోని సురభి గో సంరక్షణశాలలో గోవులకు నూతన ధాన్యంతో చేసిన బెల్లం పొంగలిని గోవులకు ఏకవీరసేవా ఫౌండేషన్ వ్యవస్థాపకులు పూజ్యశ్రీ ప్రతాప్ స్వామి సమర్పించారు వ్యవసాయం, పశుసంపద, ప్రకృతి దేవతలకు కృతజ్ఞతలు తెలుపుకునే పవిత్ర కనుమ పర్వదినం సందర్భంగా, పూజ్యశ్రీ ప్రతాప్ స్వామి 16 జనవరి 2026 న ఒక విశిష్ట ధార్మిక కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా నూతనంగా కోసిన ధాన్యంతో సంప్రదాయ పద్ధతిలో తయారు చేసిన బెల్లం పొంగలిని గోవులకు ఆహారంగా సమర్పించి, గోవుల ఆశీస్సులు పొందారు. భారతీయ సంప్రదాయంలో గోవులను భూమాత ప్రతిరూపంగా భావిస్తారు. అందుకే కనుమ రోజున గోవులకు ఆహారం సమర్పించడం మహా పుణ్యకార్యంగా భావించబడుతుంది. ఈ కార్యక్రమం ద్వారా స్వామీజీ రైతుల శ్రేయస్సు, పంటల సమృద్ధి, గ్రామాల సుభిక్షం, మరియు సమాజ శాంతి కోసం సంకల్పం చేశారు. గోవులు ఆరోగ్యంగా ఉంటే వ్యవసాయం అభివృద్ధి చెందుతుందని, తద్వారా ప్రజల జీవనం సుఖసంతోషాలతో సాగుతుందని స్వామీజీ పేర్కొన్నారు. ఈ సందర్భంగా స్వామీజీ మాట్లాడుతూ "కనుమ పర్వదినం మనకు ప్రకృతితో ఉన్న బంధాన్ని గుర్తుచేస్తుంది. నూతన ధాన్యంతో చేసిన ఆహారాన్ని గోవులకు సమర్పించడం ధర్మం మాత్రమే కాదు - భవిష్యత్తుకు ఆశీర్వాదం." ఈ పుణ్యకార్యంలో పాల్గొన్న భక్తులు గోవులను దర్శించి, ఆశీస్సులు పొందారు.

సంపూర్ణ భక్తిశ్రద్ధతో, శాంతియుత వాతావరణంలో ఈ కార్యక్రమం ఘనంగా ముగిసింది.

# క్రీడా స్ఫూర్తితో ముందుకు సాగాలి



- తొగుట ఎస్సై రవి కాంతారావు

**నేటి సాక్షి తొగుట.. వడ్డే నరసింహులు:** యువకులు క్రీడా స్ఫూర్తితో ముందుకు సాగాలని జీవితంలో అనుకున్న లక్ష్యాలను సాధించుకోవాలని తొగుట ఎస్సై రవికాంతరావు పిలుపునిచ్చారు. మండలంలోని వెంకటరావుపేటలో సంక్రాంతి పర్వదినంను పురస్కరించుకొని మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు జీడిపల్లి రాంరెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన గ్రామస్థాయి వాలీబాల్ పోటీల కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. యువత తలుచుకుంటే సాధ్యం కానిది అంటూ లేదని చదువులతోపాటు క్రీడలపై దృష్టి సారించాలన్నారు. సెల్ ఫోన్ వినియోగం మూలంగా అమూల్యమైన సమయం వృథా అవుతుందని యువత గ్రహించాలన్నారు. మద్యం సేవించి వాహనాలు నడపడం మూలంగానే 99 శాతం రోడ్డు ప్రమాదాలకు కారణం అవుతున్నారని ఆయన తెలిపారు. మద్యం సేవించి వాహనం నడపొద్దని, హెల్మెట్ ధరించాలని ఆయన కోరారు. బంగారు భవిష్యత్తు కోసం యువత ప్రణాళిక బద్ధంగా ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. గ్రామ స్థాయి వాలీబాల్ పోటీల కోసం పిలుపునిచ్చిన కొన్ని గంటల్లోనే పండుగ ఉన్నప్పటికీ పెద్ద ఎత్తున హాజరై పోటీలను విజయవంతం చేసిన యువకులకు కృతజ్ఞతలు తెలిపారు. పోటీలలో మొత్తం 10 జట్లు పాల్గొనగా హోరాహోరీ పోరాటం లో విజేతగా పోతారాజు స్వామి ఆధ్వర్యంలో లోకల్ లెజెండ్స్ నిలువగా, పాల హరీష్ కుమార్ గౌడ్ టీం రన్నరప్ గా నిలిచింది. వీరికి షీల్డ్ ల తో పాటు విజేతకు రూ :3000, రన్నరప్ కు రూ: 2000 నగదు అందించారు.. ఈసందర్భంగా ఎస్ ఐ రవికాంతరావు, ఏఎస్ఐ జీడిపల్లి రాంరెడ్డి, మండల బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు జీడిపల్లి రాంరెడ్డి లను గ్రామ సర్పంచ్ బండారు కవిత స్వామి గౌడ్ సన్మానించారు. అలాగే పోటీల నిర్వహణ లో కీలక పాత్ర పోషించిన వేముల మోహన్ లాల్, పాల హరీష్ కుమార్ గౌడ్, బెజ్జనమైన నవీన్, ప్రశాంత్, కల్లెపు భాస్కర్ లను సన్మానించారు.. కార్యక్రమం లో ఉప సర్పంచ్ లచోళ్ల లింగం,గ్రామ పార్టీ అధ్యక్షులు పులిగారి శివయ్య, వార్డు సభ్యులు పిట్ల వెంకటేష్, జహంగీర్, ఎంగలి నరేందర్, మిద్దె శ్రీనివాస్, నాయకులు డబ్బికారి పెంటోజీ, పిట్ల వెంకటయ్య, మత్స్య శాఖ చైర్మన్ కత్తుల నరేష్, పెద్దమ్మ దేవాలయ చైర్మన్ బెజ్జనమైన రవి, సుతారి రాములు, ఈదుగాళ్ల పర్శరాములు, ఎర్రోళ్ల చంద్రం, కత్తుల రమేష్, కొక్కొండ సురేష్, వడ్డె నర్సింలు, పులిగారి నర్సింలు తదితరులు ఉన్నారు..,

# మున్సిపల్ లో కాషాయ జెండా ఎగరవేస్తాం

- "బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు డా. భోగ శ్రావణి"

**నేటి సాక్షి రాయికల్ (ఇమ్మడి విజయ్ కుమార్):** రాయికల్ మున్సిపాలిటీపై కాషాయ జెండా ఎగరవేయడమే లక్ష్యంగా ప్రతి కార్యకర్త పనిచేయాలని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు డా.భోగ శ్రావణి అన్నారు. రాయికల్ పట్టణంలోని స్థానిక వివిఎస్ గార్డెన్స్‌లో మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ భోగ శ్రావణి మాట్లాడుతూరాయికల్ మున్సిపల్ ఏర్పడి ఆరు సంవత్సరాలు గడుస్తున్నా ఆశించిన అభివృద్ధి జరగలేదని, ప్రజలకు కనీస అవసరాలైన వీధి దీపాలు, తాగునీరు,డ్రైనేజీ వ్యవస్థ అందించడంలో కూడా ప్రస్తుత పాలకులు విఫలమయ్యారని అన్నారు. గత ప్రభుత్వ వైఫల్యాల వల్ల మనకు రావలసిన అగ్నిమాపక కేంద్రాన్ని వేరే నియోజకవర్గానికి తరలించినప్పుడు ఇక్కడి నాయకులు ఎందుకు స్పందించలేదని ప్రశ్నించారు. అలాగే 'పెద్ద చెరువు' సుందరీకరణ పనులు నేటికీ పూర్తి కాకపోవడం విచారకరని తెలిపారు.మాదిగ కుంట దుర్వాసన వల్ల దోమల ఉధృతి పెరిగి, ప్రతి ఏటా రాయకల్ ప్రజలు తీవ్ర అనారోగ్యానికి గురవుతున్న నాయకులు పట్టించుకోవడం లేదని అన్నారు. డబల్ బెడ్ రూమ్ ఇల్లు శిథిలావస్థకు చేరుకున్నాయని వాటిని ఇప్పటివరకు పూర్తి చేయలేదని

డబుల్ బెడ్ రూమ్ ఇళ్లను మీ రాజకీయ లబ్ధి కోసం ఓటుబ్యాంక్‌గా మాత్రమే వాడుకుంటున్నారని అన్నారు.పట్టణంలో డిగ్రీ కాలేజీ బిల్డింగ్ ఉన్నప్పటికీ, తగినంత స్టాఫ్ (బోధన సిబ్బంది) లేక విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. వెంటనే విద్యా సౌకర్యాలను మెరుగుపరచాలని డిమాండ్ చేశారు. రాయికల్ పట్టణంలో వైకుంఠధామంలో డంపింగ్ యార్డ్ నిర్వహించడం వల్ల ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. పట్టణంలోని వైకుంఠధామాలను సకల సౌకర్యాలతో అభివృద్ధి చేయాలని కోరారు.రాయికల్ పట్టణ ప్రజలు చాలా చైతన్యవంతులని, వారు అన్ని అంశాలను గమనిస్తున్నారని పేర్కొన్నారు. గతంలో జరిగిన ఎంపీ మరియు ఎమ్మెల్యే ఎన్నికల్లో సాధించిన మెజారిటీని స్ఫూర్తిగా తీసుకుని, ప్రస్తుత మున్సిపల్ ఎన్నికల్లో కూడా బిజెపి చైర్మన్ పీఠాన్ని దక్కించుకుంటుందని ఆశాభావం వ్యక్తం చేశారు.కార్యకర్తలు ఇంటింటికీ వెళ్లి కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రచారం చేసి, రాయకల్ మున్సిపాలిటీపై బిజెపి జెండా ఎగరవేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో రాయికల్ పట్టణ అధ్యక్షులు కుర్మ మల్లారెడ్డి, జిల్లా కార్యదర్శి భాగ్యలక్ష్మి,



కునారపు భూమేష్, కడార్ల శ్రీనివాస్,మచ్చ నారాయణ,వాసం రామ,బన్న సంజీవ్,సామల్ల సతీష్,అల్లె నర్సయ్య, బొడుగం శ్రీకాంత్ పట్టణ ముఖ్య నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# పద్మశాలీ సేవా సంఘం క్యాలెండర్ ఆవిష్కరణ



**రాయికల్- నేటిసాక్షి ( ఇమ్మడి విజయ్ కుమార్):** పద్మశాలీలు ఐక్యంగా ఉండి హక్కులను సాధించుకోవాలని మాజీ మున్సిపల్ చైర్మన్ లు మోర హన్మాండ్లు, భోగ శ్రావణి అన్నారు.శుక్రవారం రాయికల్ పోపా ఆధ్వర్యంలో పద్మశాలి సేవా సంఘం లో 2026 సంవత్సరం నూతన క్యాలెండర్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పద్మశాలీల అభివృద్ధికి తనవంతు సహాయ సహకారాలు అందజేస్తానని పలువురు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు కొక్కుల రాజేష్, రాయికల్ మండల పోపా సంఘం అధ్యక్షులు దాసరి రామస్వామి,పద్మశాలి సంఘం అధ్యక్షులు భోగ రాజేశం,మండల అధ్యక్షులు గాజంగి అశోక్,మండల ప్రధాన కార్యదర్శి దాసరి గంగాధర్,కోశాధికారి ఆడెపు నరసయ్య,పోపా ప్రధాన కార్యదర్శి సిరిపురం మహేష్,కోశాధికారి దాసరి కృష్ణ హరి, మహిళ ఉపాధ్యక్షురాలు మాచర్ల స్వప్న, సంయుక్త కార్యదర్శి సింగని రాందాస్, ప్రచార కార్యదర్శి ఉష కోలా రాము,కార్యవర్గ సభ్యులు కడకుంట్ల జగదీశ్వర్, యూత్ అధ్యక్షులు సామల్ల సతీష్,మహిళా సంఘం కార్యదర్శి కస్తూరి కృష్ణవేణి,సభ్యులు చిలివేరి విజయ్,కస్తూరి శివానందం,కడకుంట్ల అభయ్ రాజ్,తాటిపాముల శ్యాంసుందర్, రమేష్,సామల రాజ్ కిరణ్,సింగని నరేష్ ,ఉడుత రమేష్,తదితరులు పాల్గొన్నారు.

# క్రీడలు మానసికోల్లాసానికి దోహదపడతాయి.

ఎస్సై రవికాంత్ రావు.



**నేటి సాక్షి తొగుట.. వడ్డే నర్సింలు:** తొగుట మండలంలోని ఎల్లారెడ్డిపేట గ్రామంలో మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ దేవునూరి పోచయ్య,మజ్జు ఆధ్వర్యంలో నిర్వహించిన క్రికెట్ టోర్నమెంట్ కు బహుమతులను అందించడానికి ముఖ్యఅతిథిగా స్థానిక ఎస్సై రవికాంత్ రావు హాజరయ్యారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ క్రీడలు మానసిక ఉల్లాసానికి ఎంతగానో దోహదపడతాయన్నారు. ఆటలలో గెలుపోటములు సహజమని క్రీడా స్ఫూర్తితో యువత ముందుకు సాగాలన్నారు.ప్రతి గ్రామంలో యువతను ప్రోత్సహించడానికి నాయకులు ముందుకు రావాలన్నారు.యువత గంజాయి వంటి ఇతర మత్తు పదార్థాలకు బానిసలై తమ విలువైన జీవితాలను కోల్పోవద్దన్నారు.రోడ్డు ప్రమాదాలను అరికట్టడం ప్రతి ఒక్కరి బాధ్యత అన్నారు. దీంతోపాటు యువత ఆన్లైన్ బెట్టింగులకు అలవాటు పడి భవిష్యత్తును నాశనం చేసుకోవద్దని సూచించారు ఆర్గనేషన్స్ నాగిళ్ల ప్రవీణ్ రెడ్డి, యాటా చందు, నందారం మహేష్, గావురోల సాయి, కనికి ప్రవీణ్ మరియు ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్ బైతి స్వామి, బుర్ర నర్సింలు, ప్రవీణ్ రెడ్డి,మరియు గ్రామ పెద్దలు, గ్రామ యువకులు పాల్గొన్నారు.

# రాష్ట్ర స్థాయి అథ్లెటిక్స్‌కు అల్లీపూర్ విద్యార్థి



**నేటి సాక్షి - రాయికల్ ( ఇమ్మడి విజయ్ కుమార్ ) :** అదిలాబాద్ లోఈ నెల 18 వ తేదీ నుండి జరిగే రాష్ట్ర స్థాయి అథ్లెటిక్స్ పోటీలకు అల్లీపూర్ జిల్లా పరిషత్. ఉన్నత పాఠశాలలో 8 వ తరగతి చదుతున్న పి. జశ్వంత్ ఎంపికైనట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు పోరండ్ల కిరణ్, పీడీ.కృష్ణ ప్రసాద్ లు తెలిపారు. ఇటివల మెట్ పెల్లి లో జరిగిన జిల్లా స్థాయి అథ్లెటిక్స్ పోటీలలో అండర్ 14 విభాగంలో లాంగ్ జంప్ లో గోల్డ్ మెడల్,60 మీటర్ల పరుగులో బ్రాంజ్ మెడల్ లు సాధించి రాష్ట్ర స్థాయి అథ్లెటిక్స్ పోటీలకు ఎంపికయ్యాడు.ఎంపికైన విద్యార్థిని గ్రామ సర్పంచ్ ఎంబరీ గౌతమి వెంకటేష్ ,వార్డు మెంబర్లు, ఉపాధ్యాయులు,గ్రామ పెద్దలు అభినందించారు.

# గంగమ్మ కు ప్రత్యేక పూజలు, పొంగళ్ళు



**నేటి సాక్షి తిరుపతి,తిరుపతి :** తిరుపతి రూరల్ మండల పరిధిలోని దుర్గ సముద్రం జగనన్న కాలనీలో కనుమ పండుగ పురస్కరించుకుని గ్రామ దేవత గుండాల గంగమ్మ కు వైభవోపేతంగా జరిగింది కామసాని నరసింహా రెడ్డి రత్నమ్మ దంపతులు ఆధ్వర్యంలో కాలనీ పురవీధుల్లో వాయిద్యాలు నడుమ ఊరేగింపుగా గుడి వద్దకు చేరుకుని మహిళలు భక్తి శ్రద్ధలతో అమ్మవారికి పొంగలి చేసి నైవేద్యం సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించారు ముందుగా అమ్మవారిని అలంకరించి వివిధ అభిషేకాలు నిర్వహించారు అనంతరం నాగాలమ్మ పుట్టకు చేరుకున్న మహిళలు, చిన్నారులు ఆటపాటలతో కోలాహలంగా నాట్యాలు చేసారు పసుపు కుంకుమ, పువ్వులతో అలంకరించి చుట్టూ ప్రదక్షిణలు చేసి ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు తీర్చుకున్నారు అనంతరం భోగి పండుగ రోజున మహిళలు ముగ్గుల పోటీల్లో పాల్గొని తమ ప్రతిభను చాటుకున్న విజేతలకు బహుమతులను అందజేశారు అనంతరం కోలాటాలు ప్రదర్శన అందరినీ ఆకట్టుకుంది ఈ కార్యక్రమంలో గ్రామస్తులు, మహిళలు పాల్గొన్నారు

# బీజేపీ శ్రేణుల సంబరాలు



**నేటి సాక్షి రాయికల్ ( ఇమ్మడి విజయ్ కుమార్ ) :** భారతీయ జనతా పార్టీ రాయికల్ పట్టణ శాఖ ఆధ్వర్యంలోబిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు డా. భోగ శ్రావణి మహారాష్ట్రలో జరిగినటువంటి మున్సిపల్ ఎన్నికల్లో బిజెపి ఎన్డీఏ కూటమి విజయకేతనం ఎగిరేసిన సందర్భంగా స్థానిక గాంధీ చౌక్ వద్ద టపాసులు పేల్చి మిఠాయిలు పంపిణీ చేసి సంబరాలు చేశారు.ఈ కార్యక్రమంలో రాయికల్ పట్టణ అధ్యక్షులు కుర్మా మల్లారెడ్డి, జిల్లా కార్యదర్శి భాగ్యలక్ష్మి, కునారపు భూమేష్, కడార్ల శ్రీనివాస్,మచ్చ నారాయణ,వాసం రామ,బన్న సంజీవ్,సమల్ల సతీష్,అల్లె నర్సయ్య, మరియు పట్టణ ముఖ్య నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# శెట్టిపల్లి లేఔట్ పెండింగ్ లిస్టును వెంటనే ప్రకటించాలి

**నేటి సాక్షి,తిరుపతి,తిరుపతి :** శెట్టిపల్లి లేఔట్‌కు సంబంధించి ప్రకటించిన 2111 ప్లాట్ల లిస్టులో కేవలం 1705 పేర్లనే వెల్లడించి, పెండింగ్‌లో ఉన్న 406 మంది లబ్ధిదారుల వివరాలను ప్రకటించకపోవడం తీవ్ర అన్యాయం అని సీపీఎం జిల్లా కార్యదర్శి వందవాసి నాగరాజు ఒక ప్రకటనలో మండిపడ్డారు. పెండింగ్ లిస్టును వెంటనే విడుదల చేయాలని ఆయన డిమాండ్ చేశారు. అనేక పోరాటాల అనంతరం ప్రభుత్వం ఆలస్యంగానైనా ఎలక్ట్రానిక్ డ్రా పద్ధతిలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చేతుల మీదుగా ప్లాట్ల కేటాయింపు జరిపినప్పటికీ, 406 మంది లబ్ధిదారుల పేర్లు వెల్లడించకపోవడం వల్ల వారు తీవ్ర మానసిక ఆవేదనకు గురవుతున్నారని తెలిపారు. ఇన్ని రోజులుగా ప్రక్రియ కొనసాగించిన అధికారులు అన్ని లిస్టులు ఒకేసారి ప్రకటించకపోవడం సరైన విధానం కాదని సీపీఎం అభిప్రాయపడింది. లేఔట్‌కు సంబంధించిన సమస్యలను పరిష్కరించాలని ఇప్పటికే పలు మార్లు అధికారుల దృష్టికి తీసుకువచ్చినట్లు నాగరాజు గుర్తు చేశారు. ప్లాట్లు పొందిన వారు పరస్పర అంగీకారంతో మార్పులు చేసుకునే అవకాశం కల్పించాల్సిన అవసరం ఉందని, గతంలో తమ అవసరాల నిమిత్తం ప్లాట్లు విక్రయించిన వారు, కొనుగోలు చేసిన వారి పేర్లతో రిజిస్ట్రేషన్ చేసుకునేందుకు అనుమతి ఇవ్వాలని కోరారు. అదేవిధంగా లేఔట్ అభివృద్ధిని నిర్దిష్ట కాలంలో పూర్తి చేయడానికి చర్యలు తీసుకోవాలని,

**అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ**
**అండర్‌గ్రౌండ్ ఎలక్ట్రిసిటీ**
**రోడ్లు**
**పార్కులు**
**స్కూల్ గ్రౌండ్**
**తాగునీటి సౌకర్యం**

వంటి కనీస మౌలిక వసతులు తక్షణమే కల్పించాలని సీపీఎం డిమాండ్ చేసింది. ఈ సమస్యల పరిష్కారానికి ప్రజలను కదిలించి పోరాటాలకు దిగే పరిస్థితి రాకముందే అధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలని సీపీఎం హెచ్చరించింది.




# ఘనంగా సంక్రాంతి సంబరాలు..

- **ముఖ్య అతిథిగా పులివర్తి సుధా రెడ్డి**



**నేటి సాక్షి తిరుపతి. తిరుపతి:** సంక్రాంతి సంబరాలలో భాగంగా తిరుపతి రూరల్ వేదాంతపురం పంచాయతీలో నిర్వహిస్తున్న ముగ్గుల పోటీలలో ముఖ్య అతిథిగా చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని సతీమణి పులివర్తి సుధా రెడ్డి పాల్గొన్నారు ముందుగా వేదాంతపురం పంచాయతీకి విచ్చేసిన పులివర్తి సుధా రెడ్డికి మహిళలు టిడిపి నాయకులు కార్యకర్తలు ఘనస్వాగతం పలికారు గ్రామ సచివాలయం వద్ద నిర్వహించిన ముగ్గుల పోటీల కార్యక్రమంలో సుధా రెడ్డి స్థానిక మహిళలతో కలిసి సంబరాల్లో పాల్గొన్నారు. సంక్రాంతి సంబరాలలో భాగంగా ముగ్గుల పోటీలలో స్వయంగా నేను పాల్గొని...పాతజ్ఞపకాలను గుర్తుచేసుకోవడం చాలా సంతోషంగా ఉందని సుధా రెడ్డి తెలిపారు. ముగ్గుల పోటీలలో పాల్గొన్న ప్రతి ఒక్క మహిళకు సుధా రెడ్డి బహుమతిని ప్రదానం చేశారు ఈ కార్యక్రమంలో కూటమి ప్రభుత్వం నాయకులు, కార్యకర్తలు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# కల్యాణ లక్ష్మి-షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ



- **159 మంది లబ్ధిదారులకు రూ.1.59 కోట్లకు పైగా ఆర్థిక సహాయం**

**నేటి సాక్షి - కోరుట్ల(రాధారపు నర్సయ్య ):** కోరుట్ల పట్టణం మరియు కోరుట్ల మండలానికి చెందిన అర్హులైన లబ్ధిదారులకు తెలంగాణ ప్రభుత్వం అమలు చేస్తున్న కల్యాణ లక్ష్మి-షాదీ ముబారక్ పథకంలో భాగంగా చెక్కులను కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ పంపిణీ చేశారు.

### ప్రజల సంక్షేమమే లక్ష్యం

కోరుట్లలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో మొత్తం 159 మంది లబ్ధిదారులకు రూ. 1,59,18,444 (ఒక కోటి యాభై తొమ్మిది లక్షల పద్దెనిమిది వేల నాలుగు వందల నలపై నాలుగు రూపాయలు) విలువగల చెక్కులను ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ అందజేశారు. ఆర్థిక ఇబ్బందులతో ఉన్న కుటుంబాలకు ఈ పథకం పెద్ద ఊరటగా నిలుస్తోందని ఆయన పేర్కొన్నారు.

### పేద కుటుంబాలకు భరోసా

వివాహ సమయంలో పేద కుటుంబాలపై పడే ఆర్థిక భారం తగ్గించాలనే ఉద్దేశంతో ప్రభుత్వం ఈ పథకాన్ని అమలు చేస్తోందని ఎమ్మెల్యే తెలిపారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ ఎలాంటి అవాంతరాలు లేకుండా పథక లబ్ధి అందేలా అధికారులు కృషి చేయాలని సూచించారు.కల్యాణ లక్ష్మి-షాదీ ముబారక్ పథకాలు సామాజిక సమానత్వానికి నిదర్శనమని,ఆయన అన్నారు. మహిళల సాధికారత దిశగా ఈ పథకాలు కీలక పాత్ర పోషిస్తున్నాయని పేర్కొన్నారు.చెక్కులు అందుకున్న లబ్ధిదారులు ప్రభుత్వానికి, ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు. వివాహ ఏర్పాట్లలో ఆర్థిక సహాయం ఎంతో ఉపయోగపడుతుందని వారు ఆనందం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు, పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# ఘనంగా సంక్రాంతి సంబరాలు

**నేటి సాక్షి న్యూస్ చౌడేపల్లి :** అన్నమయ్య జిల్లా చౌడేపల్లి మండల పరిధిలోని సంక్రాంతి పండుగ సంబరాలలో భాగంగా మండలంలోని పలు గ్రామాల్లో పండగ వాతావరణం కన్నుల విందుగా కనిపించింది. సంక్రాంతి పండుగ అంటే పచ్చని తోరణాలు, రంగు రంగుల ముగ్గులు, గోమాతల అలంకరణలతో కన్నుల పండగగా ఈ సంక్రాంతి సంబరాలు ప్రజలకు మరుపురాని అనుభూతిని కలిగించింది. ఈ సంబరాలలో కొన్ని గ్రామాలలో సాంస్కృతిక నృత్యాలు, కోలాటం,గంగిరెద్దుల విన్యాసాలు ప్రజలను ఆకట్టుకున్నాయి. సంక్రాంతి అంటే ఇంటి అల్లుళ్ళు తో పండుగ వాతావరణం నెలకొంటుందని తెలుస్తున్నది. సంక్రాంతి పండుగ అనేది బంధుమిత్రులతో కలిసి జరుపుకునే సాంప్రదాయ పండుగ అని ఎక్కడ ఉన్న స్వగ్రామానికి వచ్చి కుటుంబ సభ్యులతో ఆనందంగా గడపడం సంస్కృతి సాంప్రదాయాలతో కూడిన సంక్రాంతి



పండుగ ప్రత్యేకత. ఈ పండుగ కులమతాలకు అతీతంగా పల్లె పల్లెల్లోనా సంక్రాంతి సంబరాలు నిర్వహించడం ఆనందకరమని చూడగానే తెలుస్తున్నది.

# క్రీడాకారులకు బహుమతుల ప్రదానం

- **మరికల్ శివగంగ వాటర్ ప్లాంట్ ఆధ్వర్యంలో బహుమతులపంపిణీ....**

**నేటి సాక్షి, నారాయణపేట,(ఇమామ్ సాబ్):** నారాయణపేట జిల్లాలోని మరికల్ మండల కేంద్రంలో మరికలి ఒక మండల ఆధ్వర్యంలో నిర్వహించిన స్వామి వివేకానంద వారోత్సవాల్లో భాగంగా క్రికెట్ టోర్నమెంట్లో విజయం సాధించిన క్రీడాకారులకు మరికల్ శివగంగ వాటర్ ప్లాంట్ యజమాని కస్పె సతీష్ కుమార్, శ్రీ మల్లికార్జున కురువ యువజన సంఘం ఆధ్వర్యం లో బహుమతుల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. కబడ్డీ క్రికెట్ టోర్నమెంట్లో విజయం సాధించిన క్రీడాకారులకు శాలువాలతో సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కె.సతీష్ కుమార్,జోగు మల్లయ్య, కె. రవి, మల్లేష్,,దండు లక్ష్మయ్య, దండు ఎల్లప్ప, బీరప్ప దండు నరేష్ తదితరులు పాల్గొన్నారు



# సావర్ ఖేడ జాతరలో పాల్గొన్న ఎమ్మెల్యే



నేటి సాక్షి, కొమరం భీం ఆసిఫాబాద్: ఆసిఫాబాద్ నియోజకవర్గ ఎమ్మెల్యే శ్రీమతి కోవ లక్ష్మి గారు కేరమేరి మండలం సావర్ ఖేడ గ్రామంలో ఘనంగా నిర్వహించిన శ్రీ పోతురాజు ధర్మరాజుల జాతర మహోత్సవంలో పాల్గొని భక్తులతో కలిసి సందడి చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గారు పోతురాజును దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం జాతరలో భాగంగా ఏర్పాటు చేసిన కబడ్డీ పోటీలను సందర్శించి క్రీడాకారులను పరిచయం చేసుకుని, వారిని ఉత్సాహపరిచారు. అలాగే గ్రామ మహిళలతో కలిసి ఉత్సాహంగా నృత్యం చేస్తూ జాతరకు మరింత శోభను చేకూర్చారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ కేరమేరి మండల అధ్యక్షులు రాథోడ్ అంబాజీ, సావర్ ఖేడ సర్పంచ్ అంబారావు, కేరమేరి సర్పంచ్ ఆనందరావు, మాజీ జడ్పీటీసీ దుర్పత బాయి, మాజీ ఎంపీపీ మోతిరాం, మాజీ వైస్ ఎంపీపీ కలాం, భగవంతరావు, గ్రామ పెద్దలు, భక్తులు, తదితరులు పాల్గొన్నారు.

# సీఎం సహాయ నిధి భరోసా

### ఎమ్మేల్యే డా సంజయ్ కుమార్



**నేటి సాక్షి - జగిత్యాల (పూరెళ్ల బాపు):** జగిత్యాల పట్టణ మోతే రోడ్డు పార్టీ కార్యాలయంలో పట్టణానికి చెందిన 41 మంది లబ్ధిదారులకు సిఎం సహాయ నిధి ద్వారా మంజూరైన 16 లక్షల 8వేల రూపాయల విలువగల చెక్కులను లబ్ధిదారులకు పంపిణీ చేసిన జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్.జగిత్యాల రూరల్ మండల అంతర్గం గ్రామానికి చెందిన మహంకాళి అశ్విని మెదడు సంబంధిత వ్యాధి తో బాధపడుతూ శస్త్ర చికిత్స చేసుకొనే ఆర్థిక స్తోమత లేక ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్‌ని కలవగ స్పందించిన ఎమ్మెల్యే సీఎం సహాయ నిధి ద్వారా శస్త్ర చికిత్స నిమిత్తం 3 లక్షల ఎల్ ఓసినీ అశ్వినీకి అందజేసిన జగిత్యాల ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్.ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ గిరి నాగభూషణం, అడువల జ్యోతి లక్ష్మణ్ మాజీ వైస్ చైర్మన్‌గోలి, శ్రీనివాస్, ఎల్లారెడ్డి, బాలేశంకర్, తాజామాజీ కౌన్సిలర్‌లు, పట్టణనాయకులు, యూత్ నాయకులు, మహిళలు, తదితరులు పాల్గొన్నారు.

# ఇసుకపై దేవుని ప్రతిరూపాలు

### గీసిన శంకర్ అభినందించిన భక్తులు



**నేటి సాక్షి, గన్నేరువరం,( బుర్ర అంజయ్య గౌడ్):** గన్నేరువరం మండల పరిధిలోని మైలారం గ్రామంలో మల్లిఖార్జున స్వామి దేవాలయం సమీపంలో ఉన్న ఇసుక దిబ్బలపై సైకిత శిల్పి శంకర్ దేవుని ప్రతిరూపాలు గీసాడు అందరూ ఆయనను అభినందించారు.

# రిటైర్డ్ ప్రధానోపాధ్యాయుడు మృతి

### మరికల్ గ్రామస్తుల సంతాపం....



**నేటి సాక్షి, నారాయణపేట, (ఇమామ్ సాబ్):** నారాయణపేట జిల్లాలోని మరికల్ మండల కేంద్రానికి చెందిన రిటైర్డ్ ప్రధానోపాధ్యాయుడు సుందరయ్య శర్మ (73), శుక్రవారం నాడు అనారోగ్యంతో మృతిచెందడం జరిగింది. దీంతో గ్రామస్తులు అఖిలపక్ష నాయకులు, చదువుకున్న విద్యార్థులతో పాటు, గ్రామస్తులు, పలు యువజన సంఘాల నాయకులు సంతాపాన్ని వ్యక్తం చేశారు. .

# మోహన్ బాబును కలిసిన మోహిత్ రెడ్డి



**నేటి సాక్షి తిరుపతి:** విలక్షణ నటుడు, శ్రీ విద్యానికేతన్ విద్యా సంస్థల ఛైర్మన్ మంచు మోహన్ బాబును చంద్రగిరి నియోజక వర్గం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఇన్ చార్జి చెవిరెడ్డి మోహిత్ రెడ్డి గురువారం మర్యాద పూర్వకంగా కలిశారు. శ్రీ విద్యా నికేతన్ ఆవరణ లోని మోహన్ బాబు నివాసానికి చేరుకున్న చెవిరెడ్డి మోహిత్ రెడ్డిని ఆప్యాయంగా పలుకరించి యోగా క్షేమాలు అడిగి తెలుసుకున్నారు. ఆ తరువాత చెవిరెడ్డి మోహిత్ రెడ్డి మోహన్ బాబుకు శాలువా కప్పి పుష్పగుచ్చం అందించి సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. మోహన్ బాబును కలిసిన వారిలో చంద్రగిరి ఎంపీపీ హేమేంద్ర కుమార్ రెడ్డి, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొటాల చంద్రశేఖర్ రెడ్డి, పార్టీ నాయకులు భాను కుమార్ రెడ్డిలు వున్నారు.

# రజక సంఘం క్యాలెండర్ ఆవిష్కరణ

**జిల్లా ఉపాధ్యక్షుడు వి.రామకృష్ణుడు**



**నేటి సాక్షి పాములపాడు :** మండల కేంద్రమైన పాములపాడులో ఆంధ్రప్రదేశ్ రజక వృత్తిదారుల సంఘం నంద్యాల జిల్లా నూతన సంవత్సర క్యాలెండర్-2026 లను జిల్లా ఉపాధ్యక్షుడు వి.రామకృష్ణుడు, మండల నాయకులు సి.ధర్మయ్య, జె.మద్దిలేటి, శ్రీశైలం రజక సత్రం కమిటీ మెంబర్ కడుమూరి.గోపాల్, రమేష్, లింగస్వామి, మధు, పుల్లయ్య, నాగన్న, తిక్కస్వామి, మహేష్, కళ్యాణ్, చిన్న లింగస్వామి, నారాయణ, చిన్న రామకృష్ణ, తదితరులతో కలిసి ఆవిష్కరణ చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఏపీ రజక వృత్తిదారుల సంఘం నంద్యాల జిల్లా ఉపాధ్యక్షుడు వి.రామకృష్ణుడు మాట్లాడుతూ ఈ నూతన సంవత్సరం-2026 అందరికీ మంచి జరగాలని, అందరూ అభివృద్ధి పథంలో సుఖ సంతోషాలతో జీవించాలని, అందులో నేనుండాలని ఆ దేవుని ప్రార్థిస్తూ అందరికీ పేరుపేరునా నూతన సంవత్సరం, సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేశారు.

# క్రీడలు మానసిక ఉల్లాసం అందిస్తాయి

**పులివర్తి సుధా రెడ్డి**



**నేటి సాక్షి - తిరుపతి. తిరుపతి:** తిరుపతి రూరల్ మండలం ఓటేరు గ్రామంలో సంక్రాంతి పండుగను పురస్కరించుకుని యువత కోసం నిర్వహించిన క్రికెట్ టోర్నమెంట్ విజయవంతంగా ముగిసింది. ఈ టోర్నమెంట్‌లో విజయం సాధించిన క్రీడాకారులకు చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని సతీమణి సుధా రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై బహుమతులు ప్రధానం చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, క్రీడలు యువతకు మానసిక ఉల్లాసంతో పాటు మంచి ఆరోగ్యం, మేధస్సును పెంపొందిస్తాయని అన్నారు. కూటమి ప్రభుత్వంలో క్రీడలకు విశేష ప్రోత్సాహం అందిస్తూ అవసరమైన మౌలిక వసతులు కల్పిస్తున్నట్లు తెలిపారు. యువత చదువుతో పాటు క్రీడల్లోనూ రాణించి భవిష్యత్తుకు సన్నద్ధం కావాలని ఆమె ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మండల టీడీపీ అధ్యక్షులు ఈశ్వర రెడ్డి, సూర్యకిరణ్, ఓటేరు గ్రామపంచాయతీ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మోహన్, యూనిట్ ఇంచార్జ్ సుదర్శన్, రంగయ్యతో పాటు పెద్ద సంఖ్యలో యువత, గ్రామస్తులు పాల్గొన్నారు. సంక్రాంతి పండుగను పురస్కరించుకుని ఓటేరు గ్రామంలో వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు కూడా నిర్వహించగా, పండుగ వాతావరణం ఉత్సాహభరితంగా కొనసాగింది.

# నారా దృష్టికి బాలాజీ రైల్వే డివిజన్ సమస్య

- నారావారిపల్లిలో చంద్రబాబును కలిసిన కుప్పాల గిరిధర్ బృందం



**నేటి సాక్షి తిరుపతి, తిరుపతి:** కలియుగ ప్రత్యక్ష దైవం తిరుమల శ్రీవారి పాదాల చెంత తిరుపతి ని బాలాజీ రైల్వే డివిజన్ చేయాలన్న ప్రజల చిరకాల ఆకాంక్షను నెరవేర్చాలని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడును కోరారు. సంక్రాంతి పండుగ పర్వదినాన్ని పురస్కరించుకుని కుటుంబ సమేతంగా తన స్వగ్రామం నారావారిపల్లెకి బస చేస్తున్న ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుని తిరుపతి బాలాజీ రైల్వే డివిజన్ సాధన సమితి కన్వీనర్ కుప్పాల గిరిధర్ కుమార్ ఆధ్వర్యంలో కలిశారు. తిరుపతి బాలాజీ రైల్వే డివిజన్ చేయడం ద్వారా పదివేల నుంచి 15వేల మందికి ప్రత్యక్షంగా పరోక్షంగా ఉద్యోగ ఉపాధ్యాయ అవకాశాలు లభిస్తాయని ముఖ్యమంత్రి కి వివరించారు. శ్రీవారి దర్శనార్థములకు వచ్చే భక్తుల సౌకర్యార్థం అదనపు రైళ్లు అదనపు బోగీలు ఏర్పాటు చేసుకునేందుకు, రాయలసీమ ప్రాంత రైతులు బొప్పాయి, టమోటా,మామిడి, అరటి పంట ఎగుమతి దిగుమతుల కోసం బాలాజీ రైల్వే డివిజన్ ఎంతగానో ఉపయోగపడుతుందని గిరిధర్ కుమార్ సీఎంకు తెలియజేశారు. మంగంపేట ముగ్గురాయి, గూడూరు బాక్సైట్ ఘనులు ఎగుమతులకు సైతం చేయడానికి బాలాజీ రైల్వే డివిజన్ ఏర్పడటం ద్వారా సాధ్యమవుతుందని తెలిపారు. బాలాజీ రైల్వే డివిజన్ అంశం సంబంధించి ఇప్పటికే రైల్వే మంత్రి అశ్వని వైష్ణవ్‌ను కేంద్ర విమానాయన శాఖ మంత్రి రామ్మోహన్ నాయుడు, లావు శ్రీకృష్ణదేవరాయలు సహకారంతో కలిసి సమస్యను వివరించినట్లు తెలియజేశారు. తిరుపతి బాలాజీ రైల్వే డివిజన్‌ను ఏర్పాటు చేయడానికి అన్ని రకాల అర్హతలు ఉన్నాయని ఆయన రైల్వే పరంగా జరుగుతున్న నష్టాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబుకు వివరించారు. సానుకూలంగా స్పందించిన ఆయన తగుచర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు. ముఖ్యమంత్రిని కలిసిన వారిలో కుప్పాల గిరిధర్ కుమార్ తోపాటు తిరుపతి ఫిలిం సొసైటీ ఛైర్మన్ వేణుగోపాల్ రెడ్డి, నెహ్రూ రాజు, అనిల్ తదితరులు ఉన్నారు.

# తుమ్మల గుంట కళ్యాణ వెంకన్న పార్వేట ఉత్సవం



- కనుమ సందర్భంగా పశు పక్షాదుల సంరక్షణలో శ్రీవారు
- ఉత్సవంలో పాల్గొన్న తుడా మాజీ ఛైర్మన్ చెవిరెడ్డి మోహిత్ రెడ్డి
- అంతకుముందు గ్రామ దేవతలకు ప్రత్యేక పూజలు

**నేటి సాక్షి తిరుపతి. తిరుపతి:**తిరుమల తరహాలో తుమ్మలగుంట లో శ్రీ కళ్యాణ వెంకటేశ్వరస్వామి వారి పార్వేట ఉత్సవం ఘనంగా నిర్వహించారు. శుక్రవారం కనుమ పండుగను పురస్కరించుకొని శ్రీ కళ్యాణ వెంకన్న పశు పక్షాదుల సంరక్షణ నిమిత్తం సాంప్రదాయ బద్ధంగా నిర్వహించిన పార్వేట ఉత్సవం ఎంతో వేడుకగా సాగింది. తుమ్మలగుంట ఆలయం నుంచి శ్రీ కళ్యాణ వెంకన్న పంచ ఆయుధాలతో ఊరేగింపుగా బయలుదేరి నలందానగర్‌లోని పార్వేటమండపానికి చేరుకున్నారు. అక్కడ కళ్యాణ వెంకన్నను అర్చకస్వాములు వేంచేపు చేశారు. అనంతరం ఆరాధనం, నివేదన, హారతులు పట్టారు. వేదం, గోవిందుని సంకీర్తనలు ఆలపించి పార్వేటను నిర్వహించారు. శ్రీ కళ్యాణ వెంకన్న స్వామి వారి తరపున అర్చకులు కొంత దూరం పరుగెత్తి బాణం వేసి వెనుకకు విచ్చేశారు. అంతకు ముందు ఆలయం వద్ద కళ్యాణ వెంకన్నకు హారతి పట్టిన తుడా మాజీ ఛైర్మన్ చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి పల్లకీని పార్వేట మండపం వరకు మోశారు. పార్వేట ఉత్సవానికి బయలుదేరిన కళ్యాణ వెంకన్నకు భక్తులు అడుగడుగునా కర్పూర హారతలు పట్టారు. ఈ ఉత్సవంలో చెవిరెడ్డి రఘునాథరెడ్డి దంపతులతో పాటు గ్రామస్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

**గ్రామదేవతలకు ప్రత్యేక పూజలు**

కనుమ పండుగను పురస్కరించుకొని తుమ్మలగుంట గ్రామంలోని గ్రామ దేవతలకు ప్రత్యేకంగా పూజలు నిర్వహించారు. గ్రామస్తులు అందరితో కలసి గ్రామ శివార్లలోని చిట్లా కుప్పకు నిప్పు పెట్టే కార్యక్రమాన్ని వేడుకగా నిర్వహించారు. పశుసంపదతో పాటు పాడి పంటలు అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. పల్లె సాంప్రదాయాలను ప్రతి ఒక్కరు గౌరవించి అనుసరించాలని చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి పిలుపునిచ్చారు.

# ముఖ్యమంత్రికి స్వాగతం పలికిన అజ్మీరా శ్యామ్ నాయక్

**ఈ రోజు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి గౌ. శ్రీ రేవంత్ రెడ్డి నిర్మల్ జిల్లాలో పలు అభివృద్ధి పనులు, ప్రాజెక్టుల ప్రారంభోత్సవ కార్యక్రమాలకు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా గాలి మార్గంలో చేరుకున్న ముఖ్యమంత్రి గారికి స్థానిక కాంగ్రెస్ నాయకులు ఘన స్వాగతం పలికారు.**



**నేటి సాక్షి, కొమరం భీమ్ ఆసిఫాబాద్:** ఈ సందర్భంలో ఆసిఫాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి అజ్మీరా శ్యామ్ నాయక్ గారు ముఖ్యమంత్రి గారికి శాలువా కప్పి స్వాగతం పలికారు. కార్యక్రమాల తొందరలోనూ ముఖ్యమంత్రి గారు “బావున్నావా ఇంచార్జి సాబ్” అంటూ ఆప్యాయంగా పలకరించి, ఆసిఫాబాద్ నియోజకవర్గ అభివృద్ధి అంశాలు మరియు పార్టీ పరిస్థితులపై శ్యామ్ నాయక్ గారిని అడిగి తెలుసుకోవడం విశేషం. ఈ సందర్భంగా శ్యామ్ నాయక్ గారు నియోజకవర్గంలోని పలు ప్రధాన సమస్యలను ముఖ్యమంత్రి గారి దృష్టికి తీసుకెళ్లారు. ముఖ్యంగా ఆసిఫాబాద్ నుంచి ఉట్నూర్ వరకు నూతన రహదారి పనులను వేగవంతం చేయాలని, అలాగే గుండిలకమాపూర్ అనార్‌పల్లి ప్రాంతాల్లో పెండింగ్‌లో ఉన్న వంతెన పనులను వెంటనే పూర్తి చేయాలని విజ్ఞప్తి చేశారు. దీనికి ముఖ్యమంత్రి గారు సానుకూలంగా స్పందించి, సంబంధిత అధికారులతో సమన్వయం చేసి తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చినట్లు శ్యామ్ నాయక్ గారు తెలిపారు. ఈ విషయాన్ని ఆయన మీడియా మిత్రులకు, పార్టీ కార్యకర్తలకు తెలియజేశారు.

# పోలీస్ కళాబృందం ఆధ్వర్యంలో ప్రజా అవగాహన



**నేటి సాక్షి కొమరం భీం ఆసిఫాబాద్:** జిల్లా ఎస్పీ నితికా పంత్ ఐపీఎస్, ఆసిఫాబాద్ ఏఎస్పీ చిత్తరంజన్ ఐపీఎస్ గార్ల ఆదేశాల మేరకు, ఈ రోజు కొమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా వాంకిడి మండలం సోనాపూర్ గ్రామంలో జిల్లా పోలీస్ కళాబృందం ఆధ్వర్యంలో ప్రజా అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ కళాబృందం కళాకారులు వివిధ నాటకాలు, జానపద పాటలు, సందేశాత్మక ప్రదర్శనల ద్వారా యువతకు మరియు గ్రామ ప్రజలకు పలు సామాజిక అంశాలపై అవగాహన కలిగించారు. ముఖ్యంగా రోడ్డు భద్రతా నియమాలు, మాదకద్రవ్యాల దుష్ప్రభావాలు, సైబర్ నేరాల పట్ల జాగ్రత్తలు, మహిళలు పిల్లల భద్రతకు సంబంధించిన చట్టాలు, పోలీస్ శాఖతో ప్రజల సహకారం వంటి అంశాలను కళాత్మకంగా వివరించి ప్రజలను చైతన్యవంతులను చేశారు. ఈ సందర్భంగా వాంకిడి ఎస్ఐ మహేందర్ మాట్లాడుతూ, ప్రజలు చట్టాలను గౌరవిస్తూ పోలీస్ శాఖకు సహకరించాలని, సామాజిక సమస్యల నివారణలో ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని కోరారు. యువత చెడు అలవాట్లకు దూరంగా ఉండి మంచి మార్గంలో నడవాలని సూచించారు. ఏవైనా సమస్యలు ఎదురైతే వెంటనే పోలీసులను సంప్రదించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, యువకులు, మహిళలు, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# నూతన ఉపాధ్యక్షుడు వి.రామకృష్ణుడుకు సన్మానం




**నేటి సాక్షి పాములపాడు:** పాములపాడులోని సీపీఎం పార్టీ కార్యాలయంలో ఆంధ్రప్రదేశ్ రజక వృత్తిదారుల సంఘం నూతన జిల్లా ఉపాధ్యక్షుడిగా ఎంపికైన వి. రామకృష్ణుడిని ప్రజాసంఘాల నాయకులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మాల మహానాడు రాయలసీమ అధ్యక్షుడు కలబండి అంకన్న, టీడీపీ రాష్ట్ర నాయి బ్రాహ్మణ సేవాసమితి నంద్యాల జిల్లా సోషల్ మీడియా కన్వీనర్ ఎం. వెంకట రమేష్, రాష్ట్ర రజక సంక్షేమ సంఘం మాజీ కార్యదర్శి బస్తిపాటి మౌలాలి పాల్గొని శాలువాలు కప్పి, పూలమాలలు వేసి అభినందనలు తెలిపారు. అలాగే ఈ సన్మాన కార్యక్రమంలో రజక సంఘం జిల్లా నాయకులు సి. ధర్మయ్య, జాతీయ బీసీల కార్యదర్శి డా. బత్తుల సంజీవరాయుడు, కేవీపీఎస్ మండల కార్యదర్శి ఎం. రాజు, జాతీయ మాల మహానాడు రాయలసీమ అధ్యక్షుడు నల్లమల అబ్రహం,

రజక వృత్తిదారుల సంఘం జిల్లా సహాయ కార్యదర్శి జె. నరసింహులు, సేవాభారతి (వైఆర్డీఎస్) అధ్యక్షుడు ఎస్. షర్ఫుద్దీన్ అలి, మైనార్టీ సంఘం నాయకుడు షేక్ మక్బూల్ పలువురు ప్రజాసంఘాల నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ, రజక వృత్తిదారుల సమస్యల పరిష్కారానికి వి. రామకృష్ణుడు తన బాధ్యతను సమర్థవంతంగా నిర్వర్తిస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. ఆయన నియామకం సంఘానికి మరింత బలాన్నిస్తుందని పేర్కొన్నారు.

# సమయం లేదు మిత్రమా.. ఇకనైనా బుద్ధి సరిదిద్దుకో..



- మాజీ ఎమ్మెల్యే రసమయి..

**నేటి సాక్షి, కరీంనగర్:** సమయం లేదు మిత్రమా.. ఇకనైనా బుద్ధి సరిదిద్దుకో..? అంటూ ఎమ్మెల్యే కవ్వంపల్లికి మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ హితవు పలికారు. తిమ్మాపూర్ మండల కేంద్రంలో శుక్రవారం విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి, ఆయన మాట్లాడారు. మానకొండూరు ఎమ్మెల్యేగా గెలిచి రెండేళ్లు పూర్తి చేసుకున్న కవ్వంపల్లికి బుద్ధి మారడం లేదన్నారు. మానకొండూర్ నియోజకవర్గం అనగానే అభివృద్ధి గుర్తుకు వచ్చేదనీ, రెండేళ్లుగా మానకొండూర్ కు శని పట్టినట్లు అయిందని ఎద్దేవా చేశారు. ఇసుక దందా, కమీషన్లతో నియోజవర్గానికి చెడ్డ పేరు వస్తోందనీ, కాంట్రవర్సీటీకి కేరాఫ్ గా నియోజకవర్గం మారిందన్నారు. తాను తీసుకునే కమీషన్లు, అక్రమాలకు అధికారులను కవ్వంపల్లి బలి చేస్తున్నాడని విమర్శించారని పేర్కొన్నారు. డ్యామ్ నీళ్లలో ఉన్న ఇసుకను తీసుకొని, కోట్ల రూపాయలు సొమ్ము చేసుకుంటున్నావని మండిపడ్డారు. ఊటూరులో ఎమ్మెల్యేనే స్వయంగా ఇసుకదందా చేస్తూ, మానకొండూర్ మండల ప్రజల ప్రాణాలను బలితీసుకుంటున్నావని ఆగ్రహం వ్యక్తం చేశారు.

**సీపీపై ఇష్టం వచ్చినట్లు మాటలా..?**

కరీంనగర్ సీపీని ఇష్టం వచ్చినట్లు మాట్లాడుతున్నవనీ, నీ అక్రమాలకు ఎల్ఎండీ ఎస్ఐ బలయ్యాడని అన్నారు. ఎమ్మెల్యే అంటే ఏమైనా రాజును అనుకుంటున్నావా..? అని అడిగారు. ఎమ్మార్వో ఆఫీసుల పనికి షాడో ఎమ్మెల్యే అనుమతి ఎందుకనీ, నిన్ను కలిసి నువ్వు చెప్పే దాకా పనులు జరగకూడదా..? అని ప్రశ్నించారు. సీఎంతో ఫొటో దిగి సోషల్ మీడియాలో పెట్టి ప్రచారానికి వాడుకుంటున్న నీ బుడ్డ ఎమ్మెల్యేపై కవ్వంపల్లి ఎందుకు చర్యలు తీసుకోవడం లేదన్నారు. కవ్వంపల్లిని నమ్ముకుంటే కష్టాలు పడుడే తప్ప ఏం ఉండదనీ, కార్యకర్తలు ఆయన మాటలు నమ్మి పైసలు ఖర్చు చేయకండని హితవు పలికారు. సర్పంచ్ ఎన్నికల్లో ప్రజలు కాంగ్రెస్ పార్టీకి తగిన బుద్ధి చెప్పారనీ, వచ్చే ఎంపీటీసీ.. జడ్పీటీసీ ఎన్నికల్లో మరోసారి బుద్ధి చెప్పేందుకు సిద్ధంగా ఉన్నారన్నారు. షాడో ఎమ్మెల్యే మీద ఎన్ని వార్తలు వచ్చినా, ఆయన్ను దూరం పెట్టడం లేదనీ.. అసలు ఎమ్మెల్యేకు షాడో ఎమ్మెల్యేకు సంబంధం ఏంటిదో తెలియడం లేదన్నారు. బుడ్డ ఎమ్మెల్యే ఊర్లు, చెరువులు అమ్ముతున్నడనీ, ఇంకా ముందు ఇంకేమి అమ్ముతడో తెలియడం లేదన్నారు. సొంత భార్యను హచ్ కుక్కతో పోల్చిన కవ్వంపల్లి, చివరికి భార్య చేతిలో అవమానం ఎదుర్కొన్నా సిగ్గు రావడం లేదన్నారు. మల్ల సంక్రాంతికైనా.. మంచి ఎమ్మెల్యే అనిపించుకో అని హితవు పలికారు. బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు రావుల రమేష్, సర్పంచులు పొన్నం సునీత అనిల్ గౌడ్, తాట్ల తిరుపతి, మామిడి మమత సతీష్, ఆవుదుర్తి రాం కిషన్, గాండ్ల శ్రీనివాస్, సీనియర్ నాయకులు మాతంగి లక్ష్మణ్, వంతడుపుల సంపత్ తదితరులు పాల్గొన్నారు.

# యువకులు క్రీడా స్ఫూర్తితో ముందుకు సాగాలి

- సిటిజన్ క్లబ్ అధ్యక్షుడు రాంరెడ్డి



**నేటిసాక్షి : జగదేవపూర్ :** యువకులు క్రీడా స్ఫూర్తితో ముందుకు సాగాలని జీవితంలో అనుకున్న లక్ష్యాలను సాధించుకోవాలని సిటిజన్ క్లబ్ అధ్యక్షుడు రాంరెడ్డి, గ్రామ సర్పంచ్ రజిత పిలుపునిచ్చారు. జగదేవపూర్ మండలంలోని తిగుల్ గ్రామంలో సంక్రాంతి పర్వదినం సందర్భంగా సిటిజన్ క్లబ్, గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన గ్రామస్థాయి వాలీబాల్, కబడ్డీ, క్రికెట్ పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువత తలుచుకుంటే సాధ్యం కానిది అంటూ లేదని చదువులతోపాటు క్రీడలపై దృష్టి సారించాలన్నారు. సెల్ ఫోన్ వినియోగం మూలంగా అమూల్యమైన సమయం వృథా అవుతుందని యువత గ్రహించాలన్నారు. మద్యం సేవించి వాహనాలు నడపడం మూలంగానే తొంబై శాతం రోడ్డు ప్రమాదాలకు కారణం అవుతున్నారని ఆయన తెలిపారు. మద్యం సేవించి వాహనం నడపొద్దని, హెల్మెట్ ధరించాలని ఆయన కోరారు. బంగారు భవిష్యత్తు కోసం యువత ప్రణాళిక బద్ధంగా ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. పండుగ ఉన్నప్పటికీ పెద్ద ఎత్తున హాజరై పోటీలను విజయవంతం చేసిన యువకులకు కృతజ్ఞతలు తెలిపారు. వాలీబాల్ ప్రథమ విజేతకు రూ :2000, ద్వితీయ స్థానం జట్టుకు రూ: 2000 నగదు, కబడ్డీ ప్రథమ స్థానం పొందిన జట్టుకురూ. 2000 నగదు బహుమతి ద్వితీయ స్థానం పొందిన జట్టుకు వెయ్యి రూపాయలు, క్రికెట్ పోటీలో ప్రథమ స్థానానికి రూ. 2500 ద్వితీయ స్థానానికి రూ. 1500 నగదు బహుమతితోపాటు మెమోంట్లను అందించారు. అనంతరం హనుమాన్ యూత్ ఆధ్వర్యంలో నిర్వహించిన ముగ్గుల పోటీలో ప్రతిభ చాటిన మహిళలకు బహుమతులను అందించారు .ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ శ్రీనివాస్ రెడ్డి, ఏఎంసి వైస్ మాజీ చైర్మన్ సుధాకర్ రెడ్డి, సిటిజెన్ క్లబ్ సభ్యులు మల్లికార్జున్ రెడ్డి, బాల్ రెడ్డి, శంకర్, శ్రీనివాస్ రెడ్డి, బిక్షపతి, రాజిరెడ్డి, వెంకట్ గౌడ్, రాధాకృష్ణ, కృష్ణమూర్తి, దయానందరెడ్డి, మాజీ సర్పంచ్ ఎల్లయ్య, వార్డు సభ్యులు వివిధ పార్టీల నాయకులు, స్పోర్ట్స్ క్లబ్ యూత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# తిగుల్‌లో పులి సంచారం...

- ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఫారెస్ట్ అధికారుల హెచ్చరిక
- వ్యవసాయ పోలాల వద్దకు ఒంటరిగా వెళ్లవద్దు



**నేటిసాక్షి జగదేవపూర్:** సిద్దిపేట జిల్లా జగదేవపూర్ మండలం తిగుల్ గ్రామ శివారులోని వ్యవసాయ పోలాల వద్ద పులి సంచరిస్తున్నట్లు ఆనవాళ్లు కనిపించడంతో ప్రజలూ భయాందోళన చెందుతున్నారు. శుక్రవారం కొంతమంది రైతులు ఉదయం తమ పోలాల వద్దకు రైతులు వెళ్లుచుండగా గ్రామ శివారులోని పెద్ద గుండు ప్రాంతంలో పులి పాదాల అడుగులు కనిపించడంతో రైతులు గ్రామస్తులకు సమాచారం అందించారు. గ్రామంలోని ప్రజలు గుంపులు గుంపులుగా వచ్చి పులి తిరిగిన అడుగులను చూసి భయాందోళన గురయ్యారు. గ్రామస్తులు అందించిన సమాచారంతో ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్ మల్లేశంతో పాటు సిబ్బంది క్షేత్రస్థాయిలో పర్యటించి పులి అడుగులను పరిశీలించారు. అనంతరం జిల్లా ఫారెస్ట్ అటవీశాఖ అధికారి పద్మజారాణి సంఘటన స్థలానికి చేరుకొని పాదముద్రలను పరిశీలించారు. అలాగే అంతాయిగూడ గ్రామములో కూడా పాదముద్రలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పూర్తిస్థాయిలో పాదముద్రలు పరిశీలించి పులి లేదా చిరుతపులా అనేది నిర్ధారిస్తామని చెప్పారు. ఇటీవల జిల్లాలోని రాయపోల్, దౌల్తాబాద్ అటవీ ప్రాంతంలో చిరుత పులి సంచరిస్తున్నట్లు తెలిసిన విషయమే. అలాగే ఇటీవల కుకూనూరు, తోగుట మండలంలో కూడా పులి సంచరించినట్లు తమ దృష్టికి వచ్చిందని ఆ దిశగా మేము చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. అందులో భాగంగానే జగదేవపూర్ మండలంలో కూడా పాదముద్రలను చూస్తుంటే ఇక్కడ కూడా పులి సంచరిస్తుందని తెలుస్తుందని చెప్పారు. ఏదేమైనాప్పటికీ రైతులు వ్యవసాయ పొలాలకు వెళ్లేటప్పుడు ఒంటరిగా కాకుండా గుంపులుగా వెళ్లాలని సూచించారు. పశువులను కూడా వ్యవసాయ పొలాల్లో కట్టెయ్యకుండా పశువుల కొట్టంలో కట్టేసుకోవాలని సూచించారు. ఆయా గ్రామాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని పిల్లలను ఒంటరిగా వదలకుండా తల్లిదండ్రులు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు. అలాగే రైతులు సాగుచేసిన పంటల రక్షణ కోసం విద్యుత్ కంచెలు ఏర్పాటు చేస్తే వెంటనే తీసివేయాలని సూచించారు. గ్రామాల్లో పశువులపై దాడులు జరిగినట్లయితే వెంటనే అటవీ శాఖ అధికారులకు సమాచారం అందించాలని కోరారు. అలాగే ఆయా గ్రామాల్లో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, గ్రామాల్లో దండోరా వేయించాలని కోరారు. పులి సంచరిస్తున్నట్లు తెలిస్తే వెంటనే రాయ ప్రాంతాల్లో సీసీ కెమెరాలను ఏర్పాటు చేసి పట్టుకోవడానికి చర్యలు తీసుకుంటామని వివరించారు. కార్యక్రమంలో ఫారెస్ట్ శాఖ అధికారులు వినాయక్, షేకావత్, అర్జున్, స్వామి ఆయా గ్రామాల సర్పంచులు పరమేశ్వర్, రజిత మల్లేశం, రజిత, మాజీ సర్పంచ్ లు సుధాకర్ రెడ్డి, భానుప్రకాష్ రావు తదితరులు పాల్గొన్నారు.

# సర్పంచ్, ఉపసర్పంచ్‌లకు ఘన సన్మానం



**నేటి సాక్షి, కొమరం భీం ఆసిఫాబాద్:** అసిఫాబాద్ జిల్లా వ్యాప్తంగా ఉన్న సర్పంచులు, ఉపసర్పంచులను జిల్లా కేంద్రంలోని శ్రీ శ్రీ శ్రీ ఛత్రపతి శివాజీ మహారాజ్ భవన్ లో అరె సంక్షేమ సంఘం అసిఫాబాద్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు దానపెల్లి దాదారం, జిల్లా అధ్యక్షులు బోటుపల్లి జైరాం, గౌరవ అధ్యక్షులు నరులే వాను పటేల్ పాల్గొని మాట్లాడుతూ, సర్పంచులు గ్రామానికి ప్రథమ పౌరులని, గ్రామాలను ఆదర్శంగా తీర్చిదిద్దడంలో కీలక పాత్ర పోషించాలని కోరారు. కొముురంభీం ఆసిఫాబాద్ జిల్లాలో అత్యధిక జనాభా ఉన్న అరె కులస్తులకు తగిన రాజకీయ ప్రాధాన్యత, పదవులు లభించడం లేదని, అందువల్ల అందరూ ఐక్యంగా ఉండి రాజకీయంగా ఉన్నత పదవులు సాధించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యులు కోలే బిక్కాజీ, దుబ్బుల జనార్దన్, పాలే ఓమాజీ, బొర్కుట్ నానాజీ, సులకరి ఉమామహేష్, డివిజన్ కార్యవర్గ సభ్యులు బొర్కుట్ తిరుపతి, నాగపూరి మారుతి, బోటుపల్లి అన్నారావు, ప్రశాంత్, కోలే శంకర్, మండల అధ్యక్షులు గేడేకార్ సంతోష్ కుమార్, ఛాంకపూరి శంకర్, ధనుర్కార్ వసంత్ రావు, గ్రామ అధ్యక్షులు, సంఘ సభ్యులు, మాజీ ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# మంత్రి లక్ష్మణ్ కుమార్‌కు ధన్యవాదలు

**తెలిపిన నేరెళ్ల సర్పంచ్ బాల గౌడ్**



**నేటి సాక్షి, జగిత్యాల(గుండ ప్రశాంత్ గౌడ్ ):** ధర్మపురి మండలం నేరెళ్ల గ్రామములో నిర్మించబోతున్న ఇంటిగ్రేటెడ్ స్కూలు నిర్మాణానికి కృషిచేసి మంజూరు చేయించిన రాష్ట్ర ఎస్సీ ఎస్టీ వికలాంగుల సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ నేరెళ్ల సర్పంచ్ బాలగౌడ్ ఈసందర్భంగా ధన్యవాదములు.తెలియజేసినారు.ఈసందర్భంగా సర్పంచ్ బాలగౌడ్ మాట్లాడుతూ ఇంటిగ్రేటెడ్ స్కూలు వల్ల నిరుపేదలైన విద్యార్థులకు మరియు బడుగు బలహీన వర్గాల పేద విద్యార్థులకు ఎంతో మేలు జరుగుతుందని అదేవిధంగా ఒకే చోట పూర్తి స్థాయిలో విద్యాబోధన అందడం వల్ల ఎంతోమంది నిరుపేద విద్యార్థుల ఉజ్వలా భవిష్యత్తును మంచి.జీవితాన్ని అందించిన వాళ్ళమవుతామని. నేరెళ్ల సర్పంచ్ ఈ సందర్భంగా పేర్కొన్నారు.ఈ స్కూల్ నిర్మాణానికి నేరెళ్ల సరిహద్దులోని 25 ఎకరాల స్థల సేకరణ జరిగినట్లు ఆయన తెలిపారు ఈనెల 20న ధర్మపురి పుణ్యక్షేత్రానికి విచేస్తున్న రాష్ట్ర ఉపముఖ్యమంత్రి బట్టి విక్రమార్క చేతుల మీదుగా ఇంటిగ్రేటెడ్ స్కూలు భూమి పూజ ప్రారంభోత్సవం జరుగునున్నట్లు నేరెళ్ల సర్పంచ్ బాల గౌడ్ తెలిపారు

# మండల కేంద్రంలో సీఎం కప్ ర్యాలీ



**నేటి సాక్షి-మేడిపల్లి:** మేడిపల్లి మండల కేంద్రంలో సీఎం కప్ ర్యాలీ నిర్వహించారు గ్రామ సర్పంచ్ మకిలి దాస్, ఉపసర్పంచ్ తోపారపు అర్జున్,మండల విద్యాధికారి లక్ష్మీ నరసయ్య, జిల్లా క్రీడల అధికారి రవికుమార్, పాఠశాల ఫిజికల్ డైరెక్టర్ పుష్పలత, విశ్వప్రసాద్ ,కృష్ణ ప్రసాద్, పవన్ కుమార్, శ్యాంసుందర్, అశోక్ కుమార్, పి ఈ టిలు గ్రామ ప్రజలు యువతి యువకులు పాఠశాల విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ భారతదేశ ఒలంపిక్ లో మెడల్స్ సాధించాలంటే గ్రామస్థాయి నుంచి పిల్లల్ని ప్రోత్సహించాలని గ్రామస్థాయిలో క్రీడాభివృద్ధి జరగాలని ఇట్టి కార్యక్రమం అందరికీ సంతోషదాయకంగా ఉందని తెలియజేశారు.